www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 43 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ అధిక శ్రావణ బహుళ త్రయోదశి
14-20 ఆగస్ట్ 2023
వెల : ₹20/-



## స్వరాజ్య సమరంలో ఆయనొక అజ్ఞాతయోధుడు

## హిందూధర్మమే భావి విశ్వధర్మం





## 'జాతీయ సమగ్రతను పాలన నిలబెట్టగలదు!'

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# Dhaatri Comprehensive Lactation Management Centre (CLMC)

Niloufer Hospital, Hyderabad and Government General Hospital, Kakinada

Niloufer

## తల్లిపాలు ముద్దు... డబ్బాపాలు వద్దు.

**Census from October 2017 to June 2023**

- **Mothers Taken Back Amount of Milk for their Babies**
  **10,50,275 ml**
- **No. Mothers Visited**
  **47,390**
  **Either for Counseling / treatment or to Donate Milk**
- **Amount of Milk Expressed**
  **2,57,23,533 ml**
- **Amount of Pasteurized Milk Issued to neonates at Dhaatri CLMC**
  **16,28,690 ml**
- **No of neonates issued Pasteurized and Tested Safe Milk**
  **20,042**



- తల్లిపాలు బిడ్డకు మంచి నిద్రని, ప్రశాంతత కలిగిస్తాయి
- తల్లిపాలు త్రాగితే శరీర శక్తి, మేధా శక్తి, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
- తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది.
- తల్లికి గర్భాశయ, గర్భకోస క్యాన్సర్ మరియు రొమ్ము (బ్రెస్ట్) క్యాన్సర్ మొ॥ ప్రాణాంతక వ్యాధులు దరిచేరవు.
- బిడ్డకు చెవి, గొంతు, జలుబు వ్యాధులు దరిచేరవు.

## For More Information

**Contact**
**9700102379 | 8886004666**

**Email**
**dhaatrimilkbank@gmail.com**
**drsanbharadwaj@gmail.com**

**Web**
**www.dhaatrimilkbank.com**

Project Supported by
**SUSHENA HEALTH FOUNDATION**






77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
INDIAN INSTITUTE OF
MANAGEMENT & COMMERCE
DEGREE & P.G.COLLEGE
(Accredited by NAAC with A+ Grade)
Sponsored by VASAVI FOUNDATION - AFFILIATED TO OSMANIA UNIVERSITY
Applied Knowledge Leads to Growth
IIMC
Estd : 1973
COURSES Offered
B.Com (Hons.) - B.Com (Busi.Analytics)
B.Sc.(Data Science.) - B.Com (Comp.Appl.) - B.B.A.
M.Com.
Challa Prasanna
Hon.Secretary & Correspondent
Prof.Viswanadham
Chairman
Kura Raghu Veer
Principal
6-1-91, Adj. Telephone Bhavan, Khairatabad, Hyd - 500 004.
Ph: 23237902, 23231542, www.iimchyderabad.com, E-Mail: iimc1973@gmil.com


77వ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు...
అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఏయిడెడ్ కో- ఆపరేటివ్
సొసైటీ లిమిటెడ్, తెలంగాణ
డైరెక్టర్‌గా నన్ను గెలిపించిన
పరివార సంస్థల న్యాయవాదులకు
హృదయపూర్వక ధన్యవాదాలు
పి.శ్రీనాథ్
సీనియర్ న్యాయవాది
రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : సిహెచ్. కుమార్

**జా**తుల నిర్మూలన అనే అకృత్యం, అనాగరిక చేష్ట, మధ్య యుగాల మౌఢ్యం చరిత్రను కలత పెడుతూనే ఉంది. ఒక తెగ లేదా జాతి మొత్తాన్నీ ఏదో పేరు పెట్టి భౌతికంగా నిర్మూలించడం, లేదా ఒక ప్రాంతం నుంచి తరిమికొట్టడం అందులో కనిపిస్తుంది. జమ్ముకశ్మీర్‌లో దాదాపు యాభయ్ సంవత్సరాల పాటు సాగిన పాతకానికి ఇదే సరైన పేరు. కాంగ్రెస్ సంతుష్టీకరణ, మేధావుల వెన్నెముక లేనితనం, సెక్యులరిస్టుల, ఇతర సెక్యులర్ పార్టీల విద్రోహ ధోరణి, పత్రికల పక్షపాత వైఖరి కలగలసి ఆ ఘోర ఉదంతాన్ని వెలుగులోకి రాకుండా చేశాయి. మతోన్మాదుల, రక్తపిపాసుల చేతులలో ప్రత్యక్ష నరకం అనుభవించిన కశ్మీరీ పండితవర్గం తరపున కొన్ని హిందూ సంఘాలు, జనసంఘ్, ఆర్‌ఎస్‌ఎస్ తప్ప ఎవరూ నోరు విప్పలేదు. క్రీస్తుశకం 14,15 శతాబ్దాల నుంచి అక్కడి హిందువులు, ముఖ్యంగా పండిత్‌లు ఏడుసార్లు వలస బాట పట్టవలసి వచ్చింది. అందులో దారుణమైనది జనవరి 19, 1990లో మొదలయింది. అప్పుడు 3.5 లక్షల మంది పండిత్‌లు లోయ వీడి ప్రాణాలరచేత పట్టుకుని వలసపోయారని నార్వేజియన్ రిఫ్యూజీ కౌన్సిల్ లెక్క వేసింది. కానీ ఆ సంఖ్య ఐదు లక్షలని చెబుతారు. నిస్సహాయంగా చనిపోయినవారు వందలలో ఉన్నారు. లైంగిక అత్యాచారాలు, లూటీలకు లెక్కలేదు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 370వ అధికరణాన్ని రద్దు చేసి లోయలో కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. దాని ఫలితంగానే కశ్మీర్‌లో మరో కొత్త పరిణామం చోటు చేసుకుంది. న్యాయం కోసం ఆక్రోశిస్తున్న కశ్మీరీ పండిత్‌లకు ఇది శుభవార్త. పండిత్‌ల మీద జరిగిన హత్యాకాండకు సంబంధించిన కేసులను తిరగదోడాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జేకే రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) ఈ దర్యాప్తు చేపడుతుంది. అంటే ఆ అకృత్యాలకు బలైన వారికి 33 సంవత్సరాల తరువాత అయినా న్యాయం అందించే ప్రక్రియ మొదలయింది. 1989-1990లలో జరిగిన హత్యలన్నింటి మీదా ఇప్పుడు దర్యాప్తు జరుపుతారు. ఆగస్ట్ 7న ఇందుకు శ్రీకారం చుట్టారు.

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ అధిక శ్రావణ బహుళ త్రయోదశి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం
**స్వరాజ్య సమరంలో..**
**ఆయనొక అజ్ఞాతయోధుడు**
6లో



13

ధారావాహిక నవల
**మహా సంకల్పం**
- పి. చంద్రశేఖర ఆజాద్
20లో



# జాగృతి

## సంపాదకీయం

జస్టిస్ నీల్‌కంఠ్ గంజూ హత్యతో దర్యాప్తులు మొదలుకానున్నాయి. 1990 డిసెంబర్ నాటి దారుణ మారణకాండకు దాదాపు ఏడాది ముందు, అంటే నవంబర్ 4,1989న జస్టిస్ గంజూను పట్టపగలే హత్య చేశారు. జస్టిస్ గంజూను అంత దారుణంగా చంపడానికి కారణం– జేకేఎల్ఎఫ్ వ్యవస్థాపకుడు మహమ్మద్ మక్బూల్ భట్‌కు హైకోర్టులో మరణశిక్ష విధించిన న్యాయమూర్తి ఆయన కావడమే. 1966లో జరిగిన పోలీస్ అధికారి అమర్‌చంద్ హత్యకు సంబంధించిన కేసులో ఆ శిక్ష పడింది. ఒక బ్యాంకు దోపిడీ, ఆ బ్యాంకు ఉద్యోగి హత్యకు సంబంధించి కూడా భట్‌పై కేసులు ఉన్నాయి. రాజధాని శ్రీనగర్‌లోనే, హరిసింగ్ మార్కెట్‌లో

# కశ్మీర్ మారణకాండ మీద దర్యాప్తు

ఉగ్రవాదులు ఆయనను కాల్చి చంపారు. చిత్రంగా ఆ హత్య జరిగిన తరువాత ఒక్క అరెస్టు కూడా జరగలేదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. కొందరు 'గుర్తు తెలియని దుండగులు' ఈ దురాగతానికి పాల్పడినట్టు చెప్పినా ఒక్క అరెస్టు కూడా జరగకపోవడం వింతల్లో కెల్లా వింత. జే&కే హైకోర్టు ఇచ్చిన తీర్పునే 1982లో సుప్రీం కోర్టు కూడా సమర్ధించింది. ఇంగ్లండ్‌లో భారత దౌత్యవేత్త రవీందర్ మాత్రేను జేకేఎల్ఎఫ్ ఉగ్రవాదులు చంపిన కొద్దిరోజులకే, భట్‌ను ఫిబ్రవరి 11,1984న తీహార్ కారాగారంలో ఉరి తీశారు. నాడు కశ్మీర్ అసెంబ్లీలో సభ్యుడిగా ఉన్న అబ్దుల్ గనీ లోనే (తరువాత హురియత్ కాన్ఫరెన్స్‌కు నాయకత్వం వహించారు) ఈ ఉరి అన్యాయమని గొంతు చించుకున్నారు. భట్ తరువాత జేకేఎల్ఎఫ్ నాయకత్వం చేపట్టి లోయను మరింత నెత్తుటిమయం చేసిన యాసిన్ మాలిక్‌కు ఇటీవల జీవిత ఖైదు విధించారు.

కశ్మీరీ పండిత వర్గ ప్రముఖులను తుదముట్టించాలన్న తమ పథకాన్ని జస్టిస్ గంజూ హత్యతోనే కశ్మీర్ వేర్పాటువాద ముఠాలు మొదలుపెట్టాయి. జస్టిస్ గంజూ హత్యకు సంబంధించిన సమాచారం తమకు తెలియచేయాలని, తద్వారా జేకేఎల్ఎఫ్ ఉగ్రవాదుల మీద పటిష్టమైన రీతిలో కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుందని ఎస్ఐఏ ఆగస్టు 7న ప్రకటన వెలువరించింది. సమాచారం ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం, నగదు బహుమతి వంటివన్నీ మామూలే. పండిత్‌లపై జరిగిన మారణకాండలో భాగస్వాములైన ఫరూక్ అహ్మద్ దార్ (బిట్టా కరాటే) వంటివారు ఇప్పటికీ స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఇది న్యాయవ్యవస్థకు ఒక సవాలు. బాధితులకు హృదయశల్యమైన పరిణామం. దర్యాప్తు నిర్ణయం పట్ల జే&కే మాజీ ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నేత కవీందర్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు.ఆ హత్యాకాండ మీద దర్యాప్తు చేయించాలని కశ్మీర్ ప్రాంత బీజేపీ నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న హిందూ సంఘాలు చిరకాలంగా కోరుతూనే ఉన్నారు. 1990 నుంచి లోయలో పండిత్‌లే లక్ష్యంగా జరిగిన అన్ని హత్యల మీదా దర్యాప్తు జరపాలని ఆ వర్గం చిరకాలంగా కోరుకుంటున్నది కూడా. ఇందులో న్యాయం ఉంది.

నిజానికి ఈ సంవత్సరం ఆదిలో జరిగిన ఏటీఎమ్ గార్డ్ సంజయ్ శర్మ అనే పండిత్ హత్యకు సంబంధించి జూన్ 14వ తేదీనే దక్షిణ కశ్మీర్‌లో అనుమానిత ప్రాంతాల మీద ఎస్ఐఏ ఆకస్మిక దాడులు జరిపింది. అవన్నీ ఉగ్ర వాదానికి అలవాలంగా ఉన్న అనంతనాగ్, పుల్వామా, సాఫియాన్ వంటి ప్రాంతాలే కావడం విశేషం. ఎన్‌డీయే ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఇంకా ఉంది. పాకిస్తాన్‌ను కేంద్రంగా చేసుకుని, కశ్మీర్‌ను, ఆసియాను, ఇంకా ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న ముస్లిం మత ఛాందస ఉగ్రవాదులకు ఇదొక తీవ్ర హెచ్చరిక వంటిదే. ఇందుకు ప్రపంచ దేశాలు కూడా సహకరించాలి. కశ్మీర్‌లో ఉగ్రవాదం పీచమణచిన ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఇది సాధ్యమన్న వాస్తవాన్ని అంతా గుర్తించాలి. ★





40లో

కథ

**శీలసంపద**

**(చారిత్రక కథ)**

– కటుకోజ్వల మనోహరాచారి





| | | |
|---|---|---|
| వీరనారీ 'త్రయం'! వందనం (మహిళ) | - | 28 |
| నిజాం రాజ్యంలో సిగ్గుపడిన ఆ చీకటి రాత్రి (అమృతోత్సవాలు) | - | 30 |
| దగాపడ్డ విద్యార్థి కోసం మరో ఉద్యమం (తెలంగాణ) | - | 32 |
| ఆర్–5 జోన్ ఇళ్లకు హైకోర్టు అడ్డు (వేదిక) | - | 34 |
| నెత్తికెక్కిన మతోన్మాదం (జాతీయం) | - | 38 |
| ప్రపంచ క్రికెట్ ఖజానా భారత్! (క్రీడ) | - | 44 |
| ఫిల్మ్ ఛాంబర్ ఫలితాలు : పర్యవసానాలు (సినిమా) | - | 45 |
| బాలజాగృతి | - | 46 |

భారత స్వరాజ్య సమర చరిత్ర మహోన్నతమైనది. అనేక పంథాల కలయిక అది. అనేక సిద్ధాంతాల వేదిక అది. అన్ని వర్గాల సమష్టి పోరాటం కూడా. ఆ ఔన్నత్యాన్ని నేటి తరాలు పరిపూర్ణంగా దర్శించుకోకుండా చేసిన ఘనత మాత్రం ఆ సమర చరిత్ర రచనా విధానానిదే. ఎందరో యోధుల త్యాగం, రక్త తర్పణలు, పోరాట పటిమ చరిత్రలో వాక్యాలు కాలేకపోయాయి. అసలు చరిత్రపుటలకు చేరలేకపోయిన యోధులే ఎక్కువ. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ వ్యవస్థాపకులు పూజనీయ డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ వంటివారు స్వరాజ్య సమరంలో నిర్వహించిన పాత్ర చరిత్ర గ్రంథాలలో స్థానం పొందడానికి పెద్ద పోరాటమే అవసరమైంది. నాగపూర్ ప్రాంత జాతీయ కాంగ్రెస్ కార్యకర్తగా ఆయన మీద రాజద్రోహం నేరం నమోదైంది. కారాగారవాసం చేశారు. సహాయ నిరాకణోద్యమం, శాసనోల్లంఘున ఉద్యమాలలో ఆయన భాగస్వామి. కానీ ఆర్ఎస్ఎస్ పేరుతో స్వరాజ్య సమరంలో పాల్గొనరాదని ఆయన విధానం. అంటే అర్ధం ఆయన, స్వయంసేవకులు స్వాతంత్ర్య సమరానికీ, దాని స్ఫూర్తికీ సుదూరంగా ఉండిపోయారని కాదు. తాను స్వరాజ్య సమరంలో పాల్గొనడానికి పరాంజపే అనే మరొకరికి సంఘ నాయకత్వం తాత్కాలికంగా అప్పగించి డాక్టర్‌జీ శాసనోల్లంఘున ఉద్యమంలో పాల్గొన్నారు. ఇలాంటి మహనీయుల స్వాతంత్ర్య సమరకాంక్ష, స్వతంత్ర భారతం మీద ఏర్పరుచుకున్న కల్పన, చేసిన త్యాగాలు అజ్ఞాతంగా ఉండిపోవడం అంటే చరిత్ర రచనను సమగ్రం చేసుకోవాలన్న సంకల్పం లేనందువల్లే. ఆ లోపాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం కొద్దికాలం క్రితమే ప్రారంభమైంది. అసలు 'దేశభక్తుడు' వంటి విశేషణాలు వ్యక్తికి తగిలించడానికి డాక్టర్‌జీ నిరాకరించారు. దేశభక్తి ప్రతి పౌరునికి సహజ అలంకారంలా, ఆ భావన నరనరాన ఉండాన్నదే వారి నిశ్చితాభిప్రాయం.

## మహామహోపాధ్యాయ శ్రీ బాలశాస్త్రి హరదాస్

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నిర్మాత పరమ పూజనీయ డా. హెడ్గెవార్ రాష్ట్రనిష్ఠ స్థాయీభావంగా కలిగిన మహాపురుషులలో అగ్రగణ్యులు. వారి విశాల హృదయంలో వ్యక్తిత్వ భావనకు స్థానం లేదు. బాల్యం



నుండి వారి జీవితం రాష్ట్ర సమర్పిత జీవితం కావడం వల్ల పరతంత్ర భారతం యొక్క స్వాతంత్ర్యోద్యమంతో వారికి పిన్న వయస్సు నుండి సంబంధం ఉన్నది. దినపత్రిక సంపాదకత్వం నుండి సహాయ నిరాకరణ, సత్యాగ్రహ ఆందోళన వరకు ప్రతి జాతీయకార్యంలోనూ ఆయన మహత్వపూర్ణమైన పాత్ర వహించారు. విప్ల వోద్యమంతో కూడ వారికి సన్నిహిత సంబంధం ఉండేది.

### బాల్యంలో విప్లవవాద బీజాలు

బాల్యం నుండి డా. హెడ్గెవార్ హృదయంలో పుణ్యశ్లోకుడు శ్రీ ఛత్రపతి అంటే అపరిమితమైన ఆకర్షణ ఉండేది. పాఠశాలలో చదువుకునేటప్పుడు వారు శ్రీ శివాజీ పేరిట ఒక మిత్రబృందాన్ని స్థాపించారు. ప్రఖ్యాత విప్లవకారుడు, గదర్ ఆందోళనలో ఒక ప్రముఖుడు అయిన డా. పాండు రంగ సదాశివ ఖాన్‌ఖోజీ, శ్రీ రామలాల్ వాజ్ పేయీలు వారికి సన్నిహిత మిత్రులు. శ్రీ ఖాన్‌ఖోజీ యొక్క విప్లవ సంస్థ "స్వదేశ బాంధవ సమితి" లో హెడ్గెవార్ సభ్యుడు. ఈ సంస్థలో వారు ఉపన్యాసాల ద్వారా విప్లవ సిద్ధాంతాలను ప్రచారం చేశారు. లోకమాన్య తిలక్ గారి "కేసరి", శివరామ్ మహాదేవ పరాంజపే గారి "కాల్" పత్రికలు హెడ్గెవార్‌జీ మనోభూమికను విప్లవవాద సిద్ధాంతాలతో సంచితం చేశాయి. నాడు నాగపూర్‌లోని ప్రఖ్యాత నాయకుడు డా. మూంజే హెడ్గెవార్‌కు, వారి విప్లవవాది మిత్రులకు ఆసరాగా ఉండేవారు. 1904లో డా. మూంజే గృహంలో జరిగిన డా. హెడ్గెవార్, బలవంతరావ్ మండలేకర్ ప్రభృతి విప్లవవాది యువకుల రహస్య సమావేశంలో బాంబు తయారు చేయడం చూపబడింది. క్రమంగా ఈ విప్లవోద్యమం ప్రాంత వ్యాప్తమయింది. దేశంలోని విభిన్న ప్రాంతాలలోని విప్లవ సంస్థల మధ్య సంబంధం స్థాపించి దేశవ్యాప్తమైన ఒక సంఘటన నిర్మించడానికి నాడు నాగపూర్‌లో ఒక పథకం తయారయింది.

### అనుశీలన సమితి

వివిధ ప్రాంతాలలోని విప్లవసంస్థలతో బెంగాలులోని అనుశీలన సమితి ప్రభావం సర్వాధికమైనది. వంగ విభజన తర్వాత బెంగాలులో శ్రీ అరవింద ఘోష్, ఆయన సోదరుడు బారీంద్రకుమార ఘోష్ నాయకత్వాన ఒక విప్లవ సంస్థ ఉదయించింది. అలీపూర్ బాంబుకేసులో బారీంద్ర కుమార ఘోష్ ప్రభృత నాయకులకు ఆజీవన కారాగారవాస శిక్ష విధింపబడిన తర్వాత కూడ పులిన (పులీన్) బిహారీదాన్ నాయకత్వాన అనుశీలన సమితి పేరిట విప్లవవాదులు పని చేస్తూ వచ్చారు. నాగపూర్ సంస్థకు బెంగాల్ సంస్థకు మాధవదాస్ సన్యాసి సంబంధం ఏర్పరచారని భావింపబడుతోంది. అలీపూర్ బాంబు కేసు నిధికై నాగపూర్‌లోని ప్రఖ్యాత న్యాయవాది శ్రీ భయ్యాసాహేబ్ బోబడే డాక్టర్‌జీకి వంద రూపాయలిచ్చారు. 1909 డిసెంబరు 1న హెడ్గెవార్ మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులైన తర్వాత వారిని వైద్య విద్య కోసం కలకత్తాలోని నేషనల్ మెడికల్ కాలేజీకి డా॥ మూంజే, ఇతర విప్లవవాది మిత్రులు పంపారు. కాని డాక్టర్‌జీ చదవడం నిమిత్త మాత్రమే. అసలు కారణం అనుశీలన సమితితో సన్నిహిత

# స్వరాజ్య సమరంలో...
# ఆయనొక అజ్ఞాతయోధుడు

**జన్మభూమిని పరాయి పాలన నుంచి విముక్తి చేసే పోరాటంలో పేరు ప్రతిష్ఠలను ఆశించడం అసహజమన్నది కూడా ఆయన విశ్వాసం. డాక్టర్‌జీ భారత స్వాతంత్ర్యం కోసమే కాదు, స్వతంత్ర భారత భవిష్యత్తు గురించి కూడా స్వప్నించారు. ఈ లక్షణం ఆ కాలంలో అరవిందుడు, డాక్టర్‌జీ వంటివారిలో మాత్రమే చూడగలం. ఈ ఆగస్ట్ 15 సందర్భంగా ఆయన సమరాన్నీ, స్వప్నాలనీ కొద్దిగా పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నాం. డాక్టర్‌జీ మీద 'స్మరణిక' పేరుతో ఏప్రిల్ 5, 1962 'జాగృతి' లోని కొన్ని భాగాలను పాఠకులకు అందిస్తున్నాం.**




సంబంధం ఏర్పరచుకోవడం. నేడు అమెరికాలో నివసిస్తున్న డాక్టర్ పరమ మిత్రులు, విప్లవవాద నాయకులు శ్రీ రామ్‌లాల్ వాజ్‌పేయీ తన స్వీయ చరిత్రలో ఇలా వ్రాశారు: "శ్రీ కేశవరావ్ హెడ్గెవార్ రా. స్వ. సంఘ జనకులు. ఈయన దాజీ సాహెబ్ బూటీ నుండి ఆర్థిక సహాయాన్ని పొంది డాక్టర్ చదువుకోసమని పులిన (పులీన్) బిహారీ దాస్ సాహచర్యంలో విప్లవ సంఘటన కార్యం కోసం పంపడం జరిగింది." 1910లో డా॥మూంజే పరిచయ పత్రంతో డా॥ హెడ్గెవార్ కలకత్తా వెళ్ళారు.

**బెంగాలు విప్లవవాదులతో డాక్టర్‌జీ**

కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీలో ఉంటూ డా॥హెడ్గెవార్ అక్కడి స్వదేశీ ఆందోళనలో పాల్గొన్నారు. అనుశీలన సమితి నాయకులు పులిన (పులీన్)బాబుతో పరిచయం ఏర్పడిన తర్వాత డాక్టర్‌జీ నాగపూర్ విప్లవవాదులకు ఎంతో ఉపయోగ పడ్డారు. సెలవులలో నాగపూర్ వచ్చినప్పుడు ఆయన అక్కడి విప్లవ వాదులకోసం రివాల్వరులు, ఇతర ఆయుధాలు తెస్తూ ఉండేవారు. స్వాతంత్ర్య వీర సావర్కర్ తమ్ముడు డా.నారాయణరావ్ సావర్కర్‌తో పాటు శ్రీ నళినీ కిశోర్ గుహ ద్వారా డాక్టర్‌జీ అనుశీలన సమితిలో ప్రవేశించారు. అనుశీలన సమితిలో నాలుగు తరగతులుండేవి. అన్నిటికన్న పైతరగతిలో కఠోర పరీక్ష లేనిదే చేర్చుకునేవారు కాదు. అసామాన్యమైన శీలము, అపరిమిత సాహసము, ఆకర్షక సంఘటన చాతుర్యముల వల్ల డాక్టర్‌జీ అనతికాలంలోనే పైతరగతిలో ప్రవేశించారు. సమితిలో మారు పేర్లతోనే కార్యకలాపాలు జరిగేవి. డాక్టర్ మారు పేరు 'కోకెన్'. సాయుధ విప్లవసంస్థల కార్యకలాపాలు రహస్యంగా కొనసాగడం వల్ల, శ్రీ కేశవరావ్ హెడ్గెవార్ అతి గంభీర స్వభావం కలిగి, తనను గురించి సదా మౌనం వహించడం వల్ల విప్లవసంస్థలో వారి కృషికి సంబంధించిన పూర్తి వివరాలు ఉపలబ్ధం కాలేదు.

అయితే వీరి వెనుక సదా ప్రత్యేక ప్రభుత్వ గుప్తచారులు (సి.ఐ.డి.వారు) ఉండేవారనేది నిశ్చయం. కలకత్తాలో డాక్టర్‌జీకి శ్రీ శ్యామసుందర చక్రవర్తి, మౌల్వీ లియాకత్ హుసేన్‌లతో సన్నిహితమైన స్నేహం ఏర్పడింది. మహా ప్రతిభాశాలి అయిన రచయిత అయి కూడా మాతృభూమి పట్ల గల ప్రేమ కారణంగా ఆయన కారాగారవాసాన్ని, దారిద్ర్యాన్ని మరెన్నో విపత్తులను ఎదుర్కొనవలసి వచ్చింది. మౌల్వీ లియాకత్ హుసేన్ ముస్లిము అయి కూడా హృదయంలో సంపూర్ణ భారతీయుడు. స్వదేశీ ఆందోళనలో ఆయన తన టర్కీ టోపీని త్యజించాడు. భగవాధ్వజం రాష్ట్ర ధ్వజమని గుర్తించాడు.

**తిలక్ పట్ల శ్రద్ధాభక్తులు**

ఆ రోజులలో డాక్టర్‌జీ యొక్క అపారమైన తిలక్ భక్తి స్పష్టమయింది. ఒకసారి మౌల్వీ లియాకత్ హుసేన్ అధ్యక్షతన జరిగిన ఒక సభలో ఒక ఉపన్యాసకుడు లోకమాన్య తిలక్‌ను గురించి అనాదరణ పూర్వకంగా మాట్లాడాడు. శ్రోతలలో ఉన్న డా. హెడ్గెవార్ ఆ మాటలు విన్నదే తడవుగా ఆ ఉపన్యాసకుణ్ణి చెంప చెళ్లుమనేటట్లు కొట్టారు. సభికులంతా నిశ్చేష్టులయ్యారు.

ఆ రోజులలో ఆయన మిత్రుడు డా. నారాయణ రావ్ సావర్కర్‌కు అండమాను నుండి సోదరుడు స్వాతంత్ర్య వీర్ సావర్కర్ నుండి స్ఫూర్తిదాయకమైన లేఖలు వస్తూ ఉండేవి. అంతా కలసి కూర్చొని ఆ లేఖలను చదవడం డాక్టర్‌కి, ఆయన మిత్రులకు ఒక ప్రత్యేక కార్యక్రమంగా ఉండేది. ఆ రోజులలో రత్నగిరి నుండి ఒక విప్లవవాది యువకుడు కలకత్తా వచ్చాడు. కలకత్తా సమీపాన ఉన్న గ్రామాలలో ఆయన యువకులకు రహస్యంగా బాంబుల తయారీ నేర్పడం ప్రారంభించాడు. శ్యామసుందర చక్రవర్తి ద్వారా డాక్టర్‌జీ ఆయనతో పరిచయం సంపాదించారు. డాక్టర్‌జీ, వారి మిత్రులు ఆ విప్లవవాది నుండి ఆ విద్యను గ్రహించారు. దురదృష్టవశాత్తు ఆ

మొదటి ప్రపంచ యుద్ధం వచ్చింది. యుద్ధంలో ఇంగ్లీషు సైన్యం వివిధ స్థలాలలో విభజింపబడి ఉండడంవల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి డాక్టర్‌జీ ప్రయత్నం ప్రారంభించారు. వారు నాయకులను అనేకులను కలుసుకొని భారతీయ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి ఉద్ధరణకు పథకం తయారుచేయ యత్నించారు. కాని గదర్ ఆందోళన విఫలం కావడం చూచిన తర్వాత ఎవరికీ ఆ సాహసం లేకపోయింది. ఉత్తర భారతం లోని గదర్ ఆందోళనతో డాక్టర్‌జీకి శ్రీ వినాయకరావ్ కావ్‌లే ద్వారా సంబంధం ఏర్పడింది.



కొంతకాలం సంఘంలో కొద్దిపాటి సైనిక శిక్షణ ఉండేది. సైనిక గణవేషంలో పూజ్యశ్రీ డాక్టర్‌జీ (ఏప్రిల్ 5, 1962 జాగృతి నుంచి)

విప్లవవాది అక్కడే మరణించాడు. డాక్టర్‌జీ నాయకత్వాన అతనికి సమంత్రకంగా దహన సంస్కారం జరిగింది.

1914లో ఎల్. ఎమ్. అండ్ ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులై, కొద్దిరోజులు కలకత్తాలో ఉండి డాక్టర్‌జీ నాగపూర్ వచ్చారు. అదే సంవత్సరం జూన్ 17న లోకమాన్య తిలక్ మాండలే జైలు నుండి విడుదల అయ్యారు. డాక్టర్‌జీకి తిలక్‌పై గల భక్తి ఎంత అపారమంటే తిలక్ బందీగా ఉన్నంతకాలం కేవలం ఆయన కోసం ఏకాదశినాడు ఉపవాస వ్రతాన్ని కొనసాగించారు. తిలక్ విడుదల అయిన వార్త వినడంతోనే 18వ తేదీన నాగపూర్‌లో డాక్టర్ ధర్మవీర, డా॥మూంజే గృహాన్ని అసంఖ్య దీపాలతో అలంకరించి దీపావళి ఉత్సవం జరిపారు.

**ఆ జీవన రాష్ట్రకార్యం కోసం బ్రహ్మచర్య దీక్ష**

నాగపూర్ రావడంతోనే డాక్టర్‌జీ విప్లవోద్యమాన్ని ప్రాంతమంతటా విస్తరించడం ప్రారంభించారు. విప్లవాది జీవనంలోని సంకటాలను చూచి ఆయన వివాహపు ఆలోచనను సైతం హృదయాన్ని తాకనీయలేదు. వారి పినతండ్రి గారు శ్రీ ఆబాజీ హెడ్గెవార్‌కు ఆ రోజులలో వ్రాసిన లేఖలో డా. హెడ్గెవార్ ఇలా వ్రాశారు: "అవివాహితంగా ఉండి ఆజీవనం రాష్ట్రకార్యాన్ని చేయడానికి నేను నిశ్చయించుకున్నాను. దేశ కార్యం చేసేటప్పుడు ఎప్పుడైనా ప్రాణం ప్రమాదంలో పడవచ్చు. అనవసరంగా ఒక యువతి జీవితాన్ని నాశనం చేయడం ఏమంత సబబు?"

**సాయుధ విప్లవంతోపాటు ప్రజలలో సంసిద్ధత కావాలి**

డా. హెడ్గెవార్ పరమ మిత్రులు శ్రీ భావుజీ కావ్‌రే నాయకత్వంలో నాగపూర్ ప్రాంతంలో విప్లవ కార్యం వర్ధిల్లుతూ వచ్చింది. యోజన, మార్గదర్శనం కేశవరావ్‌జీది, ప్రత్యక్ష కార్యం శ్రీ భావుజీ కావ్‌రేదిగా ఉండేది. వీరిద్దరి శరీరాలు రెండయినా ఆత్మ ఒకటిగా ఉండేది. భావుజీ సహచరులు ఆయనలో మాతా పితల, బంధువుల ప్రేమను చవిచూచేవారు. సంయమనం, నిష్ఠ, సౌశీల్యం, ధైర్యం, సంఘటన, కుశలత, త్యాగం ఆది సద్గుణాలలో డాక్టర్‌జీ భావుజీలలో బింబ ప్రతిబింబ భావమే ఉండేది. భావుజీ కేవలం సాయుధ విప్లవంలోనే విశ్వాసం కలిగినవారు. డాక్టర్‌జీ విప్లవనాయకులైనప్పటికి అన్య మార్గాల ద్వారా సమాజాన్ని సంసిద్ధం చేయడం అవసరమని భావించారు. వారిద్దరి మధ్య భేద మిది మాత్రమే. తమ విప్లవకార్యంలో యోగ్యులైన యువకులను చేర్చడం కోసం భావుజీ, డాక్టర్‌జీల ఒక సహచరుడు స్వ. అణ్ణా సాహెబ్‌ఖోత్ "నాగపూర్ వ్యాయామశాలను" స్థాపించారు. అనేక కార్యక్రమాల సందర్భంలో పర్యటన చేస్తూ ఆయన ప్రాంత మంతటా విప్లవ సంఘ శాఖలను స్థాపించారు. ధనికుల నుండి ధనాన్ని గ్రహించి దానితో ఆయుధాలను సేకరించడం కూడా జరిగింది. ఆ తర్వాత కార్యకర్తలను బయటికి పంపి దేశ వ్యాప్తమైన ఉద్ధరణకు సన్నాహం ప్రారంభించబడింది. ఈ యోజనలో వార్ధాకు చెందిన శ్రీ గంగాప్రసాద్ పాండే ఉత్తర భారతానికి పంపబడ్డారు. ఆజ్మీరులోని హిందుత్వ నిష్ఠ నాయకులు శ్రీ బందకిరణ్ శారదా వారికి ఎంతో సహాయపడ్డారు.

**దేశవ్యాప్తమైన సాయుధ విప్లవానికి యోజన**

ఆ తర్వాత మొదటి ప్రపంచ యుద్ధం వచ్చింది. యుద్ధంలో ఇంగ్లీషు సైన్యం వివిధ స్థలాలలో విభజింపబడి ఉండడంవల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి డాక్టర్‌జీ ప్రయత్నం ప్రారంభించారు. వారు నాయకులను అనేకులను కలుసుకొని భారతీయ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి ఉద్ధరణకు పథకం తయారుచేయ యత్నించారు. కాని గదర్ ఆందోళన విఫలం కావడం చూచిన తర్వాత ఎవరికీ ఆ సహనం లేకపోయింది. ఉత్తరభారతంలోని గదర్ ఆందోళనతో డాక్టర్‌జీకి శ్రీ వినాయకరావ్ కావ్‌లే ద్వారా సంబంధం ఏర్పడింది. నాగపూర్‌లోని ఆయుధాలు పంజాబు, రాజస్థాన్‌లోని విప్లవ సంస్థలకు పంపేవారు. ఒకసారి ఈ పనికై నియమించబడిన కొందరు వ్యక్తులు భుసువల్ స్టేషన్ వద్ద పట్టుబడ్డారు. ఆ తర్వాత స్త్రీ వేషధారులైన యువకుల ద్వారా ఆ పని కొనసాగించబడింది. ధన సంచయానికీ, శస్త్ర సంగ్రహానికీ వివిధ మార్గాలు అవలంబించబడేవి. ఒకసారి డాక్టర్‌జీ సహచరులు కామ్‌టీలోని సైనిక శిబిరంతో సంబంధం ఏర్పరచుకొని సైనికుల వేషాలతో అక్కడ నుండి ఆయుధాల పెట్టెలు తెచ్చారు. ఆ తర్వాత డాక్టర్‌జీ జాగ్రత్తగా ఆ సైనిక గణవేషాలన్నిటినీ తగులపెట్టి, ఆ ఆయుధాలను "ఆయాచిత బువా వాహీ" అనే ఒక చెరువులో దాచి ఉంచారు. గదర్ ఆందోళనతో పరిచయాన్ని పెంపొందించి దేశవ్యాప్తమైన సాయుధ విప్లవం జరపాలనే ఈ విస్తృత పథకంలో నేటి విదర్భ ప్రాంత సంఘచాలక్ మా. అప్పాజీ జోషీ కూడా ఉన్నారు. నేటి విదర్భ ఆందోళన నాయకులు వీర బాబూరావ్ హరకరే, నానాజీ పురాణిక్, అణ్ణా సాహెబ్ ఖోత్, దాదాసాహెబ్ బక్షీ, యవత్ మాలుకు చెందిన వామనరావ్ ధర్మాధికారి, జోషీ, గంగాప్రసాద్ పాండే ప్రభృతులు డాక్టర్‌జీతో ఏకాగ్రతతో ఈ యోజనలో సహకరించారు. కానీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఇంగ్లండ్ విజయం పొందడంతో ఈ యోజన దేశ వ్యాప్తంగా కార్యాన్వితం కావడం అసంభవ మయింది.

డాక్టర్‌జీ యొక్క ఈ విప్లవదళ్‌లో పరీక్ష చేసిన తర్వాతనే యువకులను చేర్చుకునేవారు. డాక్టర్‌జీ యొక్క రహస్య సంస్థ సమావేశాలు బార్‌ద్వారా, తులసీ బాగ్, సోనేగావ్ ఆలయం, కర్నల్‌డాగ్ వంటి స్థలాలలో జరిగేవి. ఈ సమావేశాలలో సావర్కర్‌జీ వ్రాసిన మాజినీ, ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ ఆది గ్రంథాలు పఠించబడేవి.

సంస్కారితమైన తరాన్ని నిర్మించనిదే పునరుద్ధరణ ప్రయత్నం సఫలంకాదని విప్లవోద్యమాన్ని నడుపుతున్నపుడు డాక్టర్‌జీకి అనుభవం కలిగింది. ఈ చింతన యొక్క ఫలితంగానే వారు రాష్ట్రీయ స్వయం సేవక సంఘాన్ని స్థాపించారు.

('విప్లవోద్యమంలో...' పేరుతో ఈ వ్యాసం వెలువడింది.)

**సహాయ నిరాకరణోద్యమపు రోజులు (1920-21). అప్పుడు డాక్టర్‌జీ నాగపూర్ ప్రాంత కాంగ్రెసు కార్యదర్శి. తీవ్రంగా ఉద్యమాన్ని నిర్వహిస్తూ ఉండగా భండారా జిల్లాలో ఆయన చేసిన ఒక ప్రసంగం రాజ్య ద్రోహకరంగా (seditious) ఉన్నదని 'నేరం' ఆరోపించి ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఆ విచారణలో డాక్టర్‌జీ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ న్యాయాలయాధికారి "నేరం ఆరోపింపబడిన ప్రసంగము కన్న దానిని సమర్ధిస్తూ చేసిన ప్రకటన మరింత ద్రోహకరంగా ఉన్న"దని చెప్పుకోవలసి వచ్చింది. చారిత్రకమైన ఆ ప్రకటనను యథాతథంగా దిగువన ఇస్తున్నాము:**



ఏప్రిల్ 5, 1962 జాగృతి నుంచి తీసిన డాక్టర్‌జీ చిత్రం

కింది ఫొటో: బ్రిటిష్ ఇండియాలోని న్యాయస్థానం, బొంబాయి

# 'నేరం' కన్న 'డిఫెన్సు' ఘోరం!

చట్టరీత్యా ఏర్పడిన బ్రిటిష్ ప్రభుత్వం పట్ల ఆగ్రహాన్ని రెచ్చగొట్టడానికి, దానికి వ్యతిరేకంగా ద్వేషాన్ని, వైన్యభావాన్ని పెంపొందించడానికి, భారతీయులకు, యూరోపియనులకు మధ్య శత్రుత్వభావాలను రగుల్కొల్పడానికి ఉద్దేశింపబడిన ప్రసంగాలను నేను చేస్తూ ఉన్నానా లేదా అనే -ప్రశ్నకు నన్ను జవాబు చెప్పమంటున్నారు.

'ఒక విదేశీ శక్తి' ఒక భారతీయుడు భారతదేశంలో చేసిన పనిపై విచారణకు పూనుకోవడం నాకు, మహత్తరమైన నా దేశానికి అవమానకరంగా భావిస్తున్నాను.

భారతదేశంలో చట్టరీత్యా ఏర్పడిన ప్రభుత్వం ఏదైనా ఉన్నదని నేను భావించడం లేదు; అట్టిది ఉన్నదని నాతో చెప్పడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చట్టాన్ని ఒక కీలుబొమ్మగాను, న్యాయస్థానాలను పరికరాలుగాను వాడుకునేది, పాశవిక బలంపై ఆధారపడినది, ప్రజల నెత్తిన రుద్దబడినదీ అయిన ఒక దమనకారీ పరిపాలన మాత్రమే ఇక్కడ ఉన్నది.

ఈ భూమండలంలో ఏ భాగం మీదనైనా అధికారంచేసే అర్హత గలిగిన ప్రభుత్వం ప్రజల ద్వారా, ప్రజలచే, ప్రజలకోసం నడుపబడే ప్రభుత్వం మాత్రమే. మిగతా ప్రభుత్వ వ్యవస్థలన్నీ దోపిడీ చేయడానికి దురాక్రమణపరులు సృష్టించిన మాయాజాలములే.

దీనస్థితిలోనున్న మా మాతృభూమి పట్ల ప్రేమను జాగరణ చేసేందుకు నేను ప్రయత్నించాను; భారతదేశం భారతీయులదేననే సూత్రాన్ని వారికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించాను. రాజ్య ద్రోహకరం కాకుండా దేశభక్తియుతమైన ఈ సూత్రాలను ఒక భారతీయుడు ప్రబోధించలేని పక్షంలో; ఇక్కడి భారతీయులకు యూరపియనులకు మధ్య శత్రుత్వ భావనలను రెచ్చగొట్టకుండా వాస్తవాలను సూటిగా చెప్పలేనిపక్షంలో; పరిస్థితి అంతగా విషమించే పక్షంలో-యూరపియనులు భారత ప్రభుత్వమని తమను పిలుచునేవారు, తాము సరసంగా వైదొలగవలసిన తరుణం మించిపోతోందనే హెచ్చరికను పొందవలసి ఉంది.

నా ప్రసంగాలు సంపూర్ణంగాను, యథాతథంగాను తీసుకోబడలేదని నా కళ్ళముందు నాకు కనుపిస్తోంది; నేను మాట్లాడిన దాన్ని తునాతునకలుగా అపసవ్యంగా వర్ణించి నా ముందుంచారు. కాని నేను దాన్ని లక్ష్యపెట్టను. జాతికి జాతికి మధ్య గల సంబంధాలను నిర్ణయించే సూత్రం యూరపియన్ల పట్ల, ఇంగ్లండు పట్ల నా ఆచరణను నిర్దేశిస్తుంది. ఏది ఏమయినా నేను మాట్లాడినదంతా నా దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాలను సమర్థిస్తూనే. నేను మాట్లాడిన ప్రతి మాటను సమర్థించడానికి నేను సంసిద్ధుడనే. నేను మాట్లాడినట్లు చెప్పబడుతూన్న దానిలో నేను దేనిని మాట్లాడడం నేరమైతే దానినంతటినీ నాదేనని ప్రకటించడానికి, అదంతా పూర్తిగా సమర్థనీయమేనని చెప్పడానికి సంసిద్ధుడనే.

-(సం.) కె. బి. హెడ్గెవార్



ఈ భూమండలంలో ఏ భాగం మీదనైనా అధికారంచేసే అర్హత గలిగిన ప్రభుత్వం ప్రజల ద్వారా, ప్రజలచే, ప్రజలకోసం నడుపబడే ప్రభుత్వం మాత్రమే. మిగతా ప్రభుత్వ వ్యవస్థలన్నీ దోపిడీ చేయడానికి దురాక్రమణపరులు సృష్టించిన మాయాజాలములే.



आज़ादी का अमृत महोत्सव
మన మనస్సులో నిష్కల్మషం,మన మాటల్లో పదును, మన రక్తంలో స్వచ్ఛత,
మన గుండెల్లో ధైర్యం, మన ఆత్మలలో భారతీయులమనే గర్వం
ఇవన్నీ మనకందించిన భరతమాతకు వందనం.
INDIA
77వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
దిలీప్ కిలారు అడ్వకేట్ తెలంగాణ హైకోర్ట్
2019 లోక్ సభ కంటెస్టెంట్ , బిజెపి సీనియర్ నాయకులు ,
తెలంగాణ




G20
MANN KI BAAT
ఏ దేశమేగినా – ఎందుకాలిడినా,
ఏ పీఠమెక్కినా – ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము
తెలుగు రాష్ట్ర ప్రజలకు
77వ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు...
ALA Chandrasekhar Yadav
Platinum Member of AP High Court Advocates Association
AP High Court Bharatiya Janata Party Legal Cell Core Committee Member
BJP OBC State Office Incharge, - 9182930939
BJP State Executive Member OBC, 99499 91639

## అనుపమ వ్యక్తిత్వం

"డాక్టర్‌జీది అనుపమ వ్యక్తిత్వం. ఆయన జీవితకాలం తగ్గింపబడినందున ఆయన జీవితంలో ఈ జీవన కార్యం పూర్తికాలేదు. కాని దానిని సంపూర్ణం చేయగల మహా సంస్థనాయన నిర్మించారు. ఆయనను నేను సన్నిహితంగా పరిశీలించాను. ఆయన ఉత్తమ దేశభక్తుడని, గొప్ప సంఘటనకర్తయని అర్థం చేసుకున్నాను."

–స్వాతంత్ర్య వీర సావర్కర్



హిందూ యువక పరిషత్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు డాక్టర్‌జీ ఒకసారి పూనాలోని మా యింటికి వచ్చారు. ఆరోజు టీ త్రాగే సమయానికి ఊరిలోని పెద్దలు కూడ విచ్చేశారు. సంభాషణ రాజకీయాల వైపు మళ్ళింది.



"మహాత్మాజీ అంటే నా హృదయంలో అపారమైన గౌరవం ఉంది. వారి కాంగ్రెసు ఉద్యమం పట్ల నాకు హృదయ పూర్వకమైన అభిమానం ఉంది. అయితే కార్యక్షేత్రం మరొకటి. అదికూడ స్వరాజ్య ఉద్యమానికి సహాయక పూరకంగా ఉన్నది. ఒకేవ్యక్తి అన్ని పనులూ చేయలేడు. పరిమితమయినదే అయినా నిర్దిష్టమైన ఒక కార్యక్షేత్రాన్ని ఎన్నుకొని, దాంట్లోనే తన శక్తినంతా వినియో గించడం వల్లనే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. నేడు కార్యకర్తల శక్తి దుర్విని యోగ మవుతున్నదని నాకు తోస్తోంది" అని డాక్టర్‌జీ అన్నారు.

యువకుల సామర్థ్యం సర్వాంగీణంగా వికాసం చెందడం అత్యవసరం. దానికై శీలసంపన్నులైన యువకుల యొక్క దేశవ్యాప్తమైన సంఘటన ఒకటి కావాలి. కాంగ్రెసు దీన్ని గురించి ఆలోచించినట్లే కనపడదు."

"అయితే స్వరాజ్య పోరాటానికి దూరంగా ఉండే మీరీ సంఘటన చేయాలను కుంటున్నారా?" అని నేనడిగాను. "పైకి అలాగే కనిపించవచ్చు. కాని యువకులలో సంసిద్ధత లేకుండా వారిని ఉద్యమాలలోకి దించడం వారికి, ఉద్యమాలకు కూడా హానికరం. సైనిక శిక్షణ ఇవ్వకుండానే యుద్ధరంగంలోకి క్రొత్త

# మహాత్మాజీ అంటే..

నన్ను చూపుతూ నామిత్రులొకరు డాక్టర్‌జీతో "మనమే అన్ని పనులూ చేయాలని ఈయన భావం" అని అన్నారు. దానికి డాక్టర్ నవ్వుతూ "నాకు మాత్రం అది సరైనదనిపించటం లేదు. నేను ఒక కార్యరంగాన్ని నిర్ణయించుకున్నాను. దేశంలోని యువకుల పట్ల నిర్లక్ష్యం చూపబడుతోందని నాకు తోస్తోంది" అన్నారు. అప్పుడు నేను "ఇప్పుడు జాతీయోద్యమాలన్నిటిలోను యువకులే పాల్గొంటున్నారుకదా" అన్నాను.

డాక్టర్‌జీ ఒక్క క్షణం మౌనంగా ఉండి శాంత గంభీర స్వరంతో ఇలా అన్నారు: "మీరనేది నిజమే. కాని దాని అర్థం ఇప్పటి యువకవర్గం సంఘటితంగా ఉన్నదని కాని, జాతీయోద్యమాలకు కావలసిన సద్గుణాలు కలిగి ఉన్నదని కాని కాదు. అపరిపక్వమైన దశలోనే యువకులు జాతీయోద్యమాలలోకి దుముకుతున్నారు. ఉద్యమాలలో దిగేముందు

రిక్రూటులను పంపడం న్యాయమా?" అని వారడిగారు.

డాక్టర్‌జీ చెప్పిన మాటలు అక్కడ ఉన్నవారందరికీ నచ్చినట్లనిపించింది. నేనింకా ఇలా అడిగాను: "అయితే ఇలా యువకులకు ఎప్పటిదాకా శిక్షణ ఇస్తారు?" వెంటనే నవ్వుతూ ఆయన "అది పూర్తయ్యాదాకా" అన్నారు. అందరి నవ్వు పూర్తయాక కొంచెం ఆగి డాక్టర్‌జీ ఇలా అన్నారు. "దేశంలో పోరాటం సాగుతూనే ఉంటుంది. నేను మాత్రం శక్తినంతా వినియోగించి మా పద్ధతిలోనే పనిచేస్తూంటాను. దేశానికి ఈ సంఘటన ఇప్పుడు కాకపోతే మరొకప్పుడయినా ఉపయోగపడుతుందని నా నమ్మకం."

– శ్రీ పి.కె. ఆత్రే

**('స్వరాజ్యోద్యమం–సంఘటన' పేరుతో ఏప్రిల్ 5, 1962 జాగృతి సంచికలో వెలువడిన వ్యాసమిది)**

స్వరాజ్య సమరంలో ఆయనొక అజ్ఞాతయోధుడు



# కర్మయోగి

పూజ్యశ్రీ గురూజీ

**పరమ పూజనీయ డాక్టర్‌జీ కర్మమయ జీవనం సామాన్యునికి ఆశావహమైన సందేశాన్ని ఇస్తోంది. దారిద్ర్యము, పెద్దల ఉదాసీనత, ప్రతికూల పరిస్థితి, అడుగడుగునా విరోధాలు, ఉపేక్ష, అపహాస్యాలు – అన్నిటినీ ఎదుర్కొని, స్వీకృత కార్యాన్ని పూర్తిచేయడానికి దానిలో తన్మయులై "ముక్త సంగోనహం వాదీ" ప్రవృత్తితో సుఖదుఃఖాలు, యశాపయశాల చింత లేకుండా ప్రయత్నశీలతతోనే వ్యక్తికి సఫలత ప్రాప్తించి తీరుతుందని వారి జీవితం చెపుతోంది.**

డాక్టర్‌జీ జీవన గ్రంథానికి శీర్షికగా ఉన్న "క్రియాసిద్ధిః సత్వే భవతి మహతాం నోపకరణే" అనే సుభాషితం సముచితమైనది. కుటుంబ బాధ్యతల వల్ల నిరాశ చెందిన వ్యక్తులు, సమాజకార్యంలో పనిచేస్తూ విఘ్నాల వల్ల నిరాశ చెంది కార్య పరాఙ్ముఖులనే వ్యక్తులు, వారి పవిత్ర జీవనం నుండి ఆశా సందేశాన్ని పొంది, సదా కార్యశీలురుగా ఉండే ప్రేరణను పొందుతారు. వారి జీవనం నుండి ప్రేరక సిద్ధాంతాన్ని, కొన్ని గుణాలను గ్రహించి మన జీవనాలలో వాటికి స్థానం ఇవ్వడం శ్రేయస్కరం. ఈ దృష్ట్యా వారి గుణాలను కొన్నిటిని స్థూలంగా పేర్కొనడం జరుగుతోంది.

### రాష్ట్రోన్నతికై అచంచల దీక్ష

వారిలో మొట్టమొదటగా పేర్కొనదగిన గుణం రాష్ట్ర విముక్తికి, రాష్ట్రోన్నతికి గల అచంచల దీక్ష. ఈ రాష్ట్రభక్తి బాహ్య పరిస్థితుల వల్ల ఉత్పన్నం కాలేదు, అది జన్మసిద్ధమైన వారి స్వభావం. బాల్య కాలం నుండి అది వ్యక్తమవుతూ వచ్చింది. దేశం విదేశీ యుల పాలనలో ఉండడంవల్ల దాని ఆవిర్భావం ఒక విశిష్ట స్వరూపాన్ని పొందడం అపరిహార్యమయింది. ఏదో విధంగా విదేశీ రాజ్యాన్ని మన దేశంనుండి ఉన్మూలనం చేయాలనే వారి ఇచ్ఛ భక్తి నుండియే జనించింది. నిర్భీకత, పౌరుషం వారి అంతః కరణంలో ఉండడంవల్ల సాయుధ విప్లవం పట్ల వారికి సహజమైన అభినివేశం ఉండేది. కానీ అన్య మార్గాల ఉపయుక్తతను అంగీకరించని క్షుద్ర భావన వారిలో లేదు. ప్రతి ఒక్కరూ తమ తమ పద్ధతులలో విదేశీ ప్రభుత్వాన్ని పారద్రోల యత్నించడంలో తప్పులేదు. తన మార్గమే ఏకైక మార్గమని పిడివాదం చేయకుండా, అన్య మార్గాలను అవలంబించే వారిని హీనులుగా పరిగణించకుండా అందరిపట్ల పని చేయడమే వారి సహకార భావంలోని ఉదాత్త లక్షణం.

నేటి రాజకీయ పక్షాల కీచులాటలను చూచినప్పుడు డాక్టర్‌జీ జీవనంలోని ఈ గుణపాఠం నేటి పెద్దల అంతఃకరణాలను కూడా ప్రభావితం చేయడం, సార్వజనిక జీవనంలో సహకారంతో, సౌజన్యంతో, పరస్పర పూరకభావంతో కూడిన వాతావరణాన్ని కలిగించడం ఎంత అవసరమో స్పష్టమవుతుంది.

### హిందూరాష్ట్రం వాదాతీత సత్యం

తమ ఉగ్రస్వభావం కారణంగా సాయుధ విప్లవోద్యమం వారికి ఇష్టమయింది. కాని వారి ప్రేరణ కేవలం రాష్ట్రభక్తిపూరితం కావడం వల్ల ఆంగ్లేయులు విదేశీయులైన శత్రువులు కనుక వారిని నిరోధించడమే ఏకైక కార్యమనే దృక్పథం వారికి లేదు. కనుక వారు తమ అంతఃకరణంలో భక్తితో పూజించే ఆ రాష్ట్రం యొక్క స్వరూపం ఎట్టిది? దాని ప్రకృతి పరంపర, ఆదర్శాలు ఎట్టివి? – ఈ మౌలిక సమస్యను లోతుకుపోయి ఆలోచించారు. ప్రాచీన కాలం నుండి జరిగిన, తాము ప్రత్యక్షంగా చూచిన వివిధ సంఘటనల ద్వారా మన ఈ పుణ్యభూమి యొక్క రాష్ట్ర ఆజీవనం హిందూ జీవనమనే త్రికాలాబాధిత సత్యం వారికి సంపూర్ణంగా సాక్షాత్కరించింది. వారి జీవనకాలం నుండి నేటివరకు ప్రచురింపబడుతూ వచ్చిన అనైతికము, అసత్యము అయిన కలగూరగంప రాష్ట్రవాదం బుద్ధికి, తర్కానికి అందనిది. విశుద్ధ రాష్ట్రభావానికి విరుద్ధము అయినది. రాష్ట్రవాదంలో స్వకీయ, పరకీయులను, రాష్ట్రీయ సమాజాన్ని దాని శత్రువులను–విదేశీ ఆక్రమణదారులను, వాటి నుండి స్వదేశాన్ని, స్వసమాజాన్ని, స్వజీవన వైశిష్ట్యాన్ని రక్షించడానికై ప్రాణాలనొడ్డి పోరాడేవారిని గుర్తించడంలో క్షమార్హం కాని పొరపాటు జరిగింది. మన రాష్ట్రం ఏ భ్రమతో పని చేస్తూ ఉంటుందో, అలా ఉన్నంతవరకు మహా అనర్థాల పరంపర దానిపై పడుతూనే ఉంటుంది. రాష్ట్ర జీవనం అవమానకరంగా అసురక్షితమై, సంకటగ్రస్తమై చివరకు నాశనమయ్యే అవకాశం ఉంది.

ఈ విషయం గత 40 ఏండ్ల సంఘటనల వల్ల అందరికీ నిరూపితమయింది. పక్షాభినివేశాన్ని, దురాగ్రహాన్ని, ఇతర సమాజాల భీతిని హృదయం నుండి తొలగించి మన రాష్ట్రజీవనాన్ని పరిశీలించే పక్షంలో డాక్టర్‌జీతోపాటు మనమంతా కూడా ఇది మన హిందూ రాష్ట్రమని, స్వపరాక్రమం వల్ల సదా దీనిని సర్వశ్రేష్ఠ స్థితిలో ఉంచుతామనీ ప్రకటిస్తాము. స్వరాష్ట్రాన్ని గురించి పూర్వ పక్షం, ఉత్తర పక్షం చేసి, దానిని వివాద విషయంగా మార్చి 'మనది హిందూరాష్ట్రమ'ని నిరూపించడం వాస్తవానికి డాక్టర్‌జీ యొక్క ప్రగాఢ అనుభూతికి పొసగని విషయం. హిందూ రాష్ట్రము వాదాతీతమైన సత్యం.

**నిర్భీకత, పౌరుషం వారి అంతః కరణంలో ఉండడంవల్ల సాయుధ విప్లవం పట్ల వారికి సహజమైన అభినివేశం ఉండేది. కానీ అన్యమార్గాల ఉపయుక్తతను అంగీకరించని క్షుద్ర భావన వారిలో లేదు. ప్రతి ఒక్కరూ తమ తమ పద్ధతులలో విదేశీ ప్రభుత్వాన్ని పారద్రోల యత్నించడంలో తప్పులేదు. తన మార్గమే ఏకైక మార్గమని పిడివాదం చేయకుండా, అన్య మార్గాలను అవలంబించే వారిని హీనులుగా పరిగణించకుండా అందరిపట్ల పనిచేయడమే వారి సహకార భావంలోని ఉదాత్త లక్షణం.**



**ధ్యేయశరణ జీవనం**

మనకు ఆరాధ్యమైన హిందూ రాష్ట్రం యొక్క పరిపూర్ణ సాక్షాత్కారం పొందిన వారు గనుక, వారికి అవరోధాలు, వేదనలు సుసహ్యము అయ్యాయి. రాష్ట్రభ క్తి యొక్క ప్రభావాలు వ్యక్తిగత, కుటుంబ జీవనాల ఆకర్షణను స్వార్థాలను భస్మంచేసే అలౌకిక సుఖాన్ని వారిచే అనుభవింపజేసింది. వారి జీవనంలో ఈ స్వరాష్ట్ర శరణ నిస్వార్థ భవ్యమూర్తి మనకు కనపడుతుంది. వ్యక్తిగత ఆశయా కాంక్షలవంటి సమస్త స్వార్థాలనూ దగ్ధం చేసే రాష్ట్ర సేవాజీవనం యొక్క విశుద్ధమైన బంగారం వంటి స్వరూపం మనకు గోచరిస్తుంది. సదా ప్రసన్నమై చిరునవ్వు చిందే వారి వదనంలో స్వార్థశూన్యతలో నిజమైన సుఖం, జీవనంలో సార్థకత నిహితమైనదనే విస్పష్ట సందేశం మన అంతఃకరణానికి అందుతుంది.

**అంతర్బాహ్య శుచిత్వం**

స్వార్థ శూన్యమైన ధ్యేయశరణ జీవనమే విశుద్ధము, పవిత్రము, శీల సంపన్నము కాగలదు. డాక్టర్‌జీ అంతర్బాహ్య శుచిత్వం యొక్క సాక్షాన్మూర్తి కావడం సహజమే. మానవరూపాన్ని ధరించిన శుచిత్వమే డాక్టర్‌జీలో మనకు కనబడుతుంది. నేడు సామాజిక కార్యకర్తలలో సుశీల రక్షణలో ఉదాసీనతయే కాక, శీలాది విషయాలలో అవహేళన చేసే అలవాటు సర్వత్రా కనపడుతోంది. ఇట్టి స్థితిలో ఈ ధగధగిత, పవిత్ర తేజంతో నిండిన వారి జీవనంలో ఎంతో కనపడుతుంది. మన మనస్సులను ఆకర్షించగల సామర్థ్యాన్ని కలిగి, మన జీవనాన్ని పరిశుద్ధము, మంగళమయము చేయడమేకాక ప్రేరణను, విశ్వాసాన్ని నిర్మించ గలుగుతుంది.

**విలక్షణమైన స్వభావ పరివర్తన**

కర్తృత్వ సంపన్నుడు, గుణవంతుడు అయిన వ్యక్తి అనేక ఆపదల నుండి బయటపడి సఫలతను పొందితే అతని ఆత్మవిశ్వాసం స్థానంలో అహంకారం జనిస్తుంది; స్వభావం ఉగ్రమవుతుంది; ఇతరులను తుచ్ఛంగా చూచే ప్రవృత్తి ఉదయిస్తుంది. ఈ ప్రవృత్తి నుండి వ్యక్తి స్వార్థం ఉత్పన్నం కావడం సహజమే కాని శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా రాష్ట్ర సేవావ్రతాన్ని స్వీకరించినవారిలో ఇట్టి ప్రవృత్తిని మేల్కొల్పడం సర్వదా అనుచితం. డాక్టర్‌జీకి వంశపరంపరగా ఉగ్ర స్వభావం, కోపిష్టి స్వభావం, ఆత్మగౌరవం సంక్రమించాయి. వారిలో అనేక విపత్తులను ఎదురొడ్డి అసహాయంగా వాటిపై విజయాన్ని సాధించి రా.స్వ. సంఘ వంటి ఆతులనీయ సంఘటిత సామర్థ్యాన్ని నిర్మించగలగడంలో వారికి ఊహాతీతమైన సఫలత లభించింది. ఈ స్థితిలో అహంకారం, బేపరవా వంటి అవగుణాలు వారి అంతఃకరణంలో ప్రవేశించడానికి అనుకూలత ఉంది–కాని వారి జీవనాన్ని చూచినప్పుడు ఈ అవగుణాలన్నిటికీ వారు అలిప్తంగా ఉన్నారని తెలుస్తుంది. సౌజన్యం, నిరభిమానత, అహంకారరాహిత్యం, స్నేహశీలత, మాటలో మార్దవం, ఎట్టి పరిస్థితిలోను క్షోభరహితంగా ఉండడం–వీటన్నిటి పరిపోషణ వారిలో మనకు కనపడుతుంది. వంశపరంపరగా ప్రాప్తించిన ఉగ్ర క్రోధ స్వభావం కూడ వారి ఉత్తర జీవనంలో మనకు కనపడదు. “స్వభావో దురతిక్రమః” అని అంటారు. కాని దానిపై కూడ వారు విజయాన్ని సంపాదించి, తనపై నియంత్రణను పొందారని అనుభవమవుతుంది. వారి ఈ స్వభావ పరివర్తన మనస్తత్వ శాస్త్రంలోని ఒక విలక్షణమైన చమత్కారం. ఇది ఎలా జరిగింది? వారు ఈ ఆలోచనాపూర్వకమైన పరివర్తనను ఎందుకు జరిపారు? ఇది అర్థం చేసుకోవడానికి యత్నిస్తే మనకు ఈ సమస్య పరిష్కారం కొంత సులభమవుతుంది.

స్వరాష్ట్ర స్వరూపం యొక్క నిశ్చితము, స్పష్టము అయిన సాక్షాత్కారాన్ని అనుభూతి పొంది మన రాష్ట్రం యొక్క అధోగతికి, క్షీణతకు, పరాభవానికి కారణాన్ని సత్యమార్గదర్శకమైన చరిత్ర ప్రకాశంలో వారు శోధించారు. “వ్యక్తులలో సామాజిక భావన యొక్క అభావం మాతృభూమి, ధర్మం, సంస్కృతి అవి యాంత్రికంగా స్మరించడం కాక త్యాగబుద్ధితో విదేశీ ఆఘాతాల నుండి దాని రక్షణకు ఉద్యమించడం యొక్క అభావం –సామాజిక, రాష్ట్రీయ కర్తవ్యాల పట్ల ఉదాసీనత పరస్పర సహకారానికి సంసిద్ధత లేకపోవడం, క్షుద్ర స్వార్థ లోలుపత ఇత్యాది అనేక అనేక అవగుణాలతో సమాజం, కర్మ, తొలిచివేయబడి అసంఘటితము బలహీనము అయింది. ఈ శక్తిహీనత కారణంగా దానికి పరాభవం, పారతంత్ర్యం, నికృష్ట అవస్థ ప్రాప్తించింది.” అనే సత్యాన్ని హృదయంగమం చేసుకుని వారు ప్రజల ముందు ప్రతిపాదించారు. దీనికి ఏకైక పరిష్కారం ప్రతివ్యక్తిలో సామాజిక, రాష్ట్రీయ జీవనం యొక్క సత్ సంస్కారాలను నిర్మించడం, ఒక సూత్రబద్ధమైన, అను శాసనాయుతమైన అంగాల వారీగా రూపొందించడం, అట్టి వ్యక్తులందరి స్నేహమయ వ్యవహారం ద్వారా, ఐకమత్యం ద్వారా, తన వ్యక్తిత్వాన్ని రాష్ట్రం యొక్క సమష్టిలో విలీనం చేసే గుణం ద్వారా దేశ వ్యాప్తము, అనుశాసితము, సంఘటితము ఆయిన సామర్థ్యాన్ని నిర్మించడం. ఈ నిష్కర్షకు వచ్చి, హిందూ సమాజాన్ని సుసంఘటితం చేయడమనే సర్వ శ్రేష్ఠ కర్తవ్యాన్ని వారు ప్రతిపాదించారు.

**దైనందిన శాఖ అనే విశిష్ట తంత్రం**

‘సంఘటన చేయడం’ అనేది సులభమైన పదమే. కానీ, దాన్ని ప్రత్యక్ష ఆచరణలోకి తేవడానికి శుద్ధ రాష్ట్రీయ సంస్కారాలను, రాష్ట్ర సమర్పిత జీవనం యొక్క సంస్కారాలను అంతఃకరణపై ముద్రించి, అవి



# 1930 సత్యాగ్రహంలో డాక్టర్‌జీ

డాక్టర్‌జీ యొక్క కుశల నాయకత్వపు మహత్వపూర్ణమైన కథనాన్ని ఒకసారి వారి నోటి నుంచే వినే సదవకాశం నాకు అకస్మాత్తుగా లభించింది. వారితో ఒకసారి కులాసాగా కబుర్లు చెపుతున్నాము. సంఘం యొక్క పూర్వ చరిత్ర గురించి మాట్లాడుతున్నాము. ఆ ప్రస్తావన వచ్చినప్పుడు గతించిన అనేక సంఘటనల చిత్రపటమే తమ కళ్లముందు మెదులుతూ ఉన్నదని అనేవారు డాక్టర్‌జీ.



"అప్పటిదాకా ఎన్నో విపత్తులు వచ్చాయి. ప్రతిసారీ ఈ విపత్తులను చాల భాగం నా మీదకే లాక్కున్నాను. దైవానుగ్రహం వల్ల సమయోచిత దృష్టితో హెచ్చరిక వహించాను. అందువల్ల సంఘం అన్ని విపత్తుల నుండి జయప్రదంగా బయటపడింది. మొండితనంతోనే ఎప్పుడూ పని జరుగదు. పెను తుపాను వచ్చినప్పుడు బుద్ధిశాలి తలవంచుతాడు. కాని సమయం వచ్చినప్పుడు మీద పడి పోరాడడానికి కూడా తాను సిద్ధంగా ఉండాలనే విషయాన్ని కార్యకర్త మరువకూడదు" అని అన్నారు డాక్టర్‌జీ. సంఘ స్వయంసేవకులు వేరే ఏ ఉద్యమంలోనూ పాల్గొనకూడదనేది సంఘ దృక్పథమే అయినా తాము 1930 సత్యాగ్రహంలో ఎందుకు పాల్గొన్నదీ, వారు సవిస్తరంగా చెప్పారు. సంఘాన్ని రక్షించడానికే డాక్టర్‌జీ దానిలో పాల్గొన్నారు. ఆ విశ్లేషణ విన్న తర్వాత ప్రతి కూలములైన సన్నివేశాలను సైతం కార్యరక్షణకు పోషణకు వినియోగింపజేసుకునే వారి అప్రతిమానమైన కుశలత అర్థమైంది.

– శ్రీ యాదవరావ్‌జీ

దృఢంగా ఉండేటట్లు, పరస్పరానుకూలత, స్నేహమయ స్వభావం యొక్క శాశ్వత ధర్మం అయ్యేటట్లు చేసే తంత్రాన్ని రూపొందించడం అవసరం. అట్టి ఆవశ్యకతలో నుండి రా. స్వ. సంఘ యొక్క దైనందిన శాఖ అనే విశిష్ట తంత్రాన్ని వారు నిర్మించారు. దానికి అంగభూతమైన వ్యవహారాన్ని ఏర్పరచడం, తన ఉదాహరణవల్ల అట్టి వ్యవహారానికి అనురూపంగా తన దురతిక్రమ స్వభావంలోని గుణాలను పరివర్తన చేసి, అశక్యాన్ని శక్యంచేసి చూపారు. సమర్పిత జీవనం యొక్క సామర్థ్యం ఎట్టి చమత్కారాన్ని చేయగలదో ఎవరు చెప్పగలరు. వారి సర్వస్వార్పణ కారణంగా వంశ పారంపర్యంగా వచ్చిన సంస్కారాలను కూడ పరిశుద్ధంచేసి, ఆవశ్యక గుణాల సంస్థాపన సంవర్ధనచేసే అతి మానవీయ శక్తి ప్రాప్తించింది.

ఈ అసామాన్య శక్తి యొక్క పరిపూర్ణ దర్శనాన్ని కలిగించే మరొక ప్రముఖాంశం పేర్కొనదగినది. డాక్టర్‌జీ జీవితంలో అసంఖ్యాకమైన రాజకీయ కార్యకలాపాలు మనకు కనిపిస్తాయి. నాడు అత్యాచారాలతో కూడిన ఆంగ్ల ప్రభుత్వం సహించ రానిదయింది. ఇంగ్లీషు వారిని వెళ్లగొట్టి, పూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడం ప్రముఖమైన జీవిత కర్తవ్యమని శ్రేష్ఠుడు, విచారశీలుడు అయిన ప్రతివ్యక్తికీ తోచింది. లోకమాన్యుని కాలంలో రాజకీయాలా? సమాజ సంస్కరణయా – ఏది ప్రముఖం అనే వివాదంలో లోకమాన్యుడు అసందిగ్ధంగా రాజకీయాలనే స్వీకరించారు. ఆదే ఆలోచనతో డాక్టర్‌జీ కూడా ఇలా అనేవారు : "పరతంత్ర రాష్ట్రానికి స్వాతంత్ర్యం కోసం పోరాడడం కన్న మరో రాజకీయాలు ఉండడం అసంభవం." కనుకనే ఎన్నికలు, కౌన్సిళ్లు – వీటిని ఉపేక్షించే వారాయన. ఇతర సామాజిక కార్యక్రమాలపట్ల స్వాతంత్ర్య సంగ్రామంలో ఉపయోగం దృష్ట్యానే వారు నాయకత్వం వహించేవారు.

**రాజకీయాలకు అలిప్తంగా సమాజ సంఘటన**

పరిస్థితుల ప్రభావం వల్ల రాజకీయాల పట్ల ధ్యానం వారికి ఉండేది. కాని రాష్ట్రం యొక్క ఉత్కర్షా పకర్షకు కారణ మీమాంస చేస్తూ చిరకాలీనమైన రాష్ట్రోద్ధరణకు స్పర్ధతో ఈర్ష్యతో నిండిన నాటి రాజకీయాలు ఉపయుక్తం కావనీ; పూర్తి జాగ్రత్త తీసుకోకపోతే అవి హాని కారకాలు కావచ్చనీ గ్రహించి, రాష్ట్రం యొక్క ఉజ్జ్వల భవిష్యత్తుకు పట్టు గొమ్మ జాగృతము, అనుకొని నిత్యము, సుసంఘటి తము అయిన దాని సామర్థ్యమేననే సత్యాన్ని హృదయంగమం చేసుకుని వారు పరిస్థితుల యొక్క ఆఘాతాన్ని, అపుడపుడు స్వకీయుల విమర్శలను చిరునవ్వుతో సహిస్తూ, ఆ సామర్థ్యాన్ని నిర్మించే తంత్రాన్ని జీవన సర్వస్వంతో రూపొందించారు. తన పూర్వజీవనంలోని సాయుధ విప్లవోద్యమం, కాంగ్రెసు, హిందూ మహాసభల తోడి సంబంధా న్నంతటినీ క్రమక్రమంగా వారు తగ్గించుకున్నారు. ఆయా రంగాలలోని రాష్ట్ర భక్తులలో అగ్రగణ్యులపట్ల, వారి కార్యంపట్ల ఆదరాన్ని ఉంచుతూ, వారిపట్ల అనాదర భావన క్షణమాత్రం కూడ మనస్సులో రానివ్వని దక్షతను వారు స్వయం సేవకులందరికీ అలవరచారు, కాని వాటికి అలిప్తంగా ఉండి సమాజ సంఘటన చేయడం సాధ్యమనే తన ఆదర్శాన్ని అందరి ముందు వారుంచారు.

బాల్య కాలంనుండి వివిధ రాజకీయ కార్యాలను నడుపుతూ విదేశీ పాలకుల పేరు చెప్పినంత మాత్రాన కృద్ధమయే తీవ్రభావావేశపరుడైన వ్యక్తికి రాజకీయ కార్యం నుండి బయటికి రావడం, మనస్సును దానినుండి తొలగించడం, తన బుద్ధిని, భావనలను తాను స్వీకరించిన కార్యానికి అనుకూలం చేయడం, ఎంత దుర్ఘటమయి ఉంటుందో, ఇంతటి కఠిన పరివర్తన తనలో తేవడానికి వారి వివేకశక్తి ఎంతటి మహత్తర సామర్థ్యం కలిగి ఉండి ఉంటుందో, తన నిష్కర్షపైన తదనురూపంగా స్వీకృతమైన కార్యంపైన కార్యపద్ధతిపైన ఎంతటి అవిచలమైన నిష్ఠ ఉండి ఉంటుందో కల్పన చేయడం కష్టం. ఇట్టి కల్పనాతీత శక్తి సంపన్నమైన వివేకం, కార్యైకనిష్ఠ వీరి పవిత్ర నిస్వార్థ రాష్ట్ర సమర్పిత జీవనంనుండి ప్రాప్తించడం సాధ్యం. ఇది వారి జీవనంలోని అతిభవ్యమైన, అనాకలనీయమైన చమత్కారం.

సామాన్యమైన బాహ్యస్వరూపంలో అసామాన్య మైన తేజం డాక్టర్‌జీ జీవనంలో కనపడుతుంది. తద్వారా మన మనస్సులలో ఆత్మవిశ్వాసం యొక్క బీజారోపణ జరుగుతుంది; "రాష్ట్ర సమర్పితత్వ సంస్కారాలను అంతఃకరణలో పొంది, వాటిని దృఢం చేసి, నా వికృతులను తొలగించుకొని స్వభావాన్ని పరిశుద్ధంచేసుకుని, రాష్ట్రం యొక్క చిరంజీవ వైభవాన్ని నిర్మించడం కోసం బాహ్య వాతావరణం యొక్క ఆకర్షణలను జయించి రాష్ట్రం యొక్క చిరకాలీన శక్తికి ఒక అంశగా యావజ్జీవం కృషి చేయడం ద్వారా నా జీవనం సఫలమవుతుంది" అనే సంకల్పం జనిస్తుంది.

డాక్టర్‌జీ జీవనం యొక్క స్ఫూర్తిప్రద సందేశమిది. ఈ సందేశం ఇంటింటికీ, వ్యక్తి వ్యక్తి అంతఃకరణకు వ్యాప్తం కావడం అత్యంతావశ్యకం. ★



# డాక్టర్‌జీ భావనలో సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాలు

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ

డాక్టర్ కేశవరావ్ బలీరామ్ హెడ్గెవార్ జన్మతః దేశభక్తులు. ఏదో నిరాశ వల్లనో లేనిచో ప్రతిక్రియగానో ఆయన జాతీయ కార్యరంగంలోకి ఉరకలేదు. అయితే వారు బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం ఏ విధంగానైనా సరే వారిని పడగొట్టాలని వాంఛించడం నిస్సందేహం.

“మన జన్మహక్కు” అని లోకమాన్య తిలక్‌చే వర్ణింపబడిన స్వరాజ్య సంపాదనకు సాధనాల విషయంలో డాక్టర్‌జీ మూఢ విశ్వాసాలేమీ పెట్టుకో లేదు. అందువల్ల వారు తమ కాలంలో జరిగిన అన్ని రకాల స్వరాజ్య సమరాలలోనూ పాల్గొన్నారు. ఆ లక్ష్యం కోసం పని చేసిన ప్రతివారితో సహకరించారు. అయితే మాతృదేశము దాస్యములో ఉన్నందువల్ల మాత్రమే కాదు, ఆయన ఉద్దేశంలో మాతృదేశ ప్రేమ అనేది మానవుని సహజ మనఃస్థితి. జాతీయత, దేశభక్తి అనేవి ఎవరో విశేషమైన గొప్పవారి లక్షణాలు మాత్రమే కాదు. సంఘము, సంస్కారము ఉన్న ప్రతి సామాన్యుని యొక్క లక్షణములవి. సాంఘిక భావన పోయి, కేవలం స్వార్థపరుడైపోయిన వ్యక్తి నిజానికి మానవలక్షణం కోల్పోయి గుంపుల్లో తిరిగే ఒక జంతువు వంటివాడని ఎవరో నిర్వచించారు. అందువల్ల డాక్టర్ హెడ్గెవార్ వ్యక్తుల పేర్ల ముందు “దేశభక్త” మొదలైన బిరుదాలు తగిలించడాన్ని ఆమోదించేవారు కాదు. ఎవరో కొందరి పేర్ల ముందు ఆ బిరుదాలు తగిలించబడ్డాయంటే మిగిలినవారిలో ఈ సామాన్య లక్షణాలు లోపించినట్లు; జనులలో ఈ సామాన్య లక్షణం లోపిస్తే నిజానికి వారొక జనతయే కాజాలరు. వ్యక్తిలో ప్రాథమికమైన ఈ క్షణం ప్రకటితం కావడానికి విదేశీ ఆక్రమణలు, పరిపాలనలు అక్కరలేదని డాక్టర్‌జీ అభిప్రాయం......

రాష్ట్రీయత స్వతస్సిద్ధమైనదనే ఈ భావన వల్లనే వారు హిందూత్వమును గురించి పక్కాణించారు. బ్రిటిష్ వారిని తరిమివేసేందుకు తాత్కాలిక అవసర సాధనాలుగా స్వీకరించబడిన సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాలు జాతీయ ఉద్యమానికి వంపునిచ్చి జాతీయత విషయంలో మన దృష్టినే మసక చేయడం జరిగింది.

సహాయ నిరాకరణ అనేది వ్యతిరేకాత్మకం అనేది కనిపిస్తూనే ఉంది. ‘బ్రిటిష్’ అనే ప్రతిదానిని వెలివేయాలి అని అది ప్రతిపాదించింది. అంతేగాని సహజ సిద్ధమైన జాతీయ ప్రవర్తన గురించి స్పష్టీకరించలేదు. ఇక ఖిలాఫత్ ఉద్యమం పూర్తిగా దేశాంతర విధేయతలకు సంబంధించిన వర్గతత్వ ఉద్యమం. అది ఇచటి ముస్లింలను ఈ దేశానికి కలిపేది కాదు. పైగా సాంప్రదాయము, అలవాటు వల్ల ఏర్పడే విధేయతలను కూడా కొద్దిగా దెబ్బ తీసే ధోరణిలో పడ్డది. దీనితో ఆ ఉద్యమ సమయంలో కొందరు ప్రముఖ ముస్లిములు భారతదేశాన్ని వదలి ఇస్లాం రాజ్యమని వారు భావిస్తున్న ఆఫ్ఘనిస్థాన్‌లో నివసించాలని ఆలోచించారు.

ఖిలాఫత్‌కు కాంగ్రెస్‌కు మధ్య అంగీకారమంటూ ఏదైనా ఉంటే అది కేవలం తాత్కాలిక అవసర వాదానికి మాత్రమే సంబంధించి ఉంది. బహుశా ఉభయులు రెండవవారిని ఉపయోగించుకునే వరకే పరిమితమై ఉన్నది. బ్రిటిష్ వారు ఖిలాఫత్ విషయంలో విశ్వాస ఘాతుకంగా ప్రవర్తించినందువల్ల 1857 ఉద్యమం తర్వాత మొదటిసారిగా బ్రిటిష్ వారంటే కోపం తెచ్చుకున్న ముస్లింలతో కలవడం అనేది బ్రిటిష్ వారిని తరిమివేయడానికి ఉపయోగిస్తుందని కాంగ్రెస్ భావించింది. అయితే కమల్ అటాటుర్కే స్వయంగా ఖిలాఫత్‌ను ముగించడంతో ముస్లింలకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మిగిలిందేమీ లేదు. ఈ మారిన పరిస్థితులను కాంగ్రెస్ గుర్తించి, మామూలుగా జాతీయ సాంప్రదాయాన్ని దృఢపరచి, పునరుద్ధరించడానికి యత్నించక, ఆ తాత్కాలిక మైత్రిలో ఏదో వాస్తవికతను కల్పించి, దానినే కొనసాగించడానికి యత్నించనారంభించింది. ఫలితంగా, తరతరాలుగా ఉన్న మన జాతీయ ప్రాతిపదికలను విడనాడి, ఎవరినీ ఉత్తేజితం చేయజాలని నూతనమైన వాటిని కనుక్కోవడానికి తాపత్రయపడడం జరిగింది. ఈ పరిస్థితులలోనే డాక్టర్ హెడ్గెవార్ అసందిగ్ధంగా హిందూరాష్ట్ర భావనను ప్రతిపాదించారు. ★



(‘ఒక్క అడుగు దూరాన మాత్రమే కనిపించే అందరాని వ్యక్తిత్వం’ శీర్షికతో వెలువరించిన వ్యాసమిది. ఆ వ్యాసంలోని కొన్ని భాగాలు)

**ఏ దేశంలో అయినా, రాజకీయ నాయకులు, వారి పదవీకాలం, వారి ప్రమాణ స్వీకారాలు, అధికారం, ఆర్భాటం.. తెరమీద కనిపించే వ్యవహారం. ఒక దేశ లక్ష్యసాధనకు అవసరమైనది, పాలన. కానీ దాని పాత్ర తెర వెనుకకే పరిమితం. అలాంటి పరిపాలనలో విస్తృత అనుభవం కలిగి, పాలనాదక్షుడిగా ప్రతిష్ట పొందిన మీరు పరిపాలన అన్న ఆ అంశాన్ని ఎలా నిర్వచిస్తారు? ఆ పరిణామం ఏమిటి?**

ఒక్కొక్క దేశానికి వాళ్ల చారిత్రక పరిస్థితులు, వారసత్వం వంటి అంశాలకు అనుగుణంగా పరిపాలనా విధానం అభివృద్ధి అవుతుంది. మనది బ్రిటిష్ పాలనా వారసత్వం. వాళ్లు మనకు కొన్ని వ్యవస్థలను ఇచ్చిపోయారు. వాటిలో ప్రధానమైనవి రెండు. ఒకటి పటిష్టమైన, బలీయమైన సివిల్ సర్వీసెస్. రెండు పోలీసు సర్వీస్. రెండింటికి ఒక నియామక విధానం–అది కూడా న్యాయబద్ధమైన విధానం– ఉంది. వీటిలో ముఖ్యమైనది నియామక పద్ధతే కూడా. పాలన అంటే వాటికి అనుగుణంగా ఏర్పాటైన వ్యవస్థ. సర్దార్ పటేల్‌గారు అన్నట్లు నిజంగా ఇదొక ఉక్కుచట్రం. ఆ ఉక్కుచట్రంతోనే బ్రిటిష్‌వారు రెండువందల ఏళ్లు పాలించారు. కాగా, పాలనను ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకున్న తరువాత శతాబ్దకాలం వరకు వాళ్ల పాలనకు మూలస్తంభం ఈ సివిల్ సర్వీస్ వ్యవస్థే. ఆ రెండు వ్యవస్థలు బాగా పనిచేశాయి.

**పరిపాలన-అడ్మినిస్ట్రేషన్- అంటున్నాం. దాని మౌలిక లక్షణాలు ఏవి?**

పరిపాలన ప్రథమ కర్తవ్యం శాంతి భద్రతలు. పరిపాలన ఉన్నది ప్రధానంగా ఆ బాధ్యతను నిర్వర్తించడానికే. అది ఎప్పటికీ మరిచిపోవద్దు. ఆపైన అదనపు రెవెన్యూ వసూళ్లు సహా ఎన్నైనా చేయవచ్చు. ప్రభుత్వం నడవాలంటే రెవెన్యూ కావాలి. కానీ రెవెన్యూ వసూళ్లలో కూడా రాను రాను వీళ్ల పాత్ర తగ్గిపోతోంది. అది ప్రధాన ఆదాయ వనరు కూడా కాదు. దాని నుంచి ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ విడిపోయాయి. ఇండిపెండెన్స్ వచ్చిన తర్వాత ఈ సంక్షేమ రాజ్యంలో పరిపాలన పరిధి బాగా పెరిగింది. కామన్ మ్యాన్‌కు అనుకూలంగా ఉండే వివిధ పథకాలు అమలు చేయడం, ఫలితాలు సామాన్య మానవునికి ఉపయోగపడే విధంగా చూడడం అందులో భాగం. అది పెద్ద అజెండాగా తయారయింది. ఇది ప్రజాస్వామ్యం నుంచి వచ్చింది. ప్రజాస్వామ్యం, ఓటింగ్, సామాన్య మానవులకు చోటు పెరగడంతో సంక్షేమ పథకాలు ప్రధాన అభివృద్ధి అజెండా కిందకి వచ్చాయి.

**బ్రిటిష్ లేదా ఇస్లాం పాలన రావడానికి ముందు మనదైన ప్రాచీన పరిపాలన అయితే ఉంది. దాని ఛాయలు ఈ వ్యవస్థ మీద ఏమీ లేవా? ఇంకా చెప్పాలంటే, బానిస రాజులు ఉన్నారు, 1526 వరకు పరిపాలించినవారు. వాళ్లు ప్రవేశపెట్టిన రెవెన్యూ విధానాన్ని మొగల్ పాలకుడు అక్బర్ కాలంలో తోడర్‌మల్ అమలు చేశాడు కదా!**

ఆ పాలనా విధానం, ఈ పాలనా విధానం పూర్తిగా వేరు. ఆనాటి పాలనా విధానంలో రాజు, దండ నాయకులు, గణకులు తదితరులు ఉండేవారు. రాజుకు అనుగుణంగా ఉండేటటువంటి పాలకులు, దండనాయకులు రాజ్యం చేశారు. మంత్రి పాలనా వ్యవస్థలో ముఖ్యుడు. మొగల్ కాలంలో అదే పద్ధతి. ఈ ప్రాచీన విధానం నిలిచిపోయి కొత్త విధానం వచ్చింది. తటస్థ సివిల్ సర్వీసెస్ కాన్సెప్ట్ వచ్చింది బ్రిటిష్‌వారి కాలంలోనే. ఒకటి చెప్పవచ్చు. మొగలులు అంతకుముందున్న రెవెన్యూ విధానం మీద బాగా ఆధారపడ్డారు. బ్రిటిష్‌వాడు అదే చేశాడు. కానీ దాన్ని బాగా మెరుగు పరిచాడు. మెరుగు పరిచి ఎక్కువ రెవెన్యూ ఇచ్చే విధంగా వ్యవస్థీకరించాడు. అప్పటికి అధునాతనమైన పరికరాలు వచ్చాయి. ఇంతకుముందు లేనివి. ఆ భూమి కొలతలు, సెటిల్‌మెంట్, క్వాలిటీ అసెస్‌మెంట్ ఇవన్నీ వచ్చాయి.

**ఆధునిక పాలనానుభవం భారతీయులకు ఎలా దక్కింది? తొలి అడుగు ఏది?**

మొదటి నుంచి పాలనలో తెల్లవారిదే ఆధిపత్యం. మనవారు కొద్ది కొద్దిగా రావడం మొదలుపెట్టారు. సర్దార్ పటేల్‌గారు ఇదే పద్ధతి కొనసాగిస్తే బాగుంటుందని ఆలోచించి దీన్నే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌గా మార్చి తీసుకొచ్చారు. మన సివిల్ సర్వీసెస్‌కు సంబంధించి కొంత మేలు, కొంత చేటు కూడా ఉన్నాయి. ప్రధానమైన మేలు ఏది– వీళ్లు వివిధ స్థాయిల్లో పనిచేస్తారు. జిల్లా కన్నా కింది స్థాయిలో, జిల్లా స్థాయిలో తమ పాలన మొదలెడుతారు. ఆపై రాష్ట్రస్థాయి, కేంద్రస్థాయి. కాబట్టి వివిధ స్థాయిలలో మంచి అనుభవం గడిస్తారు.

**బ్రిటిష్ ఇండియాలో ఇండియన్ సివిల్ సర్వీసెస్ అనేదే స్వతంత్ర భారతంలో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌గా మారింది. వీటి మధ్య వ్యత్యాసం, వాటిలోని లాభనష్టాలు ఏమిటి?**

ఆరోజు ఐసిఎస్‌కుగానీ ఈరోజు ఐఏఎస్‌కుగానీ ఉన్న పెద్ద ఆస్తి వైవిధ్య భరితమైన, అనేక కోణాలు ఉన్న అద్భుత అనుభవం. అటు అభివృద్ధి, ఇటు శాంతిభద్రతల సాధనలో అనుభవం. రాజకీయ నాయకులతో క్షేత్రస్థాయిలో మెలగటం. ఇవన్నీ అనుభవాన్ని సుసంపన్నం చేసే అంశాలు. వ్యక్తిగా సేవ చేయడం, వృత్తిపరంగా పాటు పడడం. అది చాలా ముఖ్య పాత్రను పోషిస్తుంది.

**భారతదేశానికి జాతీయ సమగ్రత అనే భావనను స్వరాజ్య సమరం తీసుకువచ్చింది. అందుకు బీజం వేసింది. స్వతంత్ర భారతదేశంలో పరిపాలన ఆ సమగ్రతను పరిరక్షించడంలో ఎలాంటి పాత్రను నిర్వహించింది?**

పైన చెప్పిన అంశం జాతీయ సమగ్రత

**'జాతీయ సమగ్రతను పాలన నిలబెట్టగలదు!'**

విషయంలో తోడ్పడే అవకాశం ఉంటుంది. అయితే జాతీయ సమగ్రతలో పరిపాలన పాత్రను ఇతమిత్థంగా చెప్పడం, నిర్వచించడం సాధ్యం కాకపోవచ్చు. ఆ అంశం అంత స్పష్టంగా లేదు. ఉండదు కూడా. కానీ స్వరాజ్య సమరంలో వచ్చిన జాతీయ సమగ్రత చెదిరిపోకుండా నిలపడంలో మాత్రం పరిపాలన పాత్ర కనిపిస్తుంది. వివిధ రాష్ట్రాల నుండి అధికారులు వస్తారు. వేర్వేరు రాష్ట్రాలకు చెందిన అనుభవం, అది కూడా సంపద్వంతమైన అనుభవం, దాని ఫలితం దేశం నలుమూలలా ప్రతిబింబించే అవకాశం చాలా ఉంది. నిజంగా ఇదొక పెద్ద ప్లస్

స్వరాజ్య సమరం తెచ్చిన జాతీయ సమగ్రతను స్వతంత్ర భారతంలో నిలబెట్టడంలో పాలనా యంత్రాంగం పాత్ర ఉన్నదా? ఉంటే ఎంత? ఈ అంశం కీలకమైనది. ఆ అంశాలే చెప్పారు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐవైఆర్ కృష్ణారావు. సమగ్రతను కొత్తగా ఏమీ తీసుకురాలేకపోయినా దానికి చేటు చేయలేదని, స్వతంత్ర భారతదేశంలో పరిపాలన పాత్ర అంతవరకేనని కూడా చెప్పారు. పాలనలో పారదర్శకత, పాలన నిర్వహణలో సరళత్వమే ధ్యేయంగా దాదాపు మూడున్నర దశాబ్దాలు సేవలు అందించిన అధికారి కృష్ణారావు. 1979 ఐఏఎస్ బ్యాచ్‌కు చెంది, ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో పనిచేసిన కృష్ణారావు కృష్ణ, నెల్లూరు, కడప, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో వివిధ హోదాలలో పనిచేసి, ఆంధ్రప్రదేశ్ తొలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రధాన కార్యనిర్వహణాధికారిగా పనిచేశారు. కాలమిస్ట్‌గా, ‘నవ్యాంధ్ర మై జర్నీ’ పుస్తక రచయితగా, ఇంకా అనేక అభిరుచులు కలిగిన విశిష్ట వ్యక్తి ఆయన. విశ్రాంత జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటున్న వ్యక్తి. సేంద్రీయ వ్యవసాయం ఆయన అభిరుచి. ఆయన మాటలలో అయితే ఆంధ్రప్రదేశ్ బీజేపీలో ‘పార్ట్‌టైమ్ పొలిటీషియన్’. నిష్కర్షగా మాట్లాడడం ఆయన ప్రత్యేకతలలో ఒకటి. ఈ ఆగస్ట్ 15 సందర్భంగా కృష్ణారావుతో జాగృతి జరిపిన ముఖాముఖి.



పాయింట్. సివిల్ సర్వీసెస్ అలాంటి లక్షణం ఉన్న వ్యవస్థ అనే చెప్పాలి. రెండవది అమెరికా పద్ధతి. హైర్ అండ్ ఫైర్ విధానం. అధ్యక్షుడితో పాటు వస్తారు, వెళ్లిపోతారు. మన సివిల్ సర్వీసెస్ అట్లా కాదు. ఎన్నికైన వారంతా జీవితకాలం అందులోనే ఉంటారు. ఎవరు అధికారంలోకి వచ్చినా, ఆపై విపక్షమైనా, వీళ్లు వచ్చినా, వాళ్లు వచ్చినా వారైతే ఉంటారు. మళ్లీ దీని వల్ల కూడా లాభనష్టాలు రెండూ ఉన్నాయి. చిరకాలం కొనసాగగలగడం లాభం. బాధ్యతాయుతంగా ఉంటారు. ఇది జీవితకాల సేవ. అందుచేత ఎప్పుడైనాగానీ కొన్ని అంశాల మీద తీసుకున్న నిర్ణయాలు తరువాత ప్రశ్నార్థకం కాగలవు. అందుకే ఆ జాగ్రత్త. ఇక నష్టం. ఇది రెండు రకాలు.

ఒకటి: రాను రాను పాలన బాగా సాంకేతికతను సంతరించుకుంటున్నది. అలాగే వృత్తి నైపుణ్యాన్ని చూపిస్తున్నది. కొన్ని కొన్ని శాఖలలో డొమైన్ (ఒక అధికారి పరిధిలోని ప్రాంతం)కు సంబంధించిన పరిజ్ఞానం చాలా ముఖ్యం. వాణిజ్య, ఆర్థిక అంశాల నిర్వహణలలో విస్తారమైన పరిజ్ఞానం అవసరం. ఇదంతా నిజమే. కానీ దీనిని ఐ.ఏ.ఎస్. వారు ఎంతవరకు సాధించగలరు? ఇది ప్రశ్న. ఎందుకంటే వీళ్ల మొత్తం 37 ఏళ్ల సర్వీస్‌లో 15 ఏళ్లు జిల్లాలోను, రాష్ట్రంలోను పనిచేస్తారు. అంటే 15 ఏళ్లు డొమైన్‌లో సాధించిన అనుభవానికి దూరమవుతారు. ఇంతలో ఆ డొమైన్ ఎంతో మారుతుంది. హఠాత్తుగా వీళ్లు అక్కడికి పోతే ఇమడగలరా? అయితే దీనికి భారత ప్రభుత్వంలో ఒక పద్ధతి ఉన్నది. ఒకచోట నియమిస్తే ఐదేళ్ల దాకా స్థానచలనం ఉండదు. కనుక డొమైన్‌కు చెందిన అనుభవం వస్తుంది. రాష్ట్రంలో అలా ఉండడం లేదు. పోస్టింగులు ముఖ్యమంత్రి ఇష్టాయిష్టాల మీద జరుగుతాయి. మూడు నెలలు, నాలుగు, ఆరు నెలల్లో ఎప్పుడైనా స్థానచలనం రావచ్చు. కాబట్టి వృత్తి నైపుణ్యం అభివృద్ధి కావటానికి రాష్ట్రాల్లో కష్టమవుతున్నది. ఈ సర్వీసెస్‌లో అదో పెద్ద ప్రతిబంధకమని చెప్పుకోవచ్చు.

రెండు: మితిమీరిన రాజకీయ జోక్యం. యాభయ్యవ దశకంలో పనిచేసిన వారు 60ల్లో అబ్బా.. మా కాలమంటారు. 60ల్లో వారు 70ల గురించి అలాగే అంటారు. మేమొచ్చేసరికి, ఇప్పటి వాళ్లతో పోల్చుకుంటే పరిస్థితి ఇంకా క్షీణించింది.

ఇంకొన్ని వాస్తవాలు కూడా చెప్పుకోవాలి. ఇది సివిల్ సర్వీసెస్ పరిధికి బయటది. సివిల్ సర్వీసెస్‌ను జాతీయ సమగ్రత మీద ఫోకస్ పెడదామనే ప్రవేశ పెట్టారు. కానీ, దానివలన మాత్రమే సమగ్రత వచ్చిందని అనుకోను. ఎప్పటికైనా జాతీయ సమగ్రత పటిష్టం కావాలంటే ప్రజలలో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావాలి. ఇది ఒక జాతి, మనమంతా ఒకటి అనేటటువంటి భావన ప్రజల్లోకి తీసుకుపోవటానికి కృషి చేయాలి. రెండవది భారతదేశం లాంటి దేశంలో ఈ మొత్తం అజెండాను అమలు చేయడం ముఖ్యమైనది, మనసులో పెట్టుకోవల్సింది డైవర్సిటీ. ఇది పిడుక్కీ బియ్యానికీ ఒకే మంత్రం అన్న చందంగా ఉండకూడదు. అలా చేస్తే జాతీయ సమగ్రత ఆలోచన విఫలమవుతుంది. భారత్‌లో జాతీయ సమైక్యతను గురించి ఎవరు మాట్లాడినా ఒకే ఒక సిద్ధాంతం– భిన్నత్వంలో ఏకత్వం. ఆ విభిన్నతలోని ఏకత్వాన్ని గుర్తిస్తూ అదే పునాదిగా వివిధ ప్రాంతాలను, వివిధ జాతులను, వివిధ భాషా ప్రయోజనాలను సమన్వయం చేసుకుంటూ ఒక నమూనా తయారుచేసుకోవాలి. ఆ మోడల్ వైవిధ్యానికి పెద్ద పీట వేసేదిగా ఉండాలి. ఒకటే మతం, అనిగానీ,

ఒకే భాష అనే కోణం నుంచి పోతే విఫలమవుతుంది.

**ఇది ప్రజాస్వామ్యం. పార్టీలు మారతాయి. ప్రభుత్వాలు మారతాయి. ఈ అనివార్య పరిణామాల నడుమ సివిల్ సర్వెంట్లు ఎలా నెట్టుకు వస్తారు?**

ఇన్నాళ్లు ఈ సర్వీసెస్‌ని నిలబెట్టి ఉంచింది ఏదీ అంటే తాటస్థ్యం. సివిల్ సర్వెంట్‌ల తటస్థ వైఖరి. ఆ వైఖరే లేకపోతే సర్వీసెస్ ఔచిత్యం ఏమిటి? అది ఎందుకు అన్న ప్రశ్న వస్తుంది కదా! ఇపుడు తటస్థంగా ఉండకుండా ఈ రోజు వచ్చిన పార్టీ నాయకులు చెప్పింది చేసి, రేపు ఇంకొకరు వచ్చిన పుడు అతడు చెప్పింది చేస్తే? ఇపుడు అమెరికాలో జరుగుతున్నదదే. అంతదానికి ఈ వ్యవస్థ ఎందుకు? మనం కూడా అదే విధానం తెచ్చుకోవచ్చు కదా– హైర్ అండ్ ఫైర్. ఇంకొకటి చెప్పాలి. వృత్తిపరమైన సామర్థ్యం కూడా తగ్గింది. డొమైన్ పరిజ్ఞానం వీళ్లకు లేకుండా పోతుంది. అందుకని లేటర్ ఎంట్రీ ప్రిన్స్‌పుల్ ఐచ్ఛిక అంశాన్ని బట్టి క్షేత్రాన్ని ఎంచుకోవడం వచ్చింది అంటే ఆ డొమైన్ పరిజ్ఞానం ఉన్నవాడు వస్తాడు. ఫైనాన్స్ క్షుణ్ణంగా చదివినవాడు ఆ విభాగంలోకి, కామర్స్ పరిజ్ఞానం బాగా ఉన్నవాడు ఆ వైపు వెళతారు. ఇప్పుడు అలాంటి నైపుణ్యం ఉన్నవాళ్లు కనిపించడానికి కారణం లేటర్ ఎంట్రీ ప్రిన్సిపుల్. ఒకటి మాత్రం చెప్పాలి. ప్రస్తుత పరిస్థితులలో ఐ.ఏ.ఎస్ ప్రాసంగికతపై కొంత చర్చ జరగాలి. చర్చ జరిగి ఏఏ శాఖలకు ఈ వ్యవస్థను పరిమితం చేయవచ్చు? ఏ శాఖలలో లేటర్ ఎంట్రీకి అవకాశం ఇవ్వాలి అనే అంశాల మీద స్పష్టత రావాలి. ఇలాంటి చర్చ మొదలైంది. కానీ మరింత చర్చ అవసరం.

**బ్రిటిష్ పాలన కారణంగా అనుకోవచ్చునా?**

అలా అనను. సెక్యులరిజాన్ని నిర్వచించే విధానం కూడా ఈ పరిణామానికి కారణమైంది. సెక్యులరిజం అంటే అన్ని మతాలకు సంబంధించిన మంచిని బోధించటం అనే కోణం తీసుకొనుంటే బాగుండేది. సెక్యులరిజం అంటే పూర్తిగా మత తాటస్థ్యం అనటంతో మంచిని గురించి మాట్లాడటం, చెప్పటం ఒక అజెండా కింద ఉండనక్కరలేదు. ఇది మారాల్సిన అవసరమైతే ఉంది.

**చాలాచోట్ల రాజకీయ నాయకుల మీద చాలా ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల పాలనాధికారుల మీద కూడా ఉన్నాయి. నిజానికి చట్ట నిర్మాతలకీ, పరిపాలకులకీ ఇప్పుడు అంతా అనుకుంటున్న ఆ దూరం పెరిగిందా?**

ఆ దూరం పెరిగిందా? దగ్గరయినారా? ఆలోచించాలి. నేనది ఒప్పుకోను. ఎందుచేతనంటే రాజకీయ నాయకుడే అవినీతిపరుడు, మిగతా వారంతా నిజాయితీపరులు అనే భరోసా ఏమీలేదు. అలాంటిదే ఉంటే ఎప్పుడైనా ఓ కాలంలో ఉండేదేమో! ఇప్పుడు పోయింది. అవినీతిలో వీళ్లూ వాళ్లూ కూడా తక్కువ కాదు. అలాగే అందరూ రాజకీయాలు చేస్తున్నారు. నిజానికి వారి మధ్య దూరం పెరగలేదు. వాళ్లు చాలా దగ్గరయినారు. ఇటువంటి అజెండాలో సహ కుట్రదారులే కూడా.

**అయితే ఈ సంక్షోభాలన్నీ ఆ ఇద్దరు అలా దగ్గరయిపోవడం వల్లనే అనుకోవచ్చునా?**

మొదట చెప్పవలసినది ఇవాళ చాలామంది రాజకీయ నాయకుల్లో దార్శనికులు లేరు. స్వాతంత్ర్యం వచ్చిన తొలితరం నేతలలో అందరూ దార్శనికులే. వాళ్లందరూ ఒక ఉద్యమం నుంచి వచ్చారు. జాతీయోద్యమంలో పాల్గొని ప్రజానాయకులయ్యారు. కనుక వారికి నిజమైన దార్శనికత ఉన్నది. ఈ రోజు ఆ దార్శనికత చాలావరకు లోపించింది. అలా అని అందరిని అనలేం. దానికి ప్రజల్ని కూడా తప్పుపట్టాలా అంటే, పట్టాలి. తరువాత అధికారులు. వారిలో రెండు రకాలు. అలాంటి నేతలతో కలసిపోయి వాళ్ల అజెండాను కూడా స్వంతం చేసుకోవటానికి కూడా చాలామంది సిద్ధం. ఇది పరస్పరం సౌకర్యంగా ఉంటోంది. అయితే ఎవడైనా గట్టిగా నిలబడితే వాణ్ణి పక్కన పెడతారు. ఇది మంచిది కాదు. కానీ నిజం.

**అసమానతలు వాస్తవం. వ్యక్తుల మధ్య, ప్రాంతాల మధ్య అసమానతలు. దీనికి పాలనా యంత్రాంగాన్ని ఎంతవరకు తప్పుపట్టవచ్చు. రాజకీయ నాయకుల పాత్ర ఎంతవరకు?**

ఒకటి– ప్రాంతాల మధ్య అసమానతలకి చాలా కారణాలు ఉంటాయి. అందుకు ఏ ఒక్కటో చూపలేం. సాంస్కృతిక వైరుధ్యాలు ఉన్నాయి. చారిత్రక ప్రాధాన్యం ఉన్న వైరుధ్యాలూ ఉన్నాయి. వారసత్వానికి సంబంధించినవీ ఉన్నాయి. ఆర్థిక అసమానతలు అని ఎందుకు అనడం లేదంటే ఇపుడు యూపీ, బిహార్‌లకి ఆర్థికపరంగా ఏం తక్కువ? ఎన్నో వనరులు ఉన్నాయి. అద్భుతమైన భూసంపద, పుష్కలంగా నీళ్లు, వాణిజ్య కార్యకలాపాలు చేయగలిగిన ప్రజలు. అంటే, అక్కడ సమస్య ఆర్థికం కాదు. సాంస్కృతికం, వారసత్వానికి సంబంధించినవి. అలాగే ప్రాంతాల వారీ సమస్యలు, విద్య, చైతన్యం.. ఇవన్నీ చాలా ముఖ్యం. వీటి వల్ల ప్రాంతాల మధ్య అసమానతలు వస్తున్నాయి. ఈ అసమానతలు తగ్గించే విధంగా ప్రభుత్వానికి వచ్చే నిధులను కేటాయించడమే ఆర్థికసంఘం బాధ్యత. ఫైనాన్స్ కమిషన్ చేసే కేటాయింపులలో ఎక్కువ భాగం ఈ రాష్ట్రాలకు ఇస్తున్నారు. అయినా అసమానతలు తగ్గడం లేదు. నిధులు ఎక్కువ ఇచ్చినా అభివృద్ధి జరగటంలేదు. నాయకత్వానికి సంబంధించిన అంశాలూ ఉన్నట్టున్నాయి. నాయకులు సరైనవారైతే ఆ రాష్ట్రాలు బాగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇది ప్రాంతాల మధ్య అసమానతల గురించి.

ఇక వ్యక్తుల మధ్య అసమానతలు. దానికి రెండు మూడు కారణాలున్నాయి. ఒకటి వంశ పారంపర్యమైనవి. తాత, తండ్రి సంపాదిస్తే నీకు వచ్చేస్తుంది. దీనితో గ్యాప్ పెరిగిపోతుంది. సంపాదించేవాడికి సంపాదించనివాడికి గ్యాప్ పెరుగుతుంది. రెండోది అవకాశాల అందుబాటు. విద్యావకాశాలు. ఇవన్నీ ప్రాధాన్యం వహిస్తాయి. కానీ ప్రజాస్వామ్యంలో మంచి లక్షణమేమిటంటే సాధారణ ప్రజలను నిర్లక్ష్యం చేయలేం. అందుకే సంక్షేమ పథకాలు భారీ ఎత్తున వస్తున్నాయి. అవి కొంత అసమానతలు తగ్గించే అవకాశం ఉంది. నిజానికి అసమానతలు ఏ అభివృద్ధి క్రమంలో అయినా కనిపించేవే. దానిని ఆర్థిక పరిభాషలో చెబుతాను. ఒకటి లేబరు–శ్రమ. రెండోది మూలధనం, మూడోది ఎంటర్‌ప్రైజ్. నాలుగోది ఏదైనా ఒక అసెట్ ఉంటే ఇచ్చేటటువంటి రెంట్. వీటికి పేమెంట్స్ కింద ఏమేమి పోతాయి? ఒకటి వేతనాలు. ఇంకొకటి వ్యవస్థాపకుడికి వస్తుంది. మూడోది ఏదైనా అసెట్ అయితే రెంట్ వస్తుంది. క్యాపిటల్ ఇంటరెస్ట్ వస్తుంది. మాములువాళ్లకి ఏముంటాయి? వేతనాలు ఉంటాయి. వాడు ఎంత శ్రమ జేసినా, క్యాపిటల్ ఉండదు, ఎంటర్‌ప్రైజ్ లేదు, ఆస్తి లేదు. ఇంట్రస్ట్ రావడానికి లాభం, రెంట్ వచ్చే అవకాశా లేవు. ఉన్నతవర్గంలో ఉన్నవాడికి నాలుగూ ఉంటాయి. కనుక వృద్ధి ప్రక్రియ పురోగమించే కొద్దీ ఈ అంతరం పెరుగుతూనే ఉంటుంది. అది మౌలికమైనది. ఇప్పుడు అరిచే ప్రతివాడు అర్థం చేసుకోవాల్సిన ప్రాథమికాంశం ఇదే. ఎక్కువ అసమానతలను గురించి మాట్లాడద్దు. ఈ వేతనాలు వచ్చేవాడికి కనీస జీవన ప్రమాణాలు ఎట్లా ఇద్దామనే దానిమీద మాట్లాడదాం.

**ఈ కోణం నుంచి ఆలోచించినవారు ఎవరైనా ఉన్నారా?**

పండిట్ దీన్‌దయాళ్ ఇంటిగ్రల్ హ్యూమనిజం కాన్సెప్ట్ ఒక తడవ చదివితే ఎంత ముందుచూపుతో రాశాడా అనిపిస్తుంది. సాధారణ ఆరోగ్య బీమా గురించి ఆయన 1960లోనే మాట్లాడారు. సమగ్ర ఆరోగ్య విధానం, సమగ్ర విద్యావిధానానికి కావలసిన ఏర్పాటు చేయడం, మద్దతు ఇవ్వటం గురించి ఆయన చెప్పారు. విద్య, వైద్యం రెండూ ముఖ్యమైనవే. తరువాత వృద్ధాప్య బీమా. ఈ మూడు స్వీకరించి

కనీస జీవన ప్రమాణాలు కల్పించగలిగిన తరువాతే అసమానత తగ్గుతుంది.

**మీరు 1979లో ఈ సర్వీసెస్‌లోకి వచ్చి ఉండచ్చు. కానీ ఈ వ్యవస్థకు సంబంధించిన అంతకు ముందటి చరిత్ర మీకు అవగాహన కూడా ఉంటుంది. భారతదేశం ఒక సంక్షోభంలోకి ప్రవేశిస్తున్న సమయం 1979. అప్పుడు మీరు ఈ సర్వీసెస్‌లో ప్రవేశించారు. దానికి ముందు సంగతి వేరే. తరువాత కాలం వేరే. ఈ క్రమంలో పరిపాలనా అనే దానిని పద్ధతిగా అమలు చేయడానికి, గౌరవించడానికి ప్రయత్నించిన సమయాలేవి?**

పరిపాలనను పూర్తిగా అర్థం చేసుకోవడానికీ, సక్రమంగా అమలు చేయడానికీ ప్రతివాడూ ప్రయత్నిస్తుంటాడు. కానీ అందులో ఎవరు విజయం సాధించారన్నది ముఖ్యం. కానీ, విజయమనేది మన ఉద్దేశం మీద ఆధారపడి ఉంటుంది. ఆ ప్రయత్నం ఎవరూ చెయ్యరు అనేదేం లేదు. దానికన్నా ముఖ్యమైనవి సైద్ధాంతిక స్పష్టత, వ్యవహార జ్ఞానం. ఈ రెండూ ఉంటే వాళ్ల విజయం సాధించే అవకాశం ఉంది. ఈ ధోరణిని మూడు విధాలుగా విభజించవచ్చు. నెహ్రూ పాలన, ఇందిరాగాంధీ పాలన, ఆపై సంకీర్ణ పాలన, తరువాత మోదీ పాలన. దీన్ని మూడు రకాలుగా వివరిద్దాం. నెహ్రూగారి పాలనా సమయంలో ఆయన చిత్తశుద్ధిని, ఉద్దేశాలని ప్రశ్నించవలసిన అవసరం లేదు. కానీ స్థూలంగా ఆయన తీసుకున్న, ఆయన విశ్వసించిన సోషలిస్ట్ నమూనా లోపభూయిష్ట నమూనా. అది తెలియటానికి 20, 30 ఏళ్లు పట్టింది. ఆరోజు సోషలిస్ట్ నమూనాదే రాజ్యం. కానీ అది విఫలమైంది. సోవియెట్ రష్యా కూలిపోయే దాకా ఈ విషయం ఎవరికీ అర్థం కాలేదు. ఆయన ఉద్దేశం బాగున్నా, నిజాయితీ ఉన్నా, నమూనా విఫలం కావడం వలన ఆ కాలం బాగా నష్టపోయింది. తరువాత ఇందిర పాలనా సమయానికి వస్తే, అది స్వతంత్ర భారత దేశంలో కీలకమైన కాలం. ఆమె చిత్తశుద్ధిని కూడా శంకించాల్సిన అవసరం లేదు. నిబద్ధత ఉన్న జాతీయ నాయకులలో ఆమె ఒకరు. కానీ తండ్రి ప్రవేశపెట్టిన నమూనానే కొనసాగించారామె. కానీ ఆ వ్యవస్థకు ఇంకాస్త అవినీతిని అద్దారు. ఆమె కాలంలో అవినీతి ఎక్కువైంది. దాంతో సంక్షేమం పట్ల దృష్టి పెట్టి, చాలా గొప్ప నిర్ణయాలు తీసుకుంది. ఒకటి బ్యాంకులు జాతీయకరణ. ఇది మంచి నిర్ణయమని నేననుకుంటున్నాను. కానీ మొత్తంగా ఆర్థిక వ్యవస్థ పెరగలేదు. ఎందుకంటే అదే లోపభూయిష్ట వ్యవస్థ కొనసాగింది.

**వారి పాలనకీ, మారిన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులలో పదవులు చేపట్టిన అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీల పాలనలకీ స్థూలంగా ఏమిటి తేడా?**

ఇందిరాగాంధీ తరువాత వాజ్‌పేయి, మోదీగారు వచ్చేంతవరకు అదొక సంక్షోభాల నేపథ్యం. వాజపేయి గారి కూటమిలోని మిత్రులకు స్వప్రయోజనాలు ఎక్కువ. అలాగే ప్రాంతీయ పరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వీటితోనే కూటమిగా దేశాన్ని దిశలేకుండా నడిపించిన కాలం. ఆ సమయంలోనే కశ్మీర్ సమస్య ప్రబలింది. మనం అంతర్గతంగా తన్నుకుంటున్నాం. అవతలివాడు వచ్చి వేయిగాయాలతో మీ భూమిని రక్తసిక్తం చేస్తానన్నాడు. వాజ్‌పేయి గారి పాలన సమయం నుంచి ఒక ఫోకస్ వచ్చింది. అది దేశాభివృద్ధి. నేడు మోదీ గారి పాలనలో ఫోకస్ అంతా వ్యవహార జ్ఞానంతో కూడిన దేశాభివృద్ధి. వ్యవహార జ్ఞానానికి ప్రాధాన్యం ఇచ్చే అవకాశం వాజ్‌పేయికి రాలేదు. ఇక్కడకి ప్రధానంగా గుర్తించాల్సిందని విదేశీ సిద్ధాంతాల రాద్ధాంతం లేదు. దేశం ఏంటి, దేశానికి ఏమి కావాలి, ఏం చేయాలి? అంతే, అదొక్కటే. ఆ అజెండా నడిపించిననాడు మంచిగానే జరుగుతుంది.

**స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటికీ గిరి ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. అందుకు కారణంగా మతాంతరీకరణలను, మావోయిజాన్ని ప్రధానంగా చూపించాలా? పరిపాలనా వ్యవస్థ అక్కడకు వెళ్లలేకపోయిన వైఫల్యాన్ని చూడాలా? పాలనా యంత్రాంగానికి బదులుగా తమ సమస్యలను తీర్చగలిగే దిక్కును వెనుకబడిన ప్రాంతాలవారు మతాంతరీకరణలలో, మావోయిస్టులలో చూశారు కదా? అది ఎంతవరకు వాస్తవిక దృష్టి?**

పరిపాలనా వ్యవస్థ అక్కడికి వెళ్లలేకపోబట్టే ఇవన్నీ వచ్చాయి. పరిపాలనా వ్యవస్థ అక్కడి దాకా వెళ్లుంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు, అది మొదటిది. ఇక రెండవది, చాలా ముఖ్యమైనది. సమగ్రాభివృద్ధి లేకపోవడం వలన ఈ సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలన్నీ ఎప్పుడు వస్తాయి? నిరుద్యోగిత ఎక్కువ ఉండి, పనిచేయగలిగిన వాళ్లకు ఏం చేయాలో తెలియనప్పుడు వస్తాయి. ఆర్థిక వ్యవస్థ పరిపూర్ణంగా వృద్ధి చెందితే, అందరికీ ఉద్యోగ కల్పన జరిగితే ఈ సమస్యలన్నీ సమసిపోవడం ఆరంభమవుతుంది. ఇంకొక మౌలిక అంశం– అవి బాగా సుదూర ప్రాంతాలు. కొన్ని శక్తులకు ఆలవాలం కూడా. కనుకనే మావోయిస్టులు తమకు అనుకూలమైనవి ఎంచుకున్నారు. ఇక మతాంతరీకరణ అంటే వాళ్లు అన్నిచోట్లకు వెళ్లిపోతున్నారు. అది చాలా పెద్ద సమస్య. ఎందుకంటే అది డబ్బులతో కూడిన వ్యవహారం. అంతర్జాతీయ అంశం. పెద్ద పెద్ద లాబీలు పని చేస్తున్నాయి. మావోయిస్టుల కంటే మతాంతరీకరణలు ప్రమాదకరమైనవి. దానిని ఎదుర్కోవడమంటే ఆర్థిక వ్యూహం సహా పెద్ద వ్యూహం ఉండాలి. పరిపాలనా కూడా దానికి ట్యూన్ అయి ఉండాలి. పరిపాలన దానిని పట్టించుకున్ననాడే సమస్య పరిష్కారమవుతుంది.

**భారతదేశంలో పరిపాలనకు సంబంధించి రావలసిన మార్పుల గురించి అనుభవజ్ఞులుగా మీరు ప్రభుత్వానికి చేసే సూచనలు ఏమిటి?**

మొట్టమొదటిది వృత్తి నైపుణ్యం పెంచే పని ఇంకా గట్టిగా జరగాలి. మౌలికంగా వారికి పునశ్చరణ అయితే అవసరం. ఒకటి ఐ.ఏ.ఎస్.లో ఉన్న పెద్ద మైనస్ పాయింట్ ఏమిటంటే సెక్యూరిటీ ఆఫ్ సర్వీస్. చేరగానే నన్ను ఎవడూ తీసేయలేడు అనే భావన. అది ఉండకూడదు. నేర్చుకోవడానికి సదా సిద్ధంగా ఉండాలి. దానికి సరైన ఏర్పాటు చేయాలి. లేటర్ ఎంట్రీ నా దృష్టిలో మంచి విషయమే. నిపుణులను తెచ్చి ఉపయోగించుకోవాలి. భారత ప్రభుత్వంలో కాలపరిమితులు ఉన్నాయి. రాష్ట్రాల్లో లేదు. కింది స్థాయిలోను లేదు. ఒక సివిల్ సర్వెంట్‌ను ఒక శాఖలో నియమించిన తరువాత అతన్ని నాలుగైదు సంవత్సరాలు ఉంచాలి. అతడికి విషయం బోధపడుతుంది. ఈ విధానాన్ని తీసుకురావాలి. ★

**సంస్కృతి, వారసత్వ సంపద మొదలైనవి పరిపాలనా వ్యవస్థలో ప్రధాన అంశాలు కావా?**

అట్లా పెట్టలేదు. మీరన్నది కరెక్ట్. అలా చేసుండాల్సింది. కల్చర్‌ను ప్రాధాన్యం లేనిదన్నట్టు వదిలేశారు. సంస్కృతి, నైతిక విలువలు పాటించడం, వ్యక్తిగత బాధ్యతను ప్రదర్శించడం... ఈ అజెండా ప్రధాన అజెండాగా లేదీరోజు.


జాగృతి స్టూడియోలో ఐవైఆర్

ఆద్య వెళ్లిన దగ్గర్నుండీ అఖిల ఏ పనీ చేయకుండా అలా తనగదిలో కూర్చుండిపోయింది. ఇంట్లో ఆదర్శ్ లేడు. 'నువ్వు ఎక్కడ ఉన్నా వెంటనే ఇంటికిరా' అని ఫోన్ చేయబోయి చివరి క్షణంలో ఆగింది.

ఆద్య అన్న మాటలు తలుచుకున్న కొద్దీ రక్తం వేగంగా పరుగులు తీస్తోంది. చివరికి ఆదర్శ్‌ని కూడా నువ్వు వదులుకుంటావు అని ఆద్య బెదిరించింది. నువ్వు ఒక్కదానివే బతకాలనుకుంటున్నావా? అంటోంది. తన చేతుల మీదుగా పెరిగిన పిల్ల. ఇప్పుడు ప్రతి మాటనీ తూటాలా వదులుతోంది. చివరికి ఇంటి నుంచి వెళ్లిపోతా అని బెదిరిస్తోందా? ఎంత అహంకారం వచ్చింది దీనికి అనుకుంది...

గది నుండి బయటకి వచ్చింది. కారు తీసుకుని ఎటయినా తిరిగి రావాలను కుంది. అప్పుడు జోరున వర్షం కురుస్తోంది.

"ఇదేం వాన... ఇప్పుడేంటి? దీనికి వేళాపాళా లేదా? దరిద్రపు వాన అని తిట్టుకుంది. మళ్లీ తలుపు మూసి గది లోపలకి వచ్చింది. ఇంత వాన కురుస్తున్నా గుర్తించలేక పోయానా? బయట బట్టలు తడుస్తున్నాయి అనుకుని అంతలోనే ..తడవనీ" అనుకుంది.

అక్కడ నుంచి కదలలేదు. సమయం ఎంత యిందో తెలియదు. ఎప్పుడు వాన ఆగిపోయిందో, ఆకాశంలోకి చందమామ ఎప్పుడు వచ్చిందో తెలియదు. గదిలో బెడ్ లైట్ వెలుగుతోంది.

అప్పుడు డోర్ బెల్ మోగింది.

తలుపు తీసింది. ఆదర్శ్ నిలబడి వున్నాడు.

అఖిలకి ఏడుపు వచ్చింది. అతని గుండెల మీద తల ఆనించి ఏడుస్తోంది.

"ఏమైంది అఖిలా... ఎందుకు ఏడుస్తున్నావు?"

"ఆద్య జైపూర్ వెళ్లింది".

"ముందు నువ్వు ఏడవటం ఆపేయ్... ప్లీజ్" అన్నాడు. ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు.

"ఆద్య జైపూర్ వెళ్లే విషయం మనకు తెలుసు. నీకు చెప్పకుండా వెళ్లిందా?"

"అసలు ఆద్య ఒక్కతే వెళ్లటానికి మీరు ఎందుకు ఒప్పుకున్నారు?"

"తన ఫ్రెండ్స్ కూడా తనతో వెళ్తున్నారు"

"అది ఎన్ని మాటలు అని వెళ్లిందో మీకు తెలియదు కదా?"

"తెలియదు. నువ్వు చెబితే వింటాను" అన్నాడు శాంతంగానే...

"అసలు ఆద్యకి ఇంత ధైర్యం ఎక్కడ నుంచి వచ్చింది?"

అతను రెండు రోజుల నుండి పనులు కావటం లేదనే చిరాకులో వున్నాడు. అయినా ప్రశాంతంగానే "నేను స్నానం చేసి వస్తాను. ఆకలిగానూ వుంది. తిన్నాక మాట్లాడుకుందాం" అన్నాడు.

"అంటే మీకు కూడా నేను అలుసైపోయానా?"

"అఖిలా.. ప్లీజ్...." అని గదిలోకి వెళ్లిపోయాడు.

హతాశురాలై చూస్తోంది. అరగంట తర్వాత వచ్చాడు. ఇంకా అలానే కూర్చుంది. ముఖంలో రక్తపు చుక్కలేదు.

"భోజనం చేద్దామా?" అన్నాడు.

"నేను వంట చేయలేదు".

"ఇప్పటి వరకు నువ్వు భోజనం చేయలేదా?"

"మీ అమ్మాయి మాటల్తో నాకు కడుపు నిండిపోయింది"

"నువ్వు కోపంలో ఉన్నావు. ఆద్య విషయం గురించి కొంతకాలం పట్టించుకోవద్దని నీకు చెప్పాను. పద. మనం బయటకు వెళ్లి భోజనం చేసి వద్దాం" అన్నాడు ఆదర్శ్.

"నాకు ఆకలిగా లేదు. మీరు వెళ్లి తిని రండి".

"నువ్వు తినకుండా నేను తినటం ఏంటి... నాన్సెన్స్" అన్నాడు చిరాగ్గా...



ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

13



# మహా సంకల్పం



“అవును. నాకు సెన్స్ లేదు”.

“నేను ఆ మాట అనలేదు”.

“నువ్వు కాకపోతే ఆద్య అంటుంది. అది జైపూర్ వెళ్లటం నాకు ఇష్టం లేదని నీకు చెప్పాను ఆదర్శ్... రేపు అది ఇంట్లో నుంచి వెళ్లిపోతానని బెదిరించింది”.

“మీ మధ్య ఏం జరిగిందో నాకు తెలియదు. ఇప్పుడే ఆద్యకి ఫోన్ చేస్తాను” అని ఫోన్ అందుకుని చేసాడు.

“స్విచ్ఛాఫ్” అని వచ్చింది. ఛ అనుకున్నాడు.

“ఫోన్ కట్టేసింది”.

“దాని ఇష్టం. అది ఏదయినా చేస్తుంది. ఎన్ని మాటలయినా అంటుంది. మీరేం చేస్తారో నాకు తెలియదు. ఇప్పటికిప్పుడు ఆద్య బయలుదేరి ఇంటికి రావాలి”.

“ఆద్య రాదు. మనమే జైపూర్ వెళ్దాం. రేపు ఉదయం ఫ్లైట్‌లో మనం బయలుదేరుతున్నాం”.

“నేను రాను”.

“చాలు” అరిచాడు ఆదర్శ్.

“ఇప్పటి దాకా మాట్లాడింది చాలు. ఆద్య నీ కూతురు. అన్ని కుటుంబాల్లోనూ ఇలాంటి సమస్యలు వున్నాయి. అందరూ తెగేదాకా లాగరు. ఇతరుల సహనంతో నువ్వు ఆడుకోవటం మంచిది కాదు” అని గదిలోకి వెళ్లిపోయాడు.

* * *

“ఇంటికి వెళ్లి వచ్చాక నీలో మార్పు కనిపిస్తోంది రిత్విక్” అన్నాడు గోవింద్.

“ఎలాంటి మార్పు సర్”.

“ఆనందం... ఇక్కడికి వచ్చాక కనిపించని ఆనందం”.

“ఇల్లంటే అదే కద సర్... హారికతో మాట్లాడటానికి సమయం తక్కువగానే ఉంది. అయినా తనని చూసాను. కొన్ని గంటలయినా మాట్లాడాను”.

“నువ్వు నీ పిల్లలకు దూరంగా ఉన్నావు. వారి సంగతేంటి?”

“సర్.... ఆడపిల్లలయినా, మగపిల్లలయినా ఎప్పుడూ మనతో కలిసి ఉండరు. అమ్మ తర్వాత చివరి క్షణం వరకు మనతో ఉండేది భార్యే కదా”.

గోవింద్ ముఖంలో భావాలు మారిపోయాయి.

“పిల్లలు కావాలని దూరంగా వెళ్లలేదు. ఉద్యోగాల కోసం వెళ్లారు. నా భార్యకి నలుగురు అక్కలు. ఇద్దరు అన్నలున్నారు. అందరూ ఒకేచోట లేరు. కొంతమంది హైదరాబాద్‌లోనే దూరంగా ఉన్నారు. మా అత్తా, మావయ్య మాత్రం వాళ్ల ఊర్లో ఉన్నారు”.

“వాళ్లు ఎవరో ఒకరి దగ్గర ఉండరా?”

అందరూ రమ్మని అడుగుతారు. రారు... వారానికి ఓ ఉత్తరం రాసే వారు అందరికీ. పిల్లలు ఉత్తరాలు రాకపోయినా పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు ఫోన్లు వచ్చాయి కాబట్టి మాట్లాడుతుంటారు. అక్కడ కొంతమంది వాళ్ల గురించి, ఆడపిల్లలూ, మగపిల్లలూ, పట్టించుకోరు అంటారు. అది నిజం కాదు సర్....”

ఆశ్చర్యంగా చూస్తున్నాడాయన.

“ఎవరో ఒకరు వెళ్లిపోయేంతవరకూ అక్కడే వుంటారు. ఓసారి మా మావయ్యను అడిగాను. ఇంతమంది మనవళ్లు, మనవరాళ్లు మీకు ఉన్నారు. వారిని చూడాలనిపించదా... ఆడుకోవాలనిపించదా అని”.

“అప్పుడేం చెప్పారు?”

“అయిదుగురు ఆడపిల్లలకి కాన్పులు మేమే చేసాం అల్లుడూ... ఒక్క నీ రెండో వాడికి తప్ప. మా దగ్గర ఆరు నెలల నుండి సంవత్సరం ఉన్నారు. ఆడ పిల్లలకి ఇబ్బంది వచ్చినప్పుడు కొంతమంది కొంతకాలం మా దగ్గర ఉండి చదువుకున్నారు. అలాంటి ముచ్చట్లు తీరాయి. ఎప్పుడయితే పిల్లలకు పెళ్లి అవుతుందో, వారు చదువుకోవటం మొదలు పెడతారో వారికి ఇంకో లోకం తయారవుతుంది. అలాంటిది లేకపోతే మనుషులు బతకటం కష్టం అల్లుడూ అన్నారు”

గోవింద్ తలూపాడు.

“మా అమ్మ చనిపోయింది మా ఇంట్లోనే. దానికి ముందు మా నాన్న చనిపోయాడు. అలాగే మా మావయ్య చనిపోయాడు. మీ అత్త గానీ, నేను గానీ పది రోజులు బాధ పడ్డాం. మీ అత్త ముందుగా పోతే పది రోజులు కాదు... బతికున్నంత కాలం కోలుకోవటం కష్టం. ఆ దిగులుతో పోవలసిందే అన్నాడు సర్.... ఇప్పుడు నాకు ఆయన మాటలు బాగా అర్థం అవుతున్నాయి” అన్నాడు.

“నిజమే రిత్విక్... వెనకటి వారు చదువుకోక పోవచ్చు. కానీ వారి అనుభవం ముందు మనమెంత?” అన్నాడు గోవింద్.

* * *

ఆద్య – ఫ్రెండ్ రూమ్‌కి వచ్చారు.

వారి చేతుల్లో పుస్తకాలు ఉన్నాయి.

“నువ్వేంటి ఫోన్ కూడా తీసుకురావటం లేదు” అంది గదిలో ఆద్య ఫోన్‌ని చూడగానే!

“నేను వచ్చిన పర్పస్ వేరు జూలీ” అంది.

“అయినా ఏదన్నా అర్జెంట్ మెసేజ్‌లు ఉంటే... ఇప్పుడు టెలిగ్రామ్‌లు కూడలేవు” అంది జూలీ...

“అలాంటి పరిస్థితి వస్తే జైపూర్ ఫెస్టివల్ వాళ్లకు చెబుతారు. వాళ్లు స్టేజ్ మీద ఆద్య ఎవరు... మీకు అర్జెంట్ మెసేజ్ ఉందని ఎనౌన్స్ చేస్తారు. మనం ఇప్పుడు ఫోర్ జీ యుగంలో వున్నాం. అది కూడా కొన్ని నెలలే” అంది.

“సెమినార్ పేపర్స్, డిస్కోర్సెస్ మరీ హెక్టిక్‌గా ఉన్నాయా?”

ఆద్య వెళ్లి మంచం మీద కూర్చుంది. చిన్నగా ఆలోచించింది.

“క్యాహువా?” అంది జూలీ.

“మతం గురించి మాట్లాడారు. జెండర్ గురించి, థర్డ్ జెండర్ గురించి, యుద్ధాల గురించి, వాట్ నాట్... అన్నీ సమస్యలే. నేను కాదనను. వాట్ ఎబౌట్ ఫ్యామిలీ?” అంది.

“వీటిలో ఫ్యామిలీ లేదా! ఇవన్నీ ఫ్యామిలీకి దూరంగా ఉన్నాయా?” అంటూ...

“నువ్వు కుటుంబం గురించి ఎందుకింత స్ట్రెస్ చేస్తున్నావో నాకు అర్థం కావటం లేదు”.




పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

"జగమంత కుటుంబంలో ఆడవాళ్లు, మగవాళ్లు, రకరకాల వర్గాల వారు, వర్ణాల వారు, మతాల వారు మాత్రమే ఉంటారా? జూలీ 'లివ్ ఇన్' అంటున్నాం కదా... దాని అర్థం 'సహజీవనం'. కలిసి బతకటం ఎక్కడ నుండి ప్రారంభం అవుతుంది? ఇట్స్ ఫ్రమ్ ఫ్యామిలీ" అంది ఆద్య. "కానీ...." "ఆడవాళ్లం ఉన్నాం. అందులోనూ ఇవన్నీ ఉన్నాయి. థర్డ్ జెండర్ ఉన్నారు. అక్కడ రంగు, ప్రాంతం, దేశం ఉన్నాయి. ఎవరికి వారు బృందా లుగా విడిపోయి జీవనం చేద్దామా? అసలు గమ్యం ఏమిటి? ఆ క్లారిటీ రాకుండా నేను ఈ ప్రపంచం మారుతుందని అనుకోను".

"నేను చాలా సెమినార్లు గాని, మహాసభల గురించి గాని విన్నాను. వాటి ప్రారంభం ముందో, మధ్యలోనో, చివర్లోనే ఓ పాట పాడుకుంటారు. అది ఏ లాంగ్వేజ్‌లోనయినా ఉండవచ్చు. 'జగమంత కుటుంబం నాది' అన్నది యూనివర్సల్ కాంసెప్ట్. అవునా?"

"సో వాట్..."

"ఇక్కడ జగమంత కుటుంబం గురించి మాట్లాడటం లేదు. కుటుంబాల రద్దు గురించి వాయిసెస్ వినిపిస్తున్నాయి. ఎర్లీ ఇయర్స్ క్లాసిక్స్ మీద న్యూలుక్ కనిపిస్తోంది. అవన్నీ వింటుంటే నాకు కొంచెం...."

"కోపంగా వుందా? ఇవన్నీ నిజాలు కాదా? వాటి మీద మాట్లాడే రాసే రైటర్స్‌కి స్వేచ్ఛ లేదా?" అంది జూలీ.

"అసంతృప్తిగా ఉంది. కోపం కాదు.... హూయామ్ ఐ నాట్ టు టాక్ ఆర్ నాట్ టు రైట్ అనటానికి. సెకండ్ సైడ్ ఆఫ్ ది కాయిన్ చూడ మంటున్నాను. అసహనానికి ఎవరూ గురి కావద్దు అంటున్నాను. యస్... నా స్పేస్ కోసం నేను ఫైట్ చేస్తాను. ఇంకొకరిని ఎందుకు వద్దంటాను?" అంది ఆద్య.

"అలాంటి కొత్త కోణం వద్దంటావా?"

"ఓ కాలంలో అవి జరిగాయి. అప్పుడు రాసిన వాళ్లేదో రాసారు. ఆ కాలం ప్రభావం వారి మీద వుంటుంది. అదే సమయంలో వారిని వ్యతిరేకించిన వారు అప్పుడూ ఉన్నారు. అందులో మిత్ వుంది".

"ఆ వాయిస్‌లు వినిపించింది ఎక్కడ? జీవితం లోనూ, సాహిత్యంలోనూ ఎప్పుడూ అణిచివేత ఉంది ఆద్యా?"

"అది నిజమే. అందుకని ఇప్పుడు రివెంజ్ తీర్చుకుంటారా?"

జూలీ చిత్రంగా చూసింది.

"నా మాటలు నీకు నచ్చలేదు. కానీ అలా చూడ నవసరం లేదు. ఎదుటి వారందరూ మూర్ఖులు అన్నట్లు" అంది చిరునవ్వుతో...

"జగమంత కుటుంబంలో ఆడవాళ్లు, మగవాళ్లు, రకరకాల వర్గాల వారు, వర్ణాల వారు, మతాల వారు మాత్రమే ఉంటారా? జూలీ 'లివ్ ఇన్' అంటున్నాం కదా... దాని అర్థం 'సహజీవనం'. కలిసి బతకటం ఎక్కడ నుండి ప్రారంభం అవుతుంది? ఇట్స్ ఫ్రమ్ ఫ్యామిలీ" అంది ఆద్య.

"కానీ...."

"ఆడవాళ్లం ఉన్నాం. అందులోనూ ఇవన్నీ ఉన్నాయి. థర్డ్ జెండర్ ఉన్నారు. అక్కడ రంగు, ప్రాంతం, దేశం ఉన్నాయి. ఎవరికి వారు బృందా లుగా విడిపోయి జీవనం చేద్దామా? అసలు గమ్యం ఏమిటి? ఆ క్లారిటీ రాకుండా నేను ఈ ప్రపంచం మారుతుందని అనుకోను".

"ఓ.కే... ఓ.కే" అని "మనం బయటకు వెళ్లాం. వైన్ తీసుకుందాం".

"నాకు వైన్ తీసుకునే అలవాటు లేదు".

"భయపడుతున్నావా? అది మగవాళ్ల కేనా?"

"నాకు భయం లేదు. నాకు ఆ వాసన నచ్చదు. పురాణకాలం నుండి ద్రాక్ష సారాయో, నాటు సారాయో ఆడవాళ్లు కూడా తాగుతున్నారు ఎలాంటి భయాలు లేకుండా... గర్భవతులకి కూడా మద్యం ఇవ్వటం గురించి నేను విన్నాను. మగాళ్ల మీద యుద్ధం చేయటానికి చాలా విషయాలు ఉన్నాయి. వైన్ నీకు రిలాక్సేషన్ ఇస్తే హాపీగా తీసుకో... నీ పక్కన నేను సాఫ్ట్ డ్రింక్ తీసుకుంటాను".

"గూడ్ గూడ్... మనం పది నిముషాల్లో బయలుదేరదాం" అని రెస్ట్ రూమ్‌కి వెళ్లింది. జూలీ సిగరెట్లు తాగుతుంది. అది ఆద్యకు తెలుసు. అయినా అభ్యంతరం చెప్పదు. ఎవరి మీదో కసి తీర్చుకోవ టానికి మాత్రం ఏ పనీ చేయటం ఆద్యకి ఇష్టం వుండదు.

ఇద్దరూ బయటకు వెళ్లారు తర్వాత....

అక్కడ ఫెస్టివల్‌కి వచ్చిన వారు కొంతమంది కనిపించారు. వారిలో వివిధ దేశాల వారున్నారు. పరిచయాలు చేసుకున్నారు. ఒకరిద్దరు ఆద్యతో ప్రత్యేకంగా మాట్లాడారు. మీ ప్రజల లైఫ్ స్టయిల్ ఎలా ఉంటుందని అడిగారు.

"మీ ఫ్యామిలీ స్ట్రక్టర్ బాగుంటుందని అంటారు.. అందులోని ప్రత్యేకత ఏమిటి?" అన్నారు.

"ఒకప్పుడు బాగుండేది. అప్పుడూ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇప్పుడు అలా లేదు. మా కుటుంబాల మీద అన్ని ప్రభావాలూ పడ్డాయి. పడుతున్నాయి. జెలసీ, ఇగో, అసహనం, ఇలాంటి వెన్నో మా ఫ్యామిలీ స్ట్రక్చర్ ని దెబ్బతీయటమే కాదు డిస్ట్రాయ్ చేస్తున్నాయి" అంది.

* * *

అఖిల, ఆదర్శ్‌ల మధ్య వాతావరణం ఇంకా వేడిగానే వుంది. అఖిల తనంతట తను కంట్రోల్ అయ్యేదాకా ఆమెను కదిలించటం మంచిది కాదు అనుకున్నాడు. అందుకే ఆమె మానాన ఆమెను వదిలేసాడు. అయితే కాఫీ తీసుకు వచ్చి ఓ పక్కన ఉంచి వెళ్తుంది. భోజనం దగ్గర మౌనంగా పక్కన ఉం డి తింటుంది.

అతను బయటకు వెళ్తుంటాడు.

అప్పటి నుంచి ఆలోచనలు మొదలు అవుతున్నాయి.

అఖిల అక్క స్వప్న. వాళ్లు చెన్నైలో ఉంటారు. వాళ్లకి కూడా ఒకే అమ్మాయి. పేరు శ్వేత. ఆద్యకి అక్క అవుతుంది. బావ శ్రీనివాస్. వాళ్లకు చిన్న చిన్న వ్యాపారాలు ఉన్నాయి. శ్వేతకు ఇంకా పెళ్లికాలేదు. తను ఐ.ఎ.ఎస్.కి ప్రిపేర్ అవుతోంది. మొదటసారి తను ఫెయిల్ అయింది. ఈసారి ఎలా అయినా సాధించాలనే పట్టుదలతో ఉంది. (సశేషం)





వాకాటి పాండురంగారావు స్మారక

# కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం సుప్రసిద్ధ కథా రచయిత స్వర్గీయ వాకాటి పాండురంగారావు స్మారక 'కథల పోటీ - 2023' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..



**ప్రథమ బహుమతి : రూ. 12000/-**
**ద్వితీయ బహుమతి : రూ. 7000/-**
**తృతీయ బహుమతి : రూ. 5000/-**



1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పన ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 3 కథలకు మించి పంపరాదు.
4. కథ తన స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.
6. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి. చేతి రాత అందంగా, న్యాయనిర్ణేతలకు అర్థమయ్యేలా ఉంటే స్కాన్ చేసి పంపినా పరవాలేదు. కొట్టివేతలు ఉన్నా, సరిగా స్కాన్ చేయకున్నా పోటీకి తీసుకోలేం.
7. కథను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
8. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.

**కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 2 సెప్టెంబర్, 2023**

❇ రామాయణంలోని పాత్రలు ❇



# శ్రీరామ మార్గదర్శి బ్రహ్మర్షి

శ్రీరాముని శక్తిని, శ్రీరామతత్త్వాన్ని లోకానికి ముందుగా తెలియపరిచినవాడు బ్రహ్మర్షి విశ్వామిత్రుడు. తన వద్దగల బల, అతిబల విద్యలను, జృంభక మొదలైన అస్త్రాలను రామలక్ష్మణులకు ఉపదేశించాడు. తన యాగానికి అడ్డంకులు కల్పిస్తున్న తాటకి, సుబాహుల సంహారం ద్వారా.. దుష్టశిక్షణకు, శిష్టరక్షణకు అవతరించిన సత్యపరాక్రమవంతుడైన మహాత్ముడే శ్రీరాముడు అని లోకానికి చాటి చెప్పాడు. రామ లక్ష్మణులను జనకుని కొలువుకు తోడ్కొని వెళ్లి, శివధనుర్భంగం చేయించి, సీతారామ కల్యాణం జరిపించి, రావణవధకు బీజం వేసి లోకక్షేమానికి దోహదపడిన మహనీయుడు విశ్వామిత్ర మహర్షి.

తన యాగరక్షణకు రాముని తనతో పంపవలసిందిగా దశరథుడిని విశ్వామిత్రుడు కోరినప్పుడు... 'పసివాడు, సుకుమారుడైన రాముడిని క్రూరమృగాలు సంచరించే అడవులకు ఎలా పంపాలి' అని తటపటాయిస్తున్నప్పుడు కులగురువు వశిష్ఠ మహర్షి కలుగజేసుకుంటూ..."ఓ దశరథ మహారాజా! విశ్వామిత్ర మహర్షి అమిత మేధోసంపన్నుడు! అతులిత పరాక్రమవంతుడు! తన యాగసంరక్షణను తానే చేసుకోగల సర్వసమర్థుడు! అంతటి ఆయన రాముడిని పంపమని అడుగుతున్నారంటే అది రాముడికి మేలు జరిగేందుకే. రాముడెవరో సంపూర్ణంగా తెలిసిన మహాజ్ఞాని ఆయన! నీవు మనసులోని భయసందేహాలన్నింటిని తొలగించుకొని రామ చంద్రుని ఆయన వెంట పంపు. సకల శుభాలు ఒనగూరుతాయి" అని నచ్చచెప్పడంతో దశరథుడి శరీరం ఉప్పొంగింది! మహర్షి వెంట కుమారుని పంపటానికి సంతోషంగా ఒప్పుకొన్నాడు!

ఆధ్యాత్మికం

# వ్యాధి నిరోధక శక్తిని పెంచే 'తొగరు'

❇ 'మొక్క'బడి ❇

కరోనా మహమ్మారి చేసిన విలయతాండవం చూసిన తరువాత ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మందులు, రసాయనాల జోలికి వెళ్లకుండా సహజసిద్ధంగా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలకు, ఆయుర్వేద మూలికల కోసం వేట మొదలు పెట్టారు. సాధారణంగా ఎన్నో మొక్కల నుంచి లభించే వేర్లు, కాండం, ఆకులు, కాయలు వంటి వాటి ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు అనే విషయం మనకు తెలిసిందే. కానీ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి అనుకునేవారు తొగరు జ్యూస్ గురించి తెలుసు కోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది.

తొగరు చెట్టు రూబియేసి కుటుంబానికి చెందిన పొద లేక చిన్న మొక్క. దీని శాస్త్రీయ నామం మోరిండా సిట్రిఫోలియా. దీనిని గ్రేట్



మోరిండా అనీ, ఇండియన్ మల్బరీ అని కూడా పిలుస్తారు. తెలుగులో మద్ది చెట్టు, మొగలి, మొలఘ, మొలుగు, తొగరు మద్ది, తొగలు మొగిలి అని కూడా అంటారు. సంస్కృతంలో అచ్చుక, ఆష్యుక అంటారు. ఇది ప్రధానంగా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో కనిపిస్తుంది. దీని కాయలు అద్భుత ఔషధ గుణాలు గలిగి ఉంటాయి. అందువల్ల తొగరును నేడు వాణిజ్య పంటగా పండిస్తున్నారు. హవాయి దేశాల్లో తొగరు కాయను నోని ఫ్రూట్ అని అంటారు. తొగరు మొక్క ఏ నేలలోనైనా ఎదుగుతుంది. ఇవి రుచికి వగరుగా, చేదుగా ఉంటాయి. మొక్క నాటిన సంవత్సరంలోనే కాపు మొదలై సంవత్సరం పొడవునా ఫలాలను ఇస్తుంది.

తొగరు ఫలాలను సుమారు రెండు వేల సంవత్సరాలుగా వివిధ వ్యాధులకు ఔషధంగా వాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నోని కాయలను

**దోర్బల పూర్ణిమాస్వాతి**

రామలక్ష్మణులను స్వయంగా తీసుకొని వచ్చి వారి శిరస్సులను ముద్దిడుకొని, మహర్షికి అప్పగించాడు.

మూపున విల్లమ్ములు ధరించిన రామలక్ష్మణులు మహర్షిని అనుసరించారు. బ్రహ్మదేవుడు ముందు నడుస్తుండగా, ఇద్దరు అశ్వనీ దేవతలు ఆయనను అనుసరిస్తున్నట్లుగా కనిపిస్తున్నారు సోదరులు చూపరులకు! బాటలు నడిచారు,పేటలు దాటారు, నడుస్తూనే ఉన్నారు. ఆ విధంగా మొదటిసారి నగరు విడచి దుర్గమారణ్యాలలో కాలుమోపాడు కోదండపాణి సోదరసమేతుడై! మహర్షి వెనుదిరిగి చూడలేదు. అలా చాలా దూరం నడచిన తరువాత మహర్షి తనలోని ప్రేమనంతా మాట రూపంలో బయలుపడేటట్లుగా 'రామా!' అని అత్యంత మధురంగా పిలిచాడు.

అప్పటిదాకా ఆయన వెనుదిరిగి చూడలేదు, చూస్తే రాముని మోహనరూపం కట్టిపడేస్తుంది, ముందుకు సాగనీయదు అనే భయం వల్లనేమో బహుశా!

సరయూనదీ దక్షిణతీరం చేరారు! ఆ నది ఒడ్డున కాసేపు ఆగి "నాయనలారా ! ఆచమనం చేయండి! మీకు కొన్ని మంత్రాలను, 'బల,' 'అతిబల' అనే విద్యలను ఉపదేశిస్తాను! స్వీకరించండి! ఈ విద్యలను తెలుసుకొన్న తరువాత మీకు శ్రమగానీ, జ్వరంగానీ, రూపంలో మార్పుగానీ సంభవించవు! నిద్రించినా, ఏమరపాటుగా ఉన్నప్పటికి, రాక్షసులు ఏమీ చేయజాలరు. రామా! రూప, గుణ, మేధాసంపత్తులలో, బాహుబలంలో నీతో సమానుడు మూడు లోకాలలో ఎవడునూ లేడు.. ఇకముందు ఉండబోడు! ఈ విద్యలు బ్రహ్మదేవుని పుత్రికలు!"అని పలికాడు విశ్వామిత్రుడు.

అంతేకాదు, రాముడికి మొట్టమొదటిసారిగా సుప్రభాతం పలికింది విశ్వామిత్రుడే. దారిలో కనిపించిన రుష్యాశ్రమాలను చూపిస్తూ, అందరి గురించి తెలియజెబుతూ ఎన్నెన్నో వింతలు, విశేషాలు చెప్పడం ద్వారా వారికి సరికొత్త విద్యలు, లోకం పోకడలూ తెలియజేశారు. రాముడి జీవితంలో విడదీయరాని పాత్ర అయిన సరయూనది గురించి తెలియజెప్పిందీ విశ్వామిత్రుడే. ఈ విధంగా విశ్వామిత్రుడు రామాయణంలో కీలకపాత్రధారి అయినాడు. ★

కరువు సమయాల్లో తింటారు. ఈ కాయల నుంచి తీసిన రసం బహిష్టు సమస్యలకు, మధుమేహానికి, కాలేయ వ్యాధులకు, క్యాన్సర్, మూత్ర సంబంధిత వ్యాధులకు ఉపయోగపడుతుంది. దీని ఆకులు కీళ్ల నొప్పుల నివారణ ఉపయోగపడతాయి. పచ్చి కాయ రసం నోటి పొక్కులకు ఉపయోగపడుతుంది. రొంప, కాళ్ల పగుళ్లు, ఆకలి లేకపోవడం, పంటినొప్పులు వంటి వాటికి మగ్గిన కాయలు, దీని బెరడు కషాయం కామెర్లకు ఉపయోగపడతాయి. నోని కాయల రసంతో ఎండోమెట్రియాసిస్, ఆస్మా, ఎలర్జీలకు వైద్యం చేస్తారు. ఇది క్యాన్సర్‌తో పాటు ప్రాణాంతక వ్యాధులను కూడా నివారిస్తుందట. ఈ జ్యూస్‌ను ప్రతి రోజూ తీసుకోవడంవల్ల కావల్సినంత రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు. ఈ తొగరు జ్యూస్‌లో యాంటీ ఒబేసిటీ లక్షణాలు అధికంగా ఉండటం వల్ల శరీర బరువును తగ్గించి ఒబేసిటీ నుంచి ఉపశమనం పొందడానికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పవచ్చు.

నోని కాయల పొడిలో కార్బోహైడ్రేట్స్, చిన్న మోతాదులో పీచు పదార్థాలు ఉన్నాయి. విటమిన్ సి, ఐరన్, పొటాషియం, నియాసిన్, విటమిన్ ఎ, కాల్షియం, సోడియం కూడా చిన్న మోతాదుల్లో ఉంటాయి.

సంతానం కలిగేందుకు కూడా ఇది చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది. దీనిని తీసుకోవడం ద్వారా పురుషులు నపుంసకత్వం, మహిళలు వంధ్యత్వ సమస్యలను అధిగమించవచ్చు. ఇది పురుషులలో వీర్యవృద్ధిని కలిగిస్తుంది. మహిళలు రుతు సమస్యలను అధిగమించడానికి కూడా పనిచేస్తుంది. తొగరు ఫలం రసాన్ని సేవించడం ద్వారా ప్రోస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు తెలిపారు. అదనంగా, ఇది సాధారణ క్యాన్సర్ నుంచి కూడా రక్షణ ఇస్తుంది.అయితే కిడ్నీ సంబంధిత వ్యాధులు, హైబీపీతో బాధపడేవారు తొగరు జ్యూస్ తాగకూడదు. అదేవిధంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు నోని రసం సేవించడం ప్రమాదకరం. ★

❋ తాత్వి'కత' ❋

# ఆపదలో చింత కాదు.. చింతన ముఖ్యం



ఓ రోజు ఒక వనంలో ఒక పాము చాలా హుషారుగా పాకుతూ వెళ్తోంది. ఒక కోతి దాన్ని పట్టుకుంది...

ఆ పాము కోతిని కాటు వేయబోయింది...

భయంతో కోతి ఆ పాము పడగను గట్టిగా పట్టుకుని బిగ్గరగా అరవసాగింది. చుట్టువున్న మిగతా కోతులన్నీ అక్కడకు వచ్చి పామును పట్టుకున్న కోతిని చూసి... 'ఇక అది బతకడం కష్టం.. కోతి పామును వదిలితే కచ్చితంగా కాటు వేస్తుంది... మనం దగ్గరికెళితే మనం కూడా పాము కాటుకు బలి కావాల్సిందే కాబట్టి దూరంగానే ఉండటం మంచిది' అని అన్ని కోతులూ కూడబలుక్కుని తిరిగి వెళ్లిపోయాయి. తనను రక్షిస్తారేమో అని ఎదురుచూసిన కోతి, వాటి ధోరణితో నిరాశ చెంది, భయంతో ఆ పాముని అలాగే గట్టిగా పట్టుకుని కూర్చుంది.

అదే సమయంలో అటువైపుగా వెళుతున్న ఒక ముని కోతి పరిస్థితిని అర్థం చేసుకుని, 'నీ చేతిలోని పాము నువ్వు భయంతో గట్టిగా పట్టుకున్నప్పుడే ఊపిరి ఆడక చచ్చింది. వదిలేస్తే నిన్ను కాటు వేస్తుందని భయపడి ఇబ్బంది పడుతున్నావు. దాన్ని వదిలేయి" అన్నాడు కోతితో.

ఆ ముని మాటలు విని కోతి ఆ పామును వదిలి ఒక్క గెంతుతో చెట్టు పైకి ఎక్కేసింది. నీకు కష్టం వచ్చినప్పుడు దాని గురించే ఆలోచిస్తూ భయపడుతూ ఉంటే ఆ కష్టం నిన్ను వదిలి పోదు. కష్టాన్ని దూరంగా విసిరేసి పరిష్కారం వెతకాలి. అలాగే నువ్వు ఇబ్బందిలో ఉంటే నీ కుటుంబ సభ్యులు, బంధువులు, ఎవ్వరూ నిన్ను రక్షించడానికి, నీ కష్టం తీర్చడానికి ముందుకు రారు. ఆ కష్టం తమను అంటుకుంటుందని దూరంగా వెళ్లిపోతారు. నువ్వు కష్టం వచ్చినప్పుడు ఎవరి సహాయం కోసం చూడకూడదు. నేర్పుగా తరిమి కొట్టాలి. అప్పుడే నువ్వు ప్రశాంతంగా ఉండగలవు నీ జీవితం సుఖమయం కాగలదు. ★

# హిందూధర్మమే భావి విశ్వధర్మం

వీరంరాజు

**ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయునికి పర్వదినం. పదిహేనేండ్లకు పూర్వం శతాబ్దాలు తరబడి పారతంత్ర్య శృంఖలాలలో బంధింపబడిన భారతదేశం విముక్తి గాంచింది. ఈ సుదినానికి వేరొక విశిష్టత కూడా ఉంది. వ్యాస మహర్షి తదనంతరం వేదాలలో, ఉపనిషత్తులలో, రామాయణ, మహాభారతాలలో, పురాణాలలో, బ్రహ్మసూత్రాలలో ప్రతిపాదింపబడిన సనాతన ధర్మానికి ఒక నూతన వ్యాఖ్యానాన్ని, ఒక నవరూపాన్ని ఇచ్చిన అరవింద యోగీంద్రులు జన్మించిన పర్వదినం కూడా ఇదే.**

**హిందూధర్మ సూత్రాలు**
**పరమసత్యాలని (చాటిన) 'ఉత్తరపర' ప్రసంగం**

పాశ్చాత్యుల నాగరికతా సంస్కృతులచే ప్రభావితులై భారత స్వాతంత్ర సమరాన్ని నడుపుతున్న నాయకుల నుండి భారత జాతీయ ఉద్యమాన్ని సముద్ధరించి, దానికి మహోగ్ర విప్లవరూపాన్ని ప్రసాదించిన దివ్యమూర్తులు శ్రీ అరవిందులు. భారతీయ ఆత్మను సందర్శించి అనేక శతాబ్దాల అనంతరం కూడా భారతీయులకు ఒక శాశ్వతమైన దివ్యస్ఫూర్తిని ప్రసాదించారు శ్రీ యోగివర్యులు. భారత "స్వాతంత్ర్య" సంపాదనకు పశుబల ప్రదర్శన కంటే మించిన ఆధ్యాత్మిక తపస్సు చేసి కృతకృత్యు లయ్యారు శ్రీ అరవిందులు.

భారతీయులకు శాశ్వత ప్రయోజనాన్ని, స్ఫూర్తిని ప్రసాదించిన అరవింద సందేశం 1909 మే 30న వినిపింపబడింది. అలీపూర్ జైలు నుండి విముక్తుడైన శ్రీ అరవిందులు 'ఉత్తరపర'లో (ఇచ్చిన) ఒక మహత్తర ఉపన్యాసంలో భారతదేశ పరమాశయాన్ని గురించి వివరించారు.

ఆత్మ విస్మృతి నుండి, పరానుకరణం నుండి మేల్కొనిన అరవిందులు అదే దురవస్థలో ఉన్న భారతీయులను మేల్కొల్పుతూ తన అనుభవమును చక్కగా అభివర్ణించారు. "విదేశీయ భావాలలో, విదేశీయ వాతావరణంలో నేను ఇంగ్లండులో పెద్దవాడినయ్యాను, హిందూధర్మంలోని అనేక విషయాలు నాకు వట్టి అభూత కల్పనలుగా కన్పించాయి. ఆ ఆశయాలన్నీ ఎన్నడూ నిజంగాని కలలుగా భావించాను. అదంతా ఒక మాయా జాలంగా నాకు కన్పించింది. కాని ఇప్పుడు రోజుకు రోజు పైబడిన కొద్దీ నా మనస్సులో, నా హృద యంలో, నా శరీరంలో హిందూ ధర్మ సూత్రాలన్నీ వెలుగొందుతున్నాయి. పరమ సత్యాలుగా వాటిని నా జీవితంలో సాక్షాత్కరింప జేసుకున్నాను. ఏ భౌతికశాస్త్రం కనుగొనజాలని విషయాలను నేను తెలుసుకోగలిగాను.... కొంతకాలానికి పూర్వం నాలో అవిశ్వాసి మకాం వేశాడు. నిరీశ్వరవాది తిష్టవేశాడు. భగవంతుడనేవాడు ఉన్నాడా? అనే సందేహం నాలో ఉండేది. కాని ఏదో అగోచరమైన, మహత్తరమైన శక్తి నన్ను వేదాలలో, భగవద్గీతలో ఇమిడి ఉన్న హిందూ ధర్మ పరమ సత్యాలవైపు లాగివేసింది.

**అలీపూర్ జైలులో**
**శ్రీమన్నారాయణుని సందర్శనం**

అలీపూర్ సెంట్రల్ జైలులో ఆరవిందులకు ఏకాంతవాస శిక్ష విధించింది బ్రిటిష్ ప్రభుత్వం. కాని ఆ శిక్ష ఆరవిందుల పాలిట మహత్తరమైన వరప్రదాయిని. అక్కడే అరవిందులకు భగవ త్సాక్షాత్కారమయింది. అప్పుడే సనాతన ధర్మ స్వరూపం వారికి అవగతమయింది.

ఆ విచిత్ర అనుభవాన్ని గురించి వర్ణిస్తూ "నేను యోగనిద్రా నిమగ్నుడ నైనప్పుడు నాకొక భగవదా దేశం వినిపించింది: "నీవేకాంతవాసం జేసిన ఈ సంవత్సరంలో నీకిదివరకు హిందూ ధర్మ విశిష్టత పట్ల ఉన్న సందేహాలను నివృత్తి చేశాను. హిందూ ధర్మం, సత్యాల పట్ల నీకు నమ్మకం కల్గించటానికి కొంత పని చేశాను. ఈ ధర్మాన్నే ప్రపంచంలో ప్రతిష్ఠాపన చేయనెంచాను. అనేకులైన ఋషులు, భక్తులు, అవతార పురుషుల ద్వారా పరిపుష్టం చేయబడి పరిపూర్ణత్వం సాధించిన ఈ ధర్మం నేను చేయబూనిన కార్యాన్ని తానే ఇతర జాతులలో సాధించనున్నది. నా అభిమతాన్ని సాధించు కొనటానికి ఈ జాతిని ఉద్ధరించనున్నాను" ఈ శాశ్వతమైన సనాతన ధర్మం నీకిదివరకు అవగాహన కాలేదు. ఇప్పుడు నీకు దీనిని సందర్శనం చేయించనున్నాను. నీలోని అవిశ్వాసికి, భౌతికవాదికి తగు సమాధానాలిచ్చి సందేహాలన్నీ తీర్చాను. ఈ విషయంలో నీలోను, నీ బయటను, ప్రాపంచికంగా ఆధ్యాత్మికంగా నీకు అనేకమైన ఋజువులు ప్రత్యక్షంగా చూపించాను... గాన నీవు జైలునుండి బయటికి వెళ్ళినప్పుడు చెప్పు, నీజాతి ప్రజలందరికి నామాటగా. 'సనాతనధర్మ పునఃప్రతిష్ఠాపన కొరకు గాఢ తమో నిద్ర నుండి మేల్కొనాలి. తమ కోసం కాదు. ప్రపంచం కొరకు వారు మేల్కొనాలి. వారికి నేను స్వాతంత్ర్యం ప్రసాదించటం ప్రపంచ శ్రేయస్సుకై పని చేయటానికే. అందువల్ల భారత్ ఉత్థానమవు తుందంటే సనాతన ధర్మం కోసమే. భారత్ మహా దేశంగా వినుతి గడిస్తుందంటే అది (వినుతి లేదా ఖ్యాతి) సనాతన ధర్మానిచే. భారత్ విశాలమై, వ్యాప్తిగాంచుతుంటే అది ప్రపంచంలో సనాతన ధర్మ వ్యాపన కోసమే. భారత్ ధర్మంలోనే, ధర్మం కోసమే జీవిస్తున్నది. ధర్మం దేదీప్యమానంగా వెలుగుతు న్నదంటే భారత్ దివ్యజ్యోతిగా వెలుగుతుందన్నమాటే.

నేను సర్వాంతర్యామినని నీకు నిరూపించాను. అందరి మానవులలో, సకల వస్తువులలో నేనున్నాను. నేను ఈ జాతీయ ఉద్యమంలో ఉన్నాను. ఈ దేశోన్నతి కోసం కష్టిస్తున్న వారిలోనే కాదు, వారి మార్గాన్ని అడ్డుతూ వారిని వ్యతిరేకించే వారిలో కూడా నేనే వున్నాను. నేను ప్రతి వ్యక్తి ద్వారా కార్యనిమగ్ను డనైనాను. తామేదో ఆలోచిస్తున్నామని, ఏదో కార్యాన్ని సాధిస్తున్నామని మానవులు ఎంత చెప్పుకొన్నా నాకు వ్యతిరేకంగా వారేమీ చేయలేరు. నా లక్ష్య సాధనకే వారే పని చేసినా. వారు నాపనే చేస్తున్నారు. వారు నాకు శత్రువులు కాజాలరు. వారు నా చేతులలో

సాధనాలు మాత్రమే. నీవు చేసే ప్రతిపనిలో నీవెటు పోతున్నావో తెలుసుకోకుండానే నీవు ముందుకు పోతున్నావు. నీవేదో ఒకటి చేద్దామనుకుంటావు కాని వేరొకటి చేస్తావు. ఒక ఫలితాన్ని ఆశించి పని చేస్తున్నావు. కాని నీ చేతలు నీవు కోరిన ఆశయానికి పూర్తిగా విభిన్నమైనది లేక విరుద్ధమైన ఫలితానికే దారితీస్తున్నవి. మానవులలో ప్రవేశించి, వారిని ముందుకు నడిపేది ఒక మహాశక్తి. ఎంతోకాలం నుంచే ఈ తిరుగుబాటుకు (జాతీయ ఉద్యమం) భూమిక తయారుచేశాను. ఇప్పుడు సమయం సమీపించింది. దీనిని సఫలీకృతం చేయటానికి నేనే దీనిని నడుపుతాను.

నేనే మిమ్మల్ని నడుపుతున్నాను. మీరేం భయపడకండి. నిన్నే పనికోసం జైలుకి తీసుకొని వచ్చానో అందులోనే నిమగ్నుడవై ఉండు. నీవు విడుదల అయిన తర్వాత ఎన్నడూ భయపడకు. జంకు గొంకు విసర్జించు. ఈ పని అంతా చేస్తున్నది నేనే. నీవు కాదు. మరెవరూ కాదు. గాన ఎన్ని కాలమేఘాలు ఎదురొచ్చినా, ఎన్ని ప్రమాదాలు, బాధలు, కష్టనష్టాలు ఎదుర్కొనవలసివచ్చినా ఈ జగత్తులో అసాధ్యమంటూ ఏదీలేదు. నేను వాసుదేవుడిని. నేనే నారాయణుడిని. నేనే వ్యాపించి ఉన్నాను. ఈ తిరుగుబాటులోనూ నేను వ్యాపించి ఉన్నాను. నేను అనుకున్న పనికి ఎవరు ఎంత ఉద్దేశించినా వ్యతిరేకించలేరు. నేను చేద్దామనుకున్న పనిని ఏ మానవశక్తి నిలుపజాలదు”

**హిందూధర్మమే భావిలో విశ్వధర్మం**

“హిందూధర్మమే భవిష్యత్తులో విశ్వధర్మ మవుతుంది” అంటూ అరవిందులు “హిందూ జాతి ఎంతో శ్రమించి పరిరక్షించుకున్నది గాబట్టే ఇది హిందూ ధర్మమయింది. ఆసేతు హిమనగ పర్యంతమైన ఈ విశాల ద్వీపకల్పంలో, సనాతనమైన ఈ పవిత్రభూమిలో అనేక యుగాలుగా ఆర్యజాతి సంరక్షణలో ఇది పుష్టిగాంచింది. ఈ ఆర్య జాతి దీనిని రక్షించుకున్నది. ఒక్క దేశపు గోడల మధ్యనే పరిమితమయ్యే ధర్మం కాదిది. ప్రపంచంలో ఇక నిబద్ధమైన ఒక భూభాగంలోనే శాశ్వతంగా పరిమితం గావలసిన ధర్మం కాదు ఇది. మనం దేనినైతే హిందూ ధర్మమనుకుంటున్నామో, అదే నిజమైన సనాతన ధర్మం. ప్రపంచంలోని ప్రజలందరినీ తన ఒడిలో ఇముడ్చుకోగలిగిన ధర్మం కాబట్టే అది అమరమైన ధర్మం. విశ్వానికంతటినీ ఆవరించజాలని ధర్మం, అమరమైన ధర్మం కాజాలదు. ఒక సంకుచిత దృక్పథం కలిగి, ఇతరులను దూరదూరంగా నుంచే ధర్మం ఏదో కొంతకాలం, ఒక లక్ష్య సాధన కోసం ప్రపంచంలో నిలుస్తుంది. భౌతికతత్వంపైన అపూర్వ విజయాన్ని సాధించినది ఈ మతం ఒక్కటే. విజ్ఞాన శాస్త్రం, తత్వశాస్త్రం ముందెన్నడో ఊహించ బోయే ఊహాచిత్రాలను, కనుగొనబోయే కొంగ్రొత్త విషయాలను ముందే ప్రతిపాదించినది ఈ ధర్మమే. భగవంతుడు మనకెంతో సన్నిహితుడని మానవులకు నచ్చజెప్పి, భగవంతుని సాక్షాత్కరింపజేసుకొనుటకు ఎన్ని మార్గాలుండుటకు అవకాశముందో అన్నిటిని తనలో ఇముడ్చుకొనినది ఈ ధర్మమే. భగవంతుడు అందరి మానవులలో, అన్ని వస్తువులలో ఉన్నాడు. ఆయనలోనే మనం జీవిస్తున్నాం, ముందుకు నడుస్తున్నామనే సత్యాన్ని ప్రతిక్షణం మానవుని ముందుంచుతున్న ధర్మమే హిందూ ధర్మం. ఈ సత్యాన్ని అర్థం చేసుకొనటం, ఇందులో విశ్వాస ముంచటమే గాక, మానవుల నిత్యజీవితంలో అనుక్షణం ప్రతి చిన్న పనిలోను సమర్థత ఇచ్చేదే ఈ హిందూధర్మం. ఈ విశ్వమంతా వాసుదేవుని లీల అని ప్రబోధించేది ఈ ధర్మమే. ఈ లీలలో మనకు నిర్దేశింపబడిన పాత్రను, నిగూఢమైన ధర్మాలను, మహోన్నతమైన నియమ పాలన ద్వారా ఎంతో సమర్థవంతంగా నిర్వహించటం ఎట్లాగో చూపించేదే ఈ ధర్మం. ఈ నిత్యజీవితంలో ఏ చిన్న పనిని మితానికి దూరంగా ఉంచకుండా యావత్తు జీవితాన్ని ధర్మావలంబనగా



అరవింద ఘోష్

నిరూపిస్తూ, అమరత్వం ఏమిటో తెలియచెప్పి, మృత్యువనే యదార్థ విషయాన్ని మన మధ్య నుండి ఎంతో దూరానికి తరిమివేసేదే ఈ ధర్మం.”

హిందూధర్మాన్ని గురించి ఇంత వివరంగా సుగ్రాహ్యంగా చెప్పిన ఆధునాతన పురుషులెవరూ లేరని చెప్పినను అతిశయోక్తి గాదు.

**భారత ధర్మం యొక్క ప్రధాన సూత్రం ఏమిటి?**



నేటి ప్రపంచంలో విశృంఖలంగా విహరిస్తున్న ఆసురిక సిద్ధాంతాలను, వ్యవస్థలను హిందూధర్మం ఛత్రం క్రిందికి వచ్చి సమన్వయం చేయాలనే ఆదుర్దా కొంత మందిలో ఉంది. ఎంత నికృష్టమైన, నీచమైన భావమునైనా హిందూధర్మ సూత్రంగా చెలామణి చేయాలని కొందరు కుయత్నాలు చేస్తున్నారు. దీనివల్ల హిందూధర్మానికి మూలతత్త్వం, మూల ప్రాతిపదిక ఏమిటో ఎవరికీ తెలియకుండా ఆయోమయావస్థలో పడిపోతున్నారు నేటి ప్రజలు. భారత ధర్మం యొక్క మూలసిద్ధాంతమేమిటి? లక్ష్యమేమిటి? అనే విషయాన్ని గురించి అరవిందులు ఇలా స్పష్టీకరించారు: “భారత ధర్మం యొక్క ప్రధాన సూత్రం సమస్త చరాచర జగత్తులో సనాతనమైన ఆత్మ వ్యాప్తిగాంచి ఉందనేది. భౌతిక స్థాయిలో మానవుడు అనేక జన్మల ద్వారా ఉన్నతమైన స్థానాన్ని పొందుతున్నాడు. ఆ విధంగా పురోగమిస్తూ మానసిక స్థాయిలో విశ్వవ్యాపి సత్యాలను కనుక్కుంటూ ఉత్తమమైన, చైతన్యవంతమైన నైతిక జీవనగామిగా రూపొందుతున్నాడు. అచేతనమైన భౌతిక ప్రపంచంపై తిరుగులేని విజయం సాధించి తనలోని ఉన్నతమైన మానసిక శక్తిని మేల్కొల్పి మేధస్సుకు అతీతమైన పరిపూర్ణమైన చైతన్య శక్తితో తాను సారూప్యం పొందుతున్నాడు. ఈ లక్ష్య సాధనకే భారతీయుల సామాజిక వ్యవస్థ, తత్వశాస్త్రం, మతం, కళ, సాహిత్యం రూపొందించబడ్డాయి. ఈ ధర్మం భౌతికశక్తి వికాసాన్ని పనికిరాదనదు. కాని మానవుడు భౌతిక సుఖాలలో మత్తిల్లకుండా వీటిని అనుభవిస్తూనే వీటికతీతంగా అధిగమించే దృక్పథాన్ని మానవులకు ప్రసాదించటమే ఈ దేశ నాగరికత విశిష్ట లక్షణం. ఈ మహత్తరమైన ఆశయాన్ని సాక్షాత్కరింప చేసుకోటానికే నిరంతర కృషి సల్పుతున్నది గాన భారతజాతి ప్రపంచంలో ఒక విభిన్నమైన విశిష్టజాతిగా మన్ననగాంచుతున్నది.”

**విజిగీషు ప్రవృత్తి అవసరం**

ఈ ధర్మరక్షణకు అవసరమైతే విజిగీషు ప్రవృత్తితో, జయించి తీరాలనే మనో ప్రవృత్తితో ఇతరుల పట్ల ప్రవర్తించాలి అంటారు అరవిందులు. దీనినే ఆక్రమణపూర్వకమైన రక్షణ పథకం (Agressive defence) అని అంటూ, “ఇందులో ఒక నూతన సృష్టి చేయవలసినది ఉన్నది. మనలోని సమస్తశక్తులను కూడగట్టుకొని ఒక అజేయమైన శక్తికి రూపకల్పన చేయాలి, మన ఆధ్యాత్మికతకు విరుద్ధం కాని వాటినన్నిటిని ఇతరుల నుండి మనం గ్రహించవచ్చు. వాటిని పూర్తిగా జీర్ణింపజేసుకోవాలి. అంతటితో తృప్తిపడి ఆగిపోరాదు. వినూత్నమైన శక్తివంతమైన వ్యూహాలను పన్ని ఇతరులను వెనుకకు నెట్టటమేగాక ఇతరులపై విజయం సాధించాలని ఆక్రమణకు పూనుకోవాలి.

మన జాతి ఉనికికి అవసరమైన యెడల మన జాతిపై దురాక్రమణ జేసినవాని దేశంలోనికి జొరబడి యుద్ధం చేయడానికి జంకరాదు, అమరమైన భారత శరీర పరిపుష్టికి నూతనమైన ఆహారాన్ని, భావాలను తీసుకొని జీర్ణం చేసుకొనటమే భారతీయుల ప్రత్యేక ప్రజ్ఞ” అని అరవిందులు ఉద్ఘోషించారు. భారతీయులెన్నడూ పరానుకరణ చేయరాదని వారిలా హెచ్చరించారు: “గత తరంవారు పాశ్చాత్యుల సిద్ధాంతా లను, వ్యవస్థలను దాని సత్ప్రవృత్తితో స్వీకరించి వాటినే పునశ్చరణ చేసుకొంటూ చేసిన ఒక నిర్జీవ యత్నం భారతీయుల రాజకీయ పరిజ్ఞానానికి, వారి మేధాశక్తికి ఒక ఆనవాలు కాదు.. ఈ అయోమయ వాతావరణంలో ఒక నూతన సంధ్యాజ్యోతి, ప్రాతః సంధ్యాజ్యోతి కనుపించుతున్నది. ప్రాచీన భారత్ ఇంకా చావలేదు. తాను చెప్పదలచుకొనిన చివరిమాట చెప్పలేదు. భారత్ జీవిస్తున్నది. తనకోసమేగాక మానవజాతి కోసం కూడా తాను చేయవలసినది కొంత మిగిలి ఉంది. గాన మేల్కొల్పబడవలసినది పాశ్చాత్యుల అడుగులకు మడుగులొత్తే ఆంగ్లభావ ప్రేరితులై నిత్యం వారి ఉన్నతిని, వారి పతనాన్ని గురించి స్మరించే శిష్య బృందం గాదు; అంతః శక్తులను సమీకరించుకొని మహోన్నతమైన దివ్య ఆశయాన్ని స్మరించుకుంటూ, దివ్యశక్తిని దర్శిస్తూ, విశాలమైన ధర్మాన్ని అవగాహన చేసుకుంటూ నిరంతరంగా ముందుకు నడుస్తున్న సనాతన ధార్మిక శక్తిని జాగృతం చేయాలి” అని జాతీయ చైతన్యాన్ని కాంక్షిస్తూ పనిచేసే కార్యకర్తలను శ్రీ అరవిందులు హెచ్చరించారు.

**(జాగృతి, ఆగస్ట్ 15, 1962)**



‘ఇది నా సుందర స్వప్నం, ఇది నా ఆశల హర్మ్యం / ఇది నా జీవిత లక్ష్యం, మాతృదేశమిది నా సర్వస్వం’ అన్నారొకరు. ‘అజేయ స్వర్ణభారతం, మదీయ దివ్య నందనం / తరంతరం నిరంతరం ప్రచండ భవ్యకేతనం’ అని ఆలాపించారు మరొకరు. ఇవి వనితల, కవితల భావతరంగాలు. వందేమాతరం, జయ జయ భారత జననీ పావని, నమ హిందు మాతా, వేదధాత్రీ జ్ఞాననేత్రీ వందనమిదే జనయిత్రీ.. ఇవన్నీ భారతమాతకు సమర్చన రూపాల్లో కొన్ని. జైజై భారత మాతా, జైజై భాగ్యోపేతా/ జైజై కీర్తి సంజాతా, జైజై విమల విఖ్యాతా అన్నవారున్నారు. దేశమే దేహం, ధర్మమే ప్రాణం / ప్రతీ పౌరుడూ ఒక రక్తకణం అంటూ ఉద్బోధించిన వారూ ఉన్నారు. ఈ అన్నీ దేశభక్తి ప్రపూరితాలు. ఇంకా అక్షరాల గవాక్షాలను తెరిచిచూస్తే – ‘భరత జాతి సత్త్వమ్మును పరీక్షించ బోకుము /అది సహనానికి ఏలిక, సమరానికి కాళిక’ దృశ్యమూ కానవస్తుంది. మన స్వాతంత్ర్య మహోద్యమ రంగాన ఎందరెందరో ధీరచరితలు. వారి త్యాగ చింతన, నిస్వార్థ ప్రవృత్తి, సమయ స్ఫూర్తి అనుపమానాలు. పలు దశాబ్దాలకు ముందే మహిళామణులు తమదైన తీరున దేశ స్వేచ్ఛా గీతికలు వినిపించారు. వారిలో కొంతమందికి సంబంధించి, ఇది అక్షరార్చన, వారి ధీరోదాత్తత గురించిన సంక్షిప్త సమర్పణ.

భీమాబాయి హోల్కర్ పేరు వినే ఉంటారు. మధ్యప్రదేశ్ ప్రాంతీయురాలు. రాణి అహల్యాబాయి కుటుంబీకురాలు. అరవై ఏళ్లకు పైగా జీవనకాలం. స్వేచ్ఛా పిపాసకు తల్లి కృష్ణాబాయి ప్రథమ స్ఫూర్తి. మాతృభూమి పరిరక్షణకు ఆనాడే నడుం కట్టి పోరాటబాట పట్టారు భీమాబాయి. తిరుగుబాటు ప్రకటించి ఆ మేర బృందాలకు నేతృత్వం వహించారు. భీమ అనేది దృఢత్వానికి మారు పేరని అందరి ఎదుటా నిరూపించారు. ఆంగ్ల పాలక దమననీతికి వ్యతిరేకంగా కత్తి చేతపట్టి సమర నాదం చేశారామె. తమ ఇండోర్ ప్రాంతంపైన పాలకపక్ష కన్నుపడిందని గమనించగానే సత్వర చర్య చేపట్టారు. అలుపూ సొలుపూ లేని పోరుశక్తికి ఆమె ఉదాహరణ. తనకు పరిపూర్ణ స్ఫూర్తిదాయని మరెవరో కాదు. ఝాన్సీ లక్ష్మీబాయి! ఝాన్సీకీ రాణి.



**జంధ్యాల శరత్‌బాబు**

సీనియర్ జర్నలిస్ట్


ఝాన్సీ లక్ష్మీబాయి   భీమా బాయి   ఝల్కారీబాయి

# వీరనారీ 'త్రయం'! వందనం

తొలి పేరు మణికర్ణిక.

**పోలికలు అనేకం**

లక్ష్మీబాయి, భీమాబాయి జీవిత ఘట్టాల్లో పోలికలెన్నో కనిపిస్తాయి. లక్ష్మీబాయిది మహారాష్ట్ర. స్వస్థలం సతార ప్రాంతం. తల్లి భాగీరథి. జాతీయ, ఆధ్యాత్మిక భావనల మేళవింపు. అందరూ చిన్నప్పుడు లక్ష్మీబాయిని 'మనూ' అని పిలిచేవారు. తండ్రి సైన్యాధిపతి కాబట్టి, కుమార్తెకు కత్తిసాము, గుర్రపు స్వారీ వంటి యుద్ధ విద్యలెన్నో నేర్పించారు. అటు తర్వాత ఆమెకు ఝాన్సీ పట్టణ నేతతో వివాహం అయినందునే, ఝాన్సీ అనే పేరు జత చేరింది. పుట్టిన బిడ్డ కొన్ని రోజులకే తిరిగి రాని లోకాలకు తరలివెళ్లడంతో, బంధువుల్లోని ఒక అబ్బాయిని దత్తత తీసుకున్నారు. అనంతరం మరికొన్ని రోజులకే ఆమెకు పతీవియోగం.

అప్పట్లో బ్రిటీషియుల శాసనాల ప్రకారం, రాజ్యాధిపతి మగసంతానం లేకుండా మరణిస్తే రాజ్యమూ పోయినట్లే! 'ఇదేం నిబంధన? ఝాన్సీ ప్రాంతాన్ని మీకు నేనెందుకు అప్పగించాలి' అన్నదే లక్ష్మీబాయి సూటిప్రశ్న. దీనికితోడు ఆంగ్లేయుల కుటిలనీతి, దమనకాండ, పాలనా తంత్రం ఆమెలో నిరసన జ్వాలలు రగిలించాయి. రణసీమలోకి దిగి శత్రుసేనను తరిమికొట్టారు. తదుపరి పరిణామాలతో, తన సేన గ్వాలియర్‌కు చేరుకుంది. అక్కడే భీకరపోరు కొనసాగింది. వీరమరణం సంభవించింది. అప్పుడు ఆమెకు మూడు పదుల వయసైనా లేదు. అందుకే ఝాన్సీ, గ్వాలియర్ – రెండు ప్రదేశాల్లోనూ ఆ రాణి ప్రతిమలు ఏర్పాటయ్యాయి. ఎంతో ధీశాలి, యుద్ధనీతి కోవిదురాలు కాబట్టే తదుపరి కాలంలో స్మారక చిహ్నాలనేకం నెలకొన్నాయి. తనది పరిపూర్ణ నారీతత్వం. క్రియాశీలతకు ప్రబల తార్కాణం. జయభారతికి ప్రియపుత్రిక. 'ఒక వంకన బిడ్డ చూడు, ఒక వంకన ఖడ్గమాడు' అనేలా సమరశీలత. రణమున రయమున వెళ్లే హయమున ఆమె విజృంభణ శూరత. లక్ష్మీబాయికి, భీమాబాయికి జీవన క్షేత్రంలో కొన్ని సంఘటనల రీత్యా పోలికలున్నాయి. ధీరగుణంలో ఇద్దరూ ఇద్దరే. వారికి వారే సాటి. లక్ష్మీబాయి కుమారుడూ – పుట్టిన కొన్ని రోజులకే అస్తమించాడు. ఆనందరావు అనే బాలుడిని దత్తత తీసుకున్నారు లక్ష్మీబాయి దంపతులు. అటు తర్వాత కొంత కాలానికి ఆమె భర్త కూడా కాలం చేశారు. రాజ్య నిర్వహణ బాధ్యత అంతా ఆమెదే అయింది. వారసుడి ఎంపిక... దత్తతతో కుదరదంటూ బ్రిటిష్ పాలకులు అడ్డుపడ్డారు. తమ సామ్రాజ్యంలోకి ఝాన్సీ నిర్వాహక ప్రాంతాన్ని కలిపేసుకోవాలని ఎత్తుగడవేశారు. అందువల్లనే లక్ష్మీబాయి రణశంఖం పూరించాల్సి వచ్చింది. స్వాతంత్ర్య పరిరక్షణ కోసమే ఆమె ఉద్యమ పథాన్ని ఎంచుకుని వీరనారిగా చరిత్రపుటల్లో నిలిచింది.

**దీక్షా దక్షతలకు ప్రతీకలు**

ఆ ఇద్దరు నారీమణులదీ ఏకైక దీక్ష. స్వధర్మ పరిరక్షణ కోసమే వారి పట్టుదల. సాహసంతో పరాక్రమించడమే లక్ష్మీబాయి, భీమాబాయిలకు తెలుసు. ఎదురు నిలిచి పోరాడితేనే సంకెళ్లు తెగుతాయని సేనలను ఇద్దరూ ఉత్సాహపరిచారు.

*మాతృదేశ సంరక్షణకే మానవుండు*<br>
*త్యాగియై జీవితము వినియోగపరచు*<br>
*అట్టి ధీరాత్ముడే పూజ్యుడతని జన్మ*<br>
*సార్థకంబగు – నిస్స్వార్థ చరితుడతడు*<br>
*ఇవే ఉద్బోధలు వీర నారులకూ వర్తిస్తాయి.*<br>
*ధరణీతలి దద్దరిల్ల*<br>
*భరతభూమి జృంభించును*<br>
*యుద్ధ సిద్ధమై శత్రు*<br>
*వ్యూహమ్ములు ఛేదించును*

అనేలా ఇరువురూ కదనభేరిని మారుమోగించారు.

'విజయీభవ విజయీభవ వీరభటా!' అంటూ పురుషులు, మహిళలను సంగ్రామ రంగాన నిలిపారు. ప్రత్యేక దళాలుగా ఏర్పాటుచేసి, ప్రత్యర్థి వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రూపొందించి, మడమ తిప్పని రీతిన పోరాటం కొనసాగించారు.

*వీరభరిత విస్ఫారిత*<br>
*విజయశౌర్య వాహినివై*<br>
*ధర్మబలాన్వితుడవై*<br>
*స్వాతంత్ర్య రక్షణాంకితుడవై*

*బరిలోకి దూకాలని* స్త్రీ పురుషులిరువురినీ కర్తవ్యోన్ముఖులుగా చేశారు. 'ఇది స్వతంత్ర సంగ్రామము, స్వరాజ్య మహాధ్వరము / ఆత్మరక్ష రణఫలమ్ము, అరిరక్షణ యజ్ఞఫలము' అంటూనే స్వేచ్ఛా పిపాసను సేన నరనరాన రగిలించారు.

*ధర్మచక్ర జయపాతక*<br>
*ధరించి పురోగమించు*<br>
*వీరసైన్య విక్రమాంక*<br>
*విస్ఫారకులై రారండీ...* అంటూ యువతను ఆహ్వానించారు. లక్ష్మీబాయి, భీమాబాయితోపాటు ఝల్కారీ బాయి గురించీ మనం ఈ స్వాతంత్ర్య ఉత్సవ సందర్భంలో స్మరించి తీరాలి. ఝాన్సీ లక్ష్మీబాయి సేనలోని వనిత విభాగానికి కీలక బాధ్యత వహించిందీమె. బుందేల్ ఖండ్ ప్రాంతీయులకు మరపురాని వీరనాయిక. ఝాన్సీ ప్రాంతంలోని ఒక చిన్న పల్లెటూరు తనది. వ్యవసాయ కుటుంబం. పిన్న వయసులోనే తల్లిని కోల్పోయింది. తండ్రి నుంచి ఆత్మరక్షణ, యుద్ధ విద్యలు అభ్యసించింది. తన సేన ఆయుధ విభాగంలోని వ్యక్తిని వివాహం చేసుకుంది. ఝాన్సీ లక్ష్మీబాయి సారథ్యంలోని 'దుర్గావాహిని'కి నాయకురాలిగా అనంత శక్తి సామర్థ్యాలు కనబరచింది. ఒక సందర్భంలో ఆమె లక్ష్మీబాయి రూపంలా అనిపించేది. విజయమో వీర స్వర్గమో అనే నినాదంతో నేటికీ విఖ్యాతగా వనితా లోక జేజేలు అందుకుంటోంది ఝల్కారీబాయి.

భారత ప్రథమ మహాసంగ్రామం అనగానే స్ఫురించే ఈ ధీరనారీమణులు ప్రత్యర్థి పక్షాల నుంచి సైతం ప్రశంసలు అందుకున్నవారు. సకల వనితా ప్రపంచానికీ మార్గదర్శకులు.

*లోకైక ప్రతిభా ధురంధరీ! నవలోక*<br>
*ప్రభాతత్వమా*<br>
*నీ కర్తవ్య పరాయణత్వము జనానీకమ్ము*<br>
*చేపట్టులే!*<br>
*శ్రీకారమ్మయి భారతోర్వి భువన శ్రేయమ్ము*<br>
*సాధించులే!*<br>
*సాకల్యముగ నీవు నిల్పిన జనస్వామ్యము*<br>
*వర్ధిల్లులే!*

అంటూ రాజీ అన్నది తెలియని స్థిరసంకల్పుల వీరనారీత్రయానికి కైమోడ్పులర్పిద్దాం. ఈ ముగ్గురి సాహస ప్రవృత్తి, సంకల్ప శక్తి తరతరాలకీ ఆరాధ్యనీయాలు, ఆదర్శప్రాయాలు. ★




# నిజాం రాజ్యంలో సిగ్గు

వరంగల్ పక్కనే ఉన్న కుగ్రామం నుంచి రాత్రివేళ రహస్యంగా బయలుదేరిందా సమూహం. ఎలా తెలిసిందో! రజాకార్ మూక వచ్చి దాడి చేసింది. ఆ సమూహంలో 13 ఏళ్ల బాలిక లక్ష్మి. ఒక రజాకార్ అత్యాచారం చేయబోయాడు. అప్పటికే దారుణంగా గాయపడిన ఆ గుండెలోకి మరొక తూటా దిగింది. కొన ఊపిరితోనే ఆ బాలిక తనను పాడుచేయ బోయిన ఆ రజాకార్‌ను తీవ్రంగా ప్రతిఘటించింది. కాఫిర్ కె లడకీ అంటూ కాల్చేశాడా రజాకార్. "బాబా.. బాబా!" అంటూ పిలిచి చనిపోయిందా బాలిక. ఆ రజాకార్ చీకట్లోనే కళ్లు విప్పారించి చూశాడు. ఆమె.. హమీదా అని గుర్తించాడు. ఇతడి పేరు రహమాన్. వెంటనే అతని వెనుక ఒక తుపాకీ తూటా దిగిపోయింది. కానీ అది ఆ బాలిక బాబా అంటూ పిలిచినప్పుడు గుండెను తాకిన దాని కంటే తీవ్రమైనదేమీ కాదు. లక్ష్మి... హమీదా.. రహమాన్ ఎవరు వీరు? ఈ కథ అదే చెబుతుంది, వినగలరా?

నిజాం నుంచి తెలంగాణ నేల విముక్తి కోసం నెత్తురు ధారపోసిన పూర్వుల త్యాగాన్ని తలచుకుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆనాడు ఎంత చీకటి రాజ్యమేలిందో తల్చుకుంటే గుండె చెదిరి పోతుంది. అలాంటిదే ఈ కథ. ఆ సాయుధ రైతాంగ పోరాటమంతా దృశ్యాలు దృశ్యాలుగా కళ్ల ముందు కదిలి రక్తం పొంగిపోతుంది. పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఈ పోరులో ఎంత నలిగిపోయారో తెలియజేప్పే వాస్తవకథ 'చీకటిరాజ్యం'. అనేక ప్రక్రియల్లో సాహిత్య సృజన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అడ్లూరి అయోధ్యరామకవి రచన. వరంగల్ జిల్లా, తాటికొండ గ్రామంలో 1922లో జన్మించిన అడ్లూరి తాను చూసిన క్రూర రజాకార దాడులను అక్షరీకరించారు.

రజాకారుల నాయకుడు కాశీం రజ్వీ సైన్యం అతని మాట తప్ప ఎవరి మాటా వినదు. ఎప్పుడు ఏ గ్రామంపైబడి తగలబెట్టి ప్రజలను చంపి దోచుకుంటుందో ఎవరికీ తెలియదు. ఓ రాత్రి 'అల్లాహో అక్బర్... నారాయే తక్బీర్... మారో ... లగావో... షాహె ఉస్మాన్ జిందాబాద్... జలావ్' అని నినాదాలు చేసుకుంటూ వచ్చి వరంగల్ ప్రక్కన గల ఒక చిన్న కుగ్రామానికి రజాకారులు నిప్పుపెట్టారు. ప్రజలు ప్రాణాలు చేత బట్టుకుని తలదాచుకోవడానికి చీకట్లో చెట్టుకొకరు పుట్టకొకరు పరుగెడుతున్నారు. 'మారో... మారో' అరుపుల నడుమ తుపాకులు పేలాయ్. పరుగెడుతున్న ఇద్దరు పెద్దగా అరచి నేలకూలారు. 'పకడో.. లావ్' అని నిజాం సామ్రాజ్య రక్షణ దీక్షాధరుడు రజాకార్ నాయకుని కంఠం అరచింది. ఆ ఇద్దరు సాయన్న, మైసన్న.

సాయన్నను, మైసన్నని వారి మెడ చుట్టూ కట్టుకున్న రుమాలలోనే కాళ్లు చేతులు కట్టి నాయకుని దగ్గరకు తెచ్చారు రజాకారులు. నాయకుని ఆజ్ఞ అయ్యింది. 'అల్లాహో అక్బర్...నారయ తక్బీర్' కాలుతున్న గుడిసెల పైకి విసిరారు. కొన ఊపిరితో ఉన్న మైసన్న, సాయన్నల శరీరాలను చూస్తూ, 'ఇదే బాధ్యతాయుత ప్రభుత్వం' అంటూ మంటలను చూస్తూ రజాకార్లంతా ఆనందంగా అరుచుకున్నారు. మళ్లీ నాయకుడి హుకూమైంది. త్వరత్వరగా లూటీ జరిగింది. మోయ గలిగినంత సర్దుకొని, మిగిలినవి అగ్నికి ఆహుతి చేయాలి. గుడిసెల మంటలు



తగ్గుతున్నాయి. లూటీ పని త్వరగా పూర్తి చేశారు రజాకారులు.

రజాకారులు గ్రామాల మీదపడి రాక్షస కాండతో చెలరేగి పోతున్నకాలం. ఆ దాడులను ఎదుర్కోవ డానికి ప్రజలు గ్రామ రక్షక దళాల్ని (స్వయ సేవకులను) తయారు చేసుకున్నారు. రజాకారుల దాడి ఎప్పటికైనా తప్పదని అనుమానంతో ప్రజారక్షక దళ సభ్యులు గ్రామీణులను ముందు నుండి హెచ్చరి స్తూనే ఉన్నారు. ఒకవేళ రజాకారుల దాడి జరిగితే ఈ పిల్లల్ని, పెద్దల్ని జనాలను ఏమి చేయాలన్నదే పెద్ద ప్రశ్న. దానికోసం గ్రామానికి రెండు పర్లాంగుల దూరంలో గుట్టల దరి ఓ స్థలాన్ని ఎంపిక చేసుకు న్నారు. దాడి జరిగితే అక్కడ నుంచి సులువుగా తప్పించుకోవచ్చును. అందుకే గ్రామ రక్షక దళం సభ్యులు అక్కడే మకాం ఉంటున్నారు. వారి నాయకుడు రాంచందర్. ఈ వార్త రజాకారులకు తెలిసింది.

గుట్ట ప్రక్క స్వయంసేవక శిబిరంపై ఆ రాత్రి దాడి చేయాలని రజాకారులు నిర్ణయించుకున్నారు. వారి రాకను ముందుగా కనిపెట్టిన స్వయంసేవక దళం వారు రజాకారులను దారి మధ్యలోనే అడ్డగిం చారు. ఉభయులకు జరిగిన కాల్పులలో ఆరుగురు రజాకారులు నేలకొరిగారు. ఇంక అధికారి ఆజ్ఞలను కూడా లెక్క చేయకుండా మిగతా రజాకారులు బూట్లు విప్పి చేత్తో పట్టుకుని వెనక్కు పరుగులు తీశారు. విధి లేక వారి నాయకుడు కూడా వారి వెనుక పరుగెత్తాడు. పడిపోయిన రజాకారుల శవాలను తీసుకుపోవడానికి కూడా అవకాశం లేకపోయింది. స్వయంసేవక దళాలు ఆరు తుపాకులూ, నూట అరవై తూటాలు లాక్కొని ఆ రహస్య స్థలానికి చేరుకున్నారు. పక్కనే రక్షణకై తవ్విన కందకంలో రజాకారుల శవాలను పూడ్చి స్వయంసేవకులే అంత్యక్రియలు పూర్తి చేశారు. రజాకారులకు ఆ రాత్రి జరిగినంత పరాభవం ఎన్నడూ జరగలేదు.

రజాకారులకు నాయకునిపై గల భయంతో గుండెలు, కోపంతో మెదళ్లు కంపించసాగాయి. ఆ వేడి మీద కసితో హుటాహుటీన వచ్చి ఈ చిన్న గ్రామంపై దాడి చేశారు. గ్రామం వెలుపల కాపలా ఉన్న గ్రామ రక్షకదళం ఈల ఊదడం, ఊరి మొగనే ఉన్న గౌరమ్మ కొంప తగులబడి పోవడం, రజాకారుల

# పడిన ఆ చీకటి రాత్రి



**కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

> చీకట్లను చీల్చుకుని నలుములలకూ చెదిరిపోయిన వారంతా ఎవరి ముట్టుకు వారు గుట్టల్లో వైపు బయలుదేరారు. పసిపాపలు కేరు మంటున్నారు. ఈ అరుపులు విని రజాకారులు అటువైపు రావచ్చని ఆ శబ్దం వినిపించకుండా వారి నోర్లు మూసేశారు తల్లులు. ఇంతలో మల్లయ్యకు గౌరమ్మ, లక్ష్మీ కనిపించలేదు. చీకట్లో మల్లయ్య వాళ్లకోసం వెదకసాగాడు. వృద్ధురాలు దారిలో ఎక్కడైనా పడిపోయిందేమో, ఆమె వెంట లక్ష్మి ఉండిపోయిందేమో అనుకుంటుండగా వాళ్లు ఇద్దరూ వచ్చేశారు.

తుపాకీ గుండుకు మైసన్న, సాయన్న బలి కావడం ఒకదాని వెంట ఒకటిగా ఒకేసారి జరిగిపోయాయి. రజాకారుల గుంపు తుపానులా ఒకేసారి వచ్చి గ్రామం మీద పడటంతో గ్రామీణులకు ఏమిచేయాలో తోచలేదు. చెల్లాచెదురైపోయారు. పది నిమిషాలు వ్యవధి ఉన్నా ఎదిరించే వాళ్లే. ఆ మాత్రం సమయం కూడా చిక్కలేదు గ్రామానికి. రక్షకదళంలో గల మల్లయ్య, మైసన్న, శాయన్నలలో మైసన్న, సాయన్నలు రజాకారుల తుపాకీ గుళ్లకు బలై పోయారు. దీనితో గ్రామ ప్రజల్లో ధైర్య సాహసాలు దిగజారిపోయాయి. గుట్ట దగ్గరున్న శిబిరం చేరేవరకు వారికి ప్రాణాలు కుదుట పడలేదు.

చీకట్లను చీల్చుకుని నలుమూలలకూ చెదిరి పోయిన వారంతా ఎవరి మట్టుకు వారు గుట్టలవైపు బయలుదేరారు. పసిపాపలు కేరు మంటున్నారు. ఈ అరుపులు విని రజాకారులు అటువైపు రావచ్చని ఆ శబ్దం వినిపించకుండా వారి నోర్లు మూసేశారు తల్లులు. ఇంతలో మల్లయ్యకు గౌరమ్మ, లక్ష్మి కనిపించలేదు. చీకట్లో మల్లయ్య వాళ్లకోసం వెదకసాగాడు. వృద్ధురాలు దారిలో ఎక్కడైనా పడిపోయిందేమో, ఆమె వెంట లక్ష్మి ఉండిపోయిందేమో అనుకుంటుండగా వాళ్లు ఇద్దరూ వచ్చేశారు. మల్లయ్యకు లక్ష్మి, గౌరమ్మ అంటే ప్రాణం.

శిబిరంలో స్వయంసేవకుల నాయకుడు రామచందర్. ప్రజలకు ఎన్నో రకాలుగా చెప్పాడు, 'ఇక్కడే ఉండి కలిసికట్టుగా పోరాడదామని'. ఎంత చెప్పినా తాము మాత్రం యూనియన్ ప్రాంతాలకు పోయి తలదాచుకోవాలనుకున్నారు. కారణం తిండి గింజలు, బట్టలు, ఇల్లూ అన్నీ తగులడి పోయాయి. చివరకు పశువులను కూడా మంటల్లో వేశారు, పశువులకంటే తుచ్ఛులయిన రజాకారులు. చివరిగా రామచందర్ అడిగాడు, 'మీరంతా యూనియన్ ప్రాంతానికే వెళ్లి తలదాచుకోదల్చుకున్నారా?' అని. వారంతా ముక్తకంఠంతో యూనియన్ ప్రాంతానికే వెళ్ల నిశ్చయించినట్లు చెప్పారు.

రామచందర్‌కు ఇక గత్యంతరం లేదు. రక్షణకై పదిమంది స్వయంసేవకులని తీసుకుని వీరిని సరిహద్దు దాటించి యూనియన్ ప్రాంతానికి చేర్చడానికి నిశ్చయించాడు. శిబిరంలో ఉన్న రొట్టెలన్నింటిని మూట గట్టించాడు. ఆ క్షణమే అంతా ప్రయాణం కావాలన్నాడు. కారణం, పగలు మండు టెండలో ప్రయాణం అసాధ్యం. కాబట్టి రాత్రే బయలుదేరాలి. ఆ రాత్రంతా నడిచిన గౌరమ్మ కళ్లు తేలేసింది. రామచందర్‌ను, మల్లయ్యను పిల్చి లక్ష్మి నెట్లాగైనా సరిహద్దులు దాటించమని అప్పగించి ప్రాణం వదిలేసింది. అక్కడింక మమకారాలు, హృదయాలు పనికిరావు. గౌరిని సమాధి చేసి రామచందర్ దళం బయలుదేరింది.

లక్ష్మి అని గౌరి పెట్టిన ఆ బాలిక అసలు పేరు హమీదా. గౌరి ఇంటి పక్కనే ఉండేవారు. తండ్రి రహమాన్ ఓ తొమ్మిది నెలల క్రితం ఊరు వదలి పోయాడు. రజాకారులలో కలిసిపోయాడని వినికిడి. మళ్లీ ఏనాడూ ఇంటికి రాలేదు. హమీదా తల్లి నాలుగు నెలల క్రితం బెంగతో చనిపోయింది. పోతూ పోతూ హమీదాను గౌరికి అప్పగించింది. గౌరి హమీదాను మనుమరాలుగా చూసుకుంటూ 'లక్ష్మి' అని పేరు పెట్టి పిలుస్తూ ఉండేది. గోదావరి ఇంకా పరుగు దూరంలో ఉంది. గోదావరి దాటితే యూనియన్ ప్రవేశం.

అక్కడ రజాకారులు లేరు. స్త్రీలను అవమాన పరచడం, ఇళ్లు తగులబెట్టడం, హింసాయుత పాలన లేదు. స్వతంత్ర వాయువులు పీల్చడానికి కాంది శీకులంతా ఉత్సాహంగా అడుగులు వేస్తున్నారు. ఇంతలో ఆ చీకట్లో ఎక్కడి నుండి వచ్చారో "నారాయే తక్బీర్! అల్లా హో అగ్బర్" అని కేకలు వేస్తూ, గుర్రాలపై నుండి సవారీ చేస్తూ కాల్పులు జరిపారు. తుపాకీ మోతలో ఎవరెవరు నేల కొరిగారు, ఏమైపోతున్నారో అర్థం కాలేదు.

లక్ష్మికి 13 ఏళ్లు. ఏపుగా కనపడుతుంది, కాంది శీకులందరిలోకి అందగత్తె. ఆ లక్ష్మి కోసమే గౌరి ఇంతకాలం బతికింది. ఆరునెలల క్రితమే ఒక్కగాను ఒక్క కొడుకు పోలీసు తూటాలకు బలి అయినప్పుడే ప్రాణం పోవాలి. కాని లక్ష్మి మీద మమకారంతో బ్రతికింది.

రామచందర్ అతని అనుయాయులు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. కాందిశీకులంతా చెల్లాచెదురైయ్యారు. లక్ష్మి కెవ్వుమంది. ఒక రాక్షస రజాకారు నాయకుని చేతిలో చిక్కింది.. "చుప్ చుప్".. చీకట్లో శబ్దాలు. రజాకార్ కంఠం నుండి శబ్దం. ఆ కంఠ ఎంత కర్కశమైన దయినా దానిలో లక్ష్మికి ఏవో పూర్వస్మృతులు వినవస్తున్నాయ్. ఆశతో రాని కంఠాన్ని విడిపించుకుని "బాబా, బాబా" అని మూల్గింది.

రజాకార్ రక్తదాహం ఉపశమించింది. బాబా అంటూ లక్ష్మి వాలిపోయింది. "కాఫర్ కే లడకి" అన్నాడు కాని కంఠం జ్ఞాపకం వస్తున్నది. ముఖం మీద ముఖం పెట్టి ఆ చీకట్లో చూశాడు. ఏదో స్మృతికి వస్తున్నది. హృదయం కొట్టుకుంటుంది. రజాకార్ రాక్షస గుండెలో కూడా రక్తం కరిగింది.

"హమీదా..." తొమ్మిది నెలల క్రితం పూర్వం కడసారి చూసిన తన ముద్దు బిడ్డ హమీదా. ఇప్పుడు ఈ అడవిలో, ఈ చీకట్లో ఒక సైతాన్‌కు బలియా... అల్లా... యా అల్లా అంటూండగా వెనుక నుండి పేల్చిన తుపాకీ దెబ్బకి రహమాన్ నేల కొరిగాడు.

యూనియన్ ప్రాంత శిబిరం గాయపడ్డ కాంది శీకులతో నిండిపోయింది. స్వయంసేవకులంతా హమీదా అంత్యక్రియలకు సన్నాహం చేస్తున్నారు.

అడ్లూరి అయోధ్యరామకవి చీకటిరాజ్యం కథ గురించి రాస్తూ విమర్శకుడు వాసిరెడ్డి నవీన్ తెలంగాణ విముక్తి పోరాట కథలు చారిత్రకంగా ఎక్కడా నమోదు కాలేదు అంటాడు. చీకటిరాజ్యం కథలో అనాథ అయిపోయిన హమీదాను లక్ష్మి అనే పేరుతో ఎంతో అల్లారు ముద్దుగా చూసుకుంటున్న ఆమెను తండ్రి రహమాన్ రజాకారుగా మారి తన గారాల పట్టిని తానే చంపడం ఎంతో హృదయ విదారకరం. మతోన్మాదం ఖరీదు ఓ కుటుంబం సర్వ నాశనమైంది. ఇది కథే కాని, ఒక నిజానికి అక్షర రూపం. అడ్లూరి అయోధ్య రామకవి ఈ విషయాలను బుర్రకథగా చెపుతూ ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ ఉండేవాడు. ★



# దగాపడ్డ విద్యార్థి కో

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హైదరాబాద్‌లో కదం తొక్కింది. తెలంగాణలో విద్యారంగ సమస్యలపై సమర శంఖాన్ని పూరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బెంబేలెత్తించేలా భారీ బహిరంగ సభను నిర్వహించింది. కేసీఆర్ సర్కారును ఆలోచనలో పడేసింది. గతంలో ఏ విద్యార్థి సంఘం నిర్వహించని రీతిలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో పెద్దఎత్తున సభ నిర్వహించింది. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏబీవీపీ శ్రేణులు తరలిరావడంతో ఆ మైదానం కిక్కిరిసిపోయింది. ఓ రాజకీయ పార్టీ తరహాలో ఏబీవీపీ భారీ బహిరంగ సభ నిర్వహించడం, విద్యారంగ సమస్యలపై పోరుకు సై అనడం విద్యార్థి వర్గాల్లో జోష్ నెలకొంది. అయితే, పూర్తి రాజకీయ రహితంగా కేవలం విద్యార్థి సమస్యల చర్చకు, విద్యారంగంలో సమస్యలను ఎత్తిచూపేందుకే నిర్వాహకులు ఈ సభను వినియోగించుకోవడం గమనార్హం.**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేతలు, విద్యార్థులు కదం తొక్కారు. 'దగా పడ్డ తెలంగాణ విద్యార్థి మార్పు కోసం మరో ఉద్యమం' అంటూ కదనభేరి పేరుతో పరేడ్ గ్రౌండ్స్‌లో ఆగస్టు 1వ తేదీన భారీ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించారు. ఈ సభకు దాదాపు 50 వేల మంది ఏబీవీపీ కార్యకర్తలు తరలివచ్చారు. రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణ కోసం, అవినీతి రహిత తెలంగాణ నవ నిర్మాణానికి పదం పదం కలిపి కదనభేరీని మోగిద్దామని ఈ సభ వేదికగా ఏబీవీపీ తెలంగాణ విభాగం పిలుపునిచ్చింది. ఏబీవీపీ పోరాటంతో నాడు ఎన్నడో గుజరాత్‌లో అధికారాన్ని పోగొట్టుకున్న కాంగ్రెస్ ఇంతవరకు మళ్లీ అక్కడ గద్దె నెక్కలేదు. అలాంటి ఉద్యమమే తెలంగాణలో చేస్తామని, ఏ పార్టీకో మేం బీ టీం కాదని, ప్రభుత్వాలు ఏవైనా విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక పోరాటాలు చేస్తామని, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వ తీరుపైనా ఆందోళన చేసిన నేపథ్యాన్నీ విద్యార్థి పరిషత్ గుర్తు చేసింది.

**వంద వైఫల్యాలపై ఛార్జ్‌షీట్**

రాష్ట్ర ప్రభుత్వ వంద వైఫల్యాలపై ఈ బహిరంగ సభలో ఏబీవీపీ నాయకులు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అరకొర ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నదని, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన వాగ్దానం వమ్ము అయ్యిందని సభ ఆక్షేపించింది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను ఆడుకుంటున్నదని ఆరోపించింది. లీకేజీలు, ప్యాకేజీలతో కేసీఆర్ కుటుంబం రాజభోగాలు అనుభవిస్తున్నదని, మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడుదామని ఏబీవీపీ పిలుపునిచ్చింది. కేసీఆర్ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ఏబీవీపీ పని చేస్తుందని, విద్యార్థుల సమస్యలపై పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని





సుజాత గోపగోని, 6302164068

పదేళ్లలో తెలంగాణ సర్కారు విద్యారంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో కూర్చొని కుటుంబ ప్రగతిని మాత్రమే సాధించారని ఏబీవీపీ ఆర్గనైజేషనల్ జాతీయ సెక్రటరీ ఆశీష్ చౌహాన్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల నియామకం ఎందుకు చేపట్టట్లేదని ఆయన ప్రశ్నించారు.

# సం మరో ఉద్యమం

ఏబీవీపీ జాతీయ, రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు. ఏబీవీపీ ఆర్గనైజేషనల్ జాతీయ సెక్రటరీ ఆశిష్ చౌహాన్, జాతీయ జాయింట్ సెక్రటరీ బాలకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యాజ్ఞవల్క్య శుక్లా, సీడబ్ల్యూసీ సభ్యుడు శ్రవణ్ బి. రాజ్, జాతీయ కార్యదర్శి అంకితా పవార్ సహా రాష్ట్రానికి చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ నేతలు మురళీధర్ రావు, మనోహర్ రెడ్డి, ఈటల రాజేందర్ సహా పలువులు ఈ సభకు హాజరయ్యారు.

**రాష్ట్రంలో విద్యామాఫియా:యాజ్ఞవల్క్య**

తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థను మాఫియాగా మార్చిందని ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యాజ్ఞవల్క్య శుక్లా ఆరోపించారు. విద్యాలయాలను సమస్యల నిలయంగా మార్చిన ఈ సర్కారు అవసరం లేదని, విద్యార్థుల పక్షాన నిలిచే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తుండగా, తెలంగాణలో మాత్రం అవినీతి రాజ్యం ఏలుతుందని అన్నారు. తెలంగాణ విద్యార్థి లోకం సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతుందని, ఆయనను ప్రగతిభవన్ నుంచి తరిమికొట్టే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కార్పొరేట్ కళాశాలలను పొలిమేర నుంచి తరిమేస్తామన్న కేసీఆర్.. కానీ ఇప్పుడు వారికే అండగా నిలుస్తున్నారన్నారు. బీఆర్ఎస్.. భ్రష్టాచార్ రాష్ట్ర సమితిగా మారిందని, లిక్కర్ స్కామ్ ద్వారా ఆ పార్టీ నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా రంగాన్ని పూర్తిగా నాశనం చేశారని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ధ్వజమెత్తారు.

**కుటుంబానికే ప్రాధాన్యం: ఆశిష్ చౌహాన్**

పదేళ్లలో తెలంగాణ సర్కారు విద్యారంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో కూర్చొని కుటుంబ ప్రగతిని మాత్రమే సాధించారని ఏబీవీపీ ఆర్గనైజేషనల్ జాతీయ సెక్రటరీ ఆశీష్ చౌహాన్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల నియామకం ఎందుకు చేపట్టట్లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్, ఇప్పుడు దేశం మీద పడబోతున్నారని, ఆయన పతనం ఈ సభతోనే ఆరంభం అంటూ ఆశీష్ మండిపడ్డారు.

జాతీయ కార్యదర్శి అంకితా పవార్ మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక, పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20 వేల టీచర్ల పోస్టుల భర్తీ వెంటనే చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. వెంటనే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి లక్షా 91 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బకాయిపడ్డ విద్యార్థుల మెస్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**డిమాండ్ల నివేదన**

ఈ సభ ద్వారా ఏబీవీపీ పలు డిమాండ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం ముందు ఉంచింది. రాష్ట్రంలో మూతబడిన 8 వేల 624 పాఠశాలలను తక్షణమే తిరిగి ప్రారంభించాలని, తెలంగాణ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, బకాయిలు పడ్డ 5 వేల 300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి, లక్షా 91 వేల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసింది. అంతేకాదు, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 75 శాతం బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని సర్కారుకు ఈ సభ అల్టిమేటం జారీ చేసింది.

**ప్రవాస భారతీయుల మద్దతు**

పూర్వ విద్యార్థులు, ప్రవాస భారతీయులు (అమెరికా) ఏబీవీపీ కదనభేరికి పూర్తి మద్దతు తెలిపారు. విలాస్‌రెడ్డి జంబుల, శ్రీకాంత్ తుమ్మల, శ్రీనివాస్ కొంపల్లి, సంతోష్ రెడ్డి, బుచ్చన్న గాజుల, నరేందర్ గౌడ్ దోసపాటి, బాలవర్ధన్, ఆదిత్య రాయుడు, భరత్ గోలి, రామకృష్ణ, రఘువీర్, రామ్ వేముల, ప్రదీప్ కట్ట తదితరులు ఈ సభకు తమ మద్దతును తెలిపారు.

**సభ విజయంతో ఏబీవీపీలో కొత్త జోష్**

ఇటీవలి కాలంలో విద్యార్థి పరిషత్ నిర్వహించిన అద్భుత కార్యక్రమంగా ఈ సభను అభివర్ణించవచ్చు. వాతావరణం ఎలా ఉంటుందో! వర్షంతో ఎక్కడ ఆటంకం ఏర్పడుతుందోనని రాజకీయ పార్టీలు సైతం బహిరంగ సభల్ని వాయిదా వేసుకున్న పరిస్థితి నెలకొంది. కానీ, విద్యార్థి ఉద్యమాలతో అలుపెరగని పోరాటం చేస్తున్న విద్యార్థి పరిషత్ సంకల్పానికి వరుణుడు, ప్రకృతి సైతం సహకరించాయి. సభకు హాజరైన ప్రతిఒక్కరూ అద్భుతంగా మాట్లాడారు. విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపారు. నగర పోలీస్ యంత్రాంగం కూడా సభకు సహకరించిందని విద్యార్థి నాయకులు చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సభ జరిగిన నలుమూలలా ఎక్కడికక్కడ వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాధారణ ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

**రాజధాని అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై వైసీపీ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇళ్ల నిర్మాణంపై స్టే విధిస్తూ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రాజధాని మాస్టర్ ప్లాన్ మార్చివేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు, బయటి ప్రాంతాలకు చెందిన వారికి అక్కడ ఇళ్ల స్థలాలివ్వడం, ఇళ్ల నిర్మాణాలు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉండగానే, ప్రభుత్వం అక్కడ ఇళ్ల నిర్మాణానికి పూనుకోవడం విస్తృత ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, జస్టిస్ మాన వేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.**



# ఆర్-5 జోన్ ఇళ్లకు

రాజధాని అమరావతిలో ఆర్–5 జోన్ ఏర్పాటు, ఇళ్లపట్టాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సీఆర్డీఏ చట్టాన్ని సవరించి ప్రభుత్వం తీసుకొచ్చిన యాక్ట్ 13/2022, తదనంతరం జారీ చేసిన జీవో 45ని సవాల్ చేస్తూ రాయపూడి దళిత బహుజన సంక్షేమ జేఏసీ, రాజధానిలోని వివిధ గ్రామాల ప్రజలు ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పడి వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అలాగే అమరావతి భూకేటాయింపు విధానంలోని నిబంధనలకు విరుద్ధంగా సెంటు చొప్పున ఇంటి స్థలం కేటాయించేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లకు భూమిని బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 45ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. వీటిపై ఇటీవల విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం తీర్పును వెలువరించింది. అమరావతిలో స్థానికేతరులకు స్థలాల పంపిణీ ప్రభుత్వ దురుద్దేశంగా పార్టీలు పేర్కొంటున్నాయి. అమరావతిని ఉద్దేశ్యపూర్వకంగా నాశనం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని సరిగా గుర్తించక విశాఖకే ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి అక్కడి స్థలాలను ఎందుకు పేదలకు ఇవ్వడం లేదని పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఈ తీర్పుతో ప్రభుత్వ కుటిలత్వానికి ఉన్నత న్యాయస్థానం అడ్డుకట్ట వేసిందని చెబుతున్నాయి.



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**
**ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ**

**నేపథ్యం**

విభజిత ఆంధ్రప్రదేశ్‌కు విజయవాడ – గుంటూరుల మధ్య అమరావతి పేరుతో ఒక రాజధాని నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించి చట్టసభల్లో తీర్మానించింది. అమరావతి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్థానిక రైతుల నుంచి సేకరించారు. వైసీపీ అధికారంలోకి రాగానే అమరావతి ప్రణాళిక మొత్తాన్ని ధ్వంసం చేయనారంభించింది. మూడు రాజధానులని చెప్పి ప్రజల్లో వేర్పాటువాదం తీసుకువచ్చింది. ఆర్–5 జోన్ పేరిట మరో కుట్రకు తెరలేపినట్లు పార్టీలు ఆరోపిస్తున్నాయి. రాజధానిలోని పారిశ్రామిక జోన్‌ను ఎంచుకుని దానిని ఆర్ 5గా సృష్టించింది. అందులోని ఐనవోలు, నవులూరు, కృష్ణాయపాలెం, కురగల్లు, బోరుపాలెం, పిచ్చుకలపాలెం, నెక్కల్లు, అనంతవరం, నిడుమర్రు, మందడం గ్రామాల్లో 1402 ఎకరాల భూమిని ఆయా జిల్లాల కలెక్టర్లకు 45 జీవో ద్వారా కేటాయించి 25 లే అవుట్లు, 48 వేల ప్లాట్లు వేసి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. అమరావతిని అభివృద్ధి చేయకుండా బయట ప్రాంతం వాళ్లకు స్థలాలు ఇవ్వడాన్ని రైతులు వ్యతిరేకించారు. సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌ను విచ్ఛిన్నం చేయడానికే ఆర్–5 జోన్‌ను ప్రభుత్వం తీసుకు వచ్చినట్లు ఆరోపించారు. రాజధాని అంశం కోర్టు పరిధిలో ఉండగా ఈ ఆర్–5 జోన్ ను ఏ రకంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతులు ప్రభుత్వ నిర్ణయం పట్ల తమ ఆందోళన తెలియచేస్తూ ఉండగానే ప్రభుత్వం ఆర్–5 జోన్‌లో జంగిల్ క్లియరెన్సు పనులు కూడా చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని రైతులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసుల అండతో పనులు కొనసాగించారు. ఈ పరిస్థితుల్లో అమరావతి వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ రైతులు ఉద్యమం ప్రారంభించారు.

**శంకుస్థాపన రోజున అబద్దాలు వల్లింపు**

రైతుల ఆందోళన నేపథ్యంలో ఎలాగైనా ఆర్ 5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తిచేయాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. 25 లేఅవుట్లు అత్యంత వేగంగా వేయించి సెంటు స్థలం చొప్పున 48 వేల ప్లాట్లు గుర్తించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి పూనుకుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జూలై 24న రాజధానిలోని కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. వాస్తవానికి సీఆర్డీయే చట్టం ప్రకారం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి, వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చిన తరువాతే ప్రభుత్వానికి రైతులిచ్చిన భూమిపై హక్కులు సంక్రమిస్తాయి. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి ప్రభుత్వం... పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసింది. హక్కులు లేని భూమిలో గత నెల 24న జోరువానలో వేలాది మంది లబ్దిదారులను రాజధానికి తరలించారు. మోడల్ ఇళ్లను ప్రారంభించి హడావిడి చేశారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు తాను “సుప్రీంకోర్టు, హైకోర్టులతో పోరాడి గెలిచానని చెప్పారు. తాజాగా హైకోర్టు తీర్పుతో సీఎం మాటలు పచ్చి అబద్ధమని తేలిపోయినట్లుగా ఉద్యమకారులు పేర్కొంటున్నారు. రాజధానిలో ఆర్– 5 జోన్ ఏర్పాటు, రాజధానేతర ప్రాంతాలకు చెందిన వారికి అక్కడ సెంటు చొప్పున స్థలాల కేటాయింపు...అంతా పెద్ద మోసం అని లోకానికి తెలిసిపోయిందంటున్నారు. రాజధాని కోసం భూములిచ్చి బలైన రైతులు 28వేల మందైతే..




# హైకోర్టు అడ్డు

ఇళ్ల స్థలాలపేరుతో మోసపోయిన నిరుపేదలు 48 వేల మంది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వీరిని గత ఆరు నెలలుగా ఇళ్ల స్థలాల పేరుతో రాజధాని చుట్టూ తిప్పుతూ, చివరికి వారికి ఏమీ దక్కకుండా చేశారు. ప్రభుత్వానికి ఎటువంటి హక్కులు లేని స్థలాల్లో భూములిచ్చి నిండా ముంచేశారు.

**అది పారిశ్రామిక అవసరాలకు కేటాయించిన భూమి**

అమరావతి రాజధానిలోని పారిశ్రామిక జోన్‌లో నిడమర్రు, చౌలూరు మండడం, ఐనవోలు, కురగల్లు, కృష్ణాయపాలెం.. మొత్తం ఆరు గ్రామాలున్నాయి. సిఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇందులోని 1134 ఎకరాల భూమిలో పబ్లిక్ పార్కులు, నాన్ పొల్యూషన్ జోన్, ఎడ్యుకేషన్ సెంటర్, ఎలక్ట్రానిక్ హబ్, నైబర్ హుడ్ ఇలా వివిధ రకాల అభివృద్ధి నిమిత్తం భూమిని కేటాయించారు. అమరావతి రాజధాని అభివృద్ధిలో ఇది కీలకప్రాంతం. దీనిని లేకుండా చేస్తే అమరావతి అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని వైసీపీ భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రం లోని పలు పరిశ్రమలను వెళ్లగొట్టిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిది. ఈ కోవలోనే కొత్తగా ఆర్ 5 జోన్ సృష్టించి పారిశ్రామిక అవసరాల నిమిత్తం అట్టి పెట్టిన భూమిని సెంటు భూమిగా పంచేందుకు నిర్ణయించుకుంది. తద్వారా ఈ భూమిలో ఇక భవిష్యత్‌లో ఎలాంటి పారిశ్రామిక, వ్యాపార సంస్థలు ప్రవేశించ కుండా ఉండేలా చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా రాజధాని రైతులు, ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు.

**న్యాయస్థానం ఏం చెప్పింది**

రాజధానిలో బయటి ప్రాంతాల వారికి ఇచ్చిన ఇళ్లపట్టాలపై.. కోర్టు తుది తీర్పునకు లోబడే లబ్ధిదారులకు హక్కు దఖలు పడుతుందని సుప్రీంకోర్టు విస్పష్టంగా చెప్పింది. ఈ విషయాన్ని హైకోర్టు తన తీర్పులో గుర్తు చేసింది. పేదలకు పంచిన ఇళ్ల స్థలాలపై 'తదుపరి చర్య' కోర్టు తీర్పులకు లోబడే ఉంటుందని పట్టాపై ప్రభుత్వమే రాసింది కదా? అలాంటప్పుడు అక్కడ ఇళ్లు ఎలా నిర్మిస్తారు?" అని ధర్మాసనం ప్రశ్నించింది. ఇంటి స్థలంపై హక్కు విషయం లోనే సుప్రీం కోర్టు అంత స్పష్టంగా చెప్పినప్పుడు, అక్కడ ఇళ్లు కట్టేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడడాన్ని తప్పుబట్టింది. అది రాసిన వ్యక్తి చేసిన పొరపాటు అని, దాన్ని పరిగణనలోకి తీసుకోరాదని అదనపు అడ్వకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. ఏఏజీ ప్రభుత్వ చర్యను సమర్థించుకోవాలని చూస్తున్నారని, దానితో తాము ఏకీభవించబోమని స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువడిన తర్వాతే.. అక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లిందని పేర్కొంది. రాజధానిలో బయటి ప్రాంతాలకు చెందిన పేదలకు ఇళ్ల నిర్మాణం.. అమరావతిపై హైకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో భాగమేనని ఏఏజీ చెప్పడంపై ధర్మాసనం చురకలు వేసింది. 'రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి హైకోర్టు విస్తృత ధర్మాసనం చెప్పిన అన్ని కార్యక్రమాల్నీ వదిలేసి, కేవలం ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టడమే కోర్టు ఆదేశాల్ని పాటించడం అంటారా?' అని వ్యాఖ్యానించింది. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల జీవించే హక్కు జీవనోపాధితో ముడిపడినదిగా హైకోర్టు విస్తృత ధర్మాసనం తన తీర్పులో పేర్కొందని, ఆర్-5 జోన్లో ఇళ్ల నిర్మాణాన్ని కూడా ఆ కోణంలో చూడాల్సి ఉంటుందని స్పష్టంచేసింది.

ఆర్థిక కష్టాలున్నాయనో, మరో కారణమో చెప్పి రాజధానిలో నిర్మాణాల్ని సగంలో వదిలేయడం కుదరదనీ విస్తృత ధర్మాసనం స్పష్టంచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అమరావతి అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షిస్తామని హైకోర్టు విస్తృత ధర్మాసనం పేర్కొందని, దాన్ని చట్టం ద్వారా తొలగించలేరని కోర్టు స్పష్టంచేసింది. కోర్టు తీర్పుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పందిస్తూ, రాష్ట్రంలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతాల్లోనే నివాస గృహాలు నిర్మిస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. "కోర్టు నిర్ణయం వచ్చేవరకు ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వడం కుదరదని కేంద్రం చెప్పడాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయం, ధర్మం పక్షం వైపే ఉంటాయని రుజువైందన్నారు. దేశంలోనే అత్యధికంగా పీఎంఏవై గృహాలను ఏపీకి కేంద్రం కేటాయించిందని, పేదల కోసం కేంద్రం కేటాయించిన గృహాలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు.

**తుది తీర్పు వ్యతిరేకంగా ఉంటే 2 వేల కోట్లు ఖర్చు వృథా**

భూమి నిమిత్తం సీఆర్డీఏకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తం, ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన మొత్తం కలిపి.. సుమారు రూ. 2,000 కోట్లు ప్రభుత్వం అక్కడ ఖర్చు చేయనుందని, అదంతా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మని, రేపు కోర్టు తీర్పులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే.. అదంతా నష్టపోవాల్సిందేనని కోర్టు పేర్కొంది. ప్రజల సొమ్మును ప్రభుత్వం తన ఇష్టానికి వృథా చేస్తుంటే.. కోర్టు ప్రేక్షకపాత్ర వహించబోదని స్పష్టంచేసింది. కోర్టుల నుంచి తుది తీర్పు వెలువడేంత వరకు ఆర్-5 జోన్లో ఇళ్ల నిర్మాణంపై యథాతథ స్థితిని కొనసాగించడమే సరైందని స్పష్టం చేసింది.

**ఆర్ 3 జోన్‌లో 5 శాతం భూమి**

సీఆర్‌డీఏ చట్టం ప్రకారం 5 శాతం భూమిని 2055 సంవత్సరం వరకు రాజధానిలో ఉపాధి కోసం వచ్చిన వారికి ఇవ్వవచ్చు. ఆర్-3 జోన్లో రిటర్నబుల్ ప్లాట్లు రైతులకు ఇవ్వగా మరో 5వేల ఎకరాల మిగులు భూమి ఉంది. పేదలకు స్థలాలు ఇవ్వాలనుకుంటే ఇక్కడ కేటాయించిన భూమిని ఇవ్వవచ్చని రైతులు గుర్తుచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'జగనన్న కాలనీ'లను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి ఆర్ 5 జోన్‌లో మాత్రం ఆగమేఘాల మీద లేఔట్లు వేసి, మౌలిక సదుపాయాలు కల్పించి, ఇళ్లను కూడా నిర్మించడం మొదలుపెట్టడం వెనుక అసలు ఉద్దేశం... పేదలకు మేలు చేయడం కాదు. అమరావతిని చెడగొట్టడమే! ★

# సామాజిక పరివర్తనకు సిద్ధం కావాలి






చిత్రంలో : ప్రముఖ సంచాలిక శాంతక్క, ప్రముఖ కార్యవాహిక సీతాగాయత్రి, సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

సామాజిక పరివర్తన అన్నది అంత సులభంగా చోటు చేసుకునేది కాదు. అందుకు ఎంతో ప్రేరణ, ఆదర్శ వ్యక్తులు, సంస్కర్తలు అవసరం. ముఖ్యంగా మహిళలకు, వారికి సంబంధించిన విషయాలకు ఎంతో ప్రణాళికా రచన అవసరం అవుతుంది. జులై 21-23 వరకు మూడురోజులపాటు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన రాష్ట్ర సేవికా సమితి జాతీయ కార్యవర్గ, ప్రతినిధుల సమావేశాలలో మహిళల సంక్షేమానికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

"స్వరాజ్, స్వధర్మ, స్వదేశీ అన్న మూడు ధర్మాలను స్వీకరించి, సామాజిక పరివర్తన కోసం కార్యకర్తలను సిద్ధం చేద్దాం," అని రాష్ట్ర సేవికా సమితి ప్రముఖ సంచాలిక శాంతక్క పిలుపిచ్చారు. ఆమె రాష్ట్ర సేవికా సమితి అఖిల భారత ప్రతినిధుల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశం సందర్భంగా జరిగిన అన్ని సెషన్లలోనూ ప్రముఖ సంచాలిక శాంతక్కా, ప్రముఖ్ కార్యవాహిక సీతా గాయత్రీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో 38 ప్రాంతాల నుంచి మొత్తం 370 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా, ప్రస్తుత స్థితిగతులు, వ్యాప్తికి ప్రణాళికలు, పనిని మరింత బలోపేతం చేయడాన్ని గురించి విశ్లేషించి, చర్చించారు. వివిధ ప్రాంతాలలో మహిళలకు వ్యతిరేకంగా పెరుగుతున్న నేరాలు, హింస, క్రూర అత్యాచారాలు, వేధింపులకు సంబంధించిన ఘటనల గురించి తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేశారు. ఈ సమస్యపై చర్చించి, కార్యాచరణ ప్రణాళికలను తయారు చేశారు.

| కార్యకలాపాల గణాంకాలు | | | | |
|---|---|---|---|---|
| క్షేత్ర 12 | | ప్రాంత్ 38 | | |
| జిల్లాలు | | | | |
| మొత్తం | | ఉనికి | సేవా కార్యకలాపం | |
| 1042 | | 784 | 252 | |
| శాఖలు | | | | |
| రోజువారీ శాఖలు | | వారాంతపు శాఖలు | నెలవారీ | |
| 484 | | 3077 | 519 | |
| సేవా కార్యం | | | | |
| విద్య | ఆరోగ్యం | స్వావలంబన | ధార్మిక్ | ఇతర |
| 279 | 142 | 122 | 577 | 110 |
| శిక్షా వర్గ (శిక్షణా శిబిరాలు) | | | | |
| స్థాయి | ప్రదేశాలు | విద్యార్థులు | అధ్యాపకులు | |
| ప్రారంభిక్ వర్గ | 144 | 10730 | 685 | |
| ప్రవేశ వర్గ | 31 | 3342 | 274 | |
| ప్రబోధ వర్గ | 12 | 412 | 53 | |
| ప్రవీణ్ వర్గ | 1 | 62 | 5 | |

**మణిపూర్‌లో మహిళల పట్ల ఆందోళన**

సమావేశం సందర్భంగా మణిపూర్ మహిళల రక్షణపై ప్రకటనను కూడా విడుదల చేశారు. "ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో మహిళలకు వ్యతిరేకంగా జరిగిన క్రూర దాడులు, అమానవీయ ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత మహిళల పట్ల సానుభూతి"ని రాష్ట్ర సేవికా సమితి వ్యక్తం చేసింది. ఈ క్రూరమైన ఘటనలకు బాధ్యులైన నేరగాళ్ళందరినీ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి, పోలీసులకు, దర్యాప్తు ఏజెన్సీలకు విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లోని సహాయక శిబిరాలలో మగ్గుతున్న సోదరీమణులకు రాష్ట్ర సేవికా సమితి సంఘీభావం తెలుపుతూ, ఈ కష్ట సమయంలో వారికి మద్దతును, తోడ్పాటును తమ వాలెంటీర్ల ద్వారా అందించడంలో క్రియాశీలకంగా పని చేస్తోంది. మణిపూర్ వంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు, సమాజంలోని అందరు సభ్యులు చైతన్యవంతమై ఆ దిశలో పని చేసేందుకు కట్టుబడి ఉండాలని సీతా గాయత్రి పిలుపు ఇచ్చారు.

**చర్చలు-నివాళులు-పుస్తకాల విడుదల**

సమావేశంలో పరివార ప్రబోధన్, సమాన పౌర చట్టం పై వివరణాత్మక చర్చ కూడా జరిగింది. మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశాలలో మరణించిన ప్రముఖ వ్యక్తులు, ప్రమాదాలు, విపత్తులలో ప్రాణాలు కోల్పోయిన దేశ పౌరులకు, అంకితభావంతో సమాజం కోసం పనిచేసిన సోదర, సోదరీ మణులకు నివాళులు అర్పించారు. హిందవి స్వరాజ్య 350వ వ్యవస్థాపక వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం, ఆదర్శ వీరమాత జిజియాబాయి దార్శని కతలకు నివాళిగా 'గీత్ జిజువా' పుస్తకాన్ని విడుదల చేశారు. దీనితో పాటుగా, 75 నీతి కథల (రామాయణ, మహాభారతం నుంచి తీసుకున్న కథలు సహా) సంకలనం 'కథామృత్'ను కూడా విడుదల చేశారు. **'ఆర్గనైజర్' నుంచి**

# వైదేహి సేవాసమితి నూతన భవన ప్రారంభోత్సవం




**రంగారెడ్డి:** ఆగష్టు 8న నాదర్‌గుల్‌లో వైదేహి సేవా సమితి నూతన భవనం (కౌశలం) ప్రారంభోత్సవం జరిగింది. ఆర్. ఎస్.ఎస్. అఖిల భారతీయ సహ సర్ కార్యవాహ ముకుంద నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘ చాలక్ బూర్ల దక్షిణామూర్తి, సహ సంఘచాలక్ బి. సుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వరద బాధితుల సేవలో సేవాభారతి



**వరంగల్ :** సేవాభారతి ఆధ్వర్యంలో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ప్రాజెక్టునగర్ గ్రామవరద బాధితులకు ఓలం జనార్దన్, నీలిమ, ఆకాశ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఓలం బుచ్చిలింగం సువర్ణ, కేముద్రం వారు సమకూర్చిన ఒక లక్ష 17 వేల రూపాయల విలువ గల కిట్లను 78 కుటుం బాలకు సేవాభారతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి, భూపాల్ పల్లి జిల్లా సేవాభారతి సేవాప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు. ★

77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

Subhash Sharma : 9985636597
Ashok Sharma : 9705340810
Ajay Sharma : 8646683654

HONDA TVS Hero YAMAHA

SUBHASH AUTOMOBILES

3-5-100/123, Shop No. 3, Opp. Shalimar Funtion Hall, Ramkote, Hyderabad- 500029
Ph : 63032 86612
Email: subhashautomobiles42@gmail.com

దేశంలో కొని చోట్ల జరుగుతున్న అల్లర్ల వెనుక ఉన్న వాస్తవ కారణాలను వెతకడంలో ప్రధాన స్రవంతి మీడియా విఫలమైందనే చెప్పాలి. ఒక వర్గానికి కొమ్ము కాసే మీడియా సంస్థలు ప్రజల్ని గందరగోళానికి గురిచేసేలా కథనాలు వెలువరిస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన మణిపూర్, నూహ్ (హరియాణాలోని ఒక జిల్లా) అల్లర్ల మధ్య ఒక సారూప్యత మాత్రం కచ్చితంగా ఉంది. ఈ రెండు ఘటనలకు కారణం- అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన రోహింగ్యాలు, కుకీలు కొనసాగిస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఆయా ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడమే. మణిపూర్‌లో అక్రమంగా సాగుచేస్తున్న గంజాయి పంటల్ని ప్రభుత్వం నాశనం చేయగా అది కాస్తా రెండు జాతుల మధ్య ఘర్షణగా మారింది. ఇక హరియాణాలోని నూహ్ సైబర్ నేరాలకు అడ్డాగా మారడంతో ప్రభుత్వ యంత్రాంగం ఈ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీంతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నవారు దీనికి మత ఘర్షణల రంగు పులిమారు. ఇక ఉద్రిక్తతలకు ఆజ్యం పోయడంలో ఎప్పుడూ ముందుండే సోషల్ మీడియా ఈ అల్లర్లలో తన కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించింది. అయితే, ఇటువంటి అల్లర్లకు మూలకారణాలు ఏమిటన్నది తరచి చూడడం అవసరం.



జూలై 31, 2023న బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో హరియాణాలోని నూహ్ జిల్లాలో బ్రజ్ మండల్ జలాభిషేక్ శోభాయాత్ర నిర్వహిస్తుండగా, ముస్లిం వర్గానికి చెందిన కొందరు నూహ్ పట్టణంలో ఖేడ్లా మోడ్ వద్ద దానిని అడ్డుకొని రాళ్లదాడికి పాల్పడటంతో ఘర్షణ మొదలైంది. ఈ ప్రాంతంలోని హిందువుల దుకాణాలను ధ్వంసం చేయడం, కార్ల దహనకాండ యథేచ్ఛగా కొన సాగాయి. మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో పెద్దసంఖ్యలో హిందువులు సమీపంలోని నల్హార్ మహదేవ్ ఆలయంలో తలదాచుకున్నారు. వీరిలో అత్యధికులు స్త్రీలు, పిల్లలే! ఆలయాన్ని చుట్టుముట్టిన మూకలు రాళ్లదాడికి దిగడంతో సుమారు ఐదు గంటపాటు భీతావహ పరిస్థితి నెలకొంది. చివరకు చుట్టుపక్కల ఐదు జిల్లాల నుంచి పోలీసు బలగాలను రప్పించి రక్షించగలిగారు. అల్లరి మూకలు నూహ్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లోకి బస్సుతో దూసుకెళ్లాయి. నూహ్ బస్టాండ్, మార్కెట్, గ్రెయిన్ మార్కెట్లపై యథేచ్ఛగా దాడులు జరిపారు. నూహ్ సంఘటనలకు ప్రతీకారంగా గురుగ్రామ్‌లో అల్లర్లు చెలరేగాయి. సోహ్నా ప్రాంతంలో 500 మందితో కూడిన అల్లరిమూకలు దుకాణాలను తగుల బెడుతూ, రాళ్లదాడి చేస్తూ విధ్వంసానికి పాల్పడ్డాయి. గురుగ్రామ్‌లో ఒక మత పెద్ద హత్యకు గురయ్యాడు. నిజానికి గత మూడు సంవత్సరాలుగా ఈ యాత్ర కొనసాగుతున్నప్పటికీ ఈ తరహా ఎప్పుడూ ఘర్షణలు జరగకపోవడం గమనార్హం. గురుగ్రామ్ లేదా నూహ్ ప్రాంతంతో శాంతియుత వాతావరణం నెలకొని ఉండేది. అయితే గోరక్షక సమితికి చెందిన మోను మనేశర్ ఈ ఊరేగింపులో పాల్గొన బోతున్నాడన్న వార్తలు వ్యాపించడంతో, ఆయనపై ఆగ్రహంగా ఉన్న కొన్ని ముస్లిం వర్గాలు ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపారు. అంతకుముందు మోను మనేశర్‌పై రాజస్తాన్ పోలీసులు జంట హత్యలకు సంబంధించిన కేసు నమోదు చేయడం గమనార్హం. ఆయన కోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. హరియాణాలో గోహత్య నిషేధం అమల్లో ఉంది. నేరం రుజువైతే పదేళ్ల కారాగార శిక్ష విధించేలా ప్రభుత్వం చట్టాన్ని కఠినతరం చేసింది. ఫలితంగా గోసంరక్షణకు సంబంధించి రెండు వర్గాల మధ్య ఇటీవలి కాలంలో ఉద్రిక్తలు పెరిగిపోయాయి. ఇదే విషయమై జిల్లాలోని వివిధ గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహా పంచాయత్‌లు జరిగినా పెద్దగా ఫలితం లేదు.



జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

**పోలీసుల హెచ్చరికలు బేఖాతరు!**

ఈ యాత్రకు మూడు రోజుల ముందు అంటే జూలై 27న జిల్లా పోలీసు యంత్రాంగం, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్‌తో పాటు జమాయత్ ఉలేమా హింద్ సభ్యులు, స్థానిక ప్రజలతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి మతపరమైన ఊరేగింపు సమయంలో ఆయుధాల వినియోగంపై గట్టి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. రెండు వర్గాలు పరస్పరం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటమే ఈ అల్లర్లకు కారణమని గురుగ్రామ్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి ఇంద్రజిత్ సింగ్ పేర్కొనడం గమనార్హం. జూలై 20న మోను మనేశర్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రసారమైనప్పటి నుంచే ఇరు వర్గాలు ఘర్షణకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ వచ్చాయని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా ఆగస్ట్ 2వ తేదీ రాత్రి ఒక వర్గానికి చెందిన రెండు ప్రార్థనా మంది రాలు స్వల్పంగా దగ్ధమయ్యాయి. ఒక మందిరం షార్ట్ సర్క్యూట్ కారణంగా, మరో మందిరం గుర్తు తెలియని కారణాలతో అగ్ని ప్రమాదానికి గురైందని పోలీసులు తెలిపారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినా తర్వాత సర్దుమణిగాయి.

**మూడేళ్లుగా యాత్ర నిర్వహణ**

ఈ ఏడాది విశ్వహిందూ పరిషత్‌కు చెందిన అజిత్ సింగ్ ఈ యాత్రను నిర్వహించారు. ఈ ఊరేగింపునకు అనుమతి ఉన్నప్పటికీ, యాత్రలో పాల్గొనే వారి సంఖ్యపై తమకు స్పష్టమైన అంచనా ఏర్పడలేదని తెలపడం గమనార్హం. కాగా హరియాణాలోని నూహ్ జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 79.2 శాతం మంది ముస్లింలు ఉండగా; 20.37% మంది హిందువులు ఉన్నారు. ఇక్కడ బ్రజ్ మండల్ జలాభిషేక్ యాత్రను బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ గత మూడేళ్లుగా నిర్వహిస్తు న్నాయి. ఈ జిల్లాలోని హిందూ పవిత్ర స్థలాలకు పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రధాన లక్ష్యంతో ఈ రెండు సంస్థలు ఈ యాత్రను నిర్వహిస్తున్నాయి. పూర్వం ఈ నూహ్ ప్రాంతాన్ని మేవాట్‌గా వ్యవహరించేవారు. అందువల్లనే దీన్ని మేవాట్ దర్శన్ యాత్ర అని కూడా అంటారు. పాండవుల కాలం నుంచి ఇక్కడ మూడు ప్రముఖ పురాతన శివలింగాలున్నాయని, శ్రీకృష్ణుడు ఇక్కడ



# నెత్తికెక్కిన మతోన్మాదం

తాజా అల్లర్లతో హర్యానాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారులు చేతిలో నూహ్ సైబర్ పోలీస్ స్టేషన్ ధ్వంసమైంది. ఈ దాడిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. దేశ రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న నూహ్‌లో జరిగిన ఈ దాడిని రాష్ట్ర ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించడమే కాదు, ఆ దిశగా విచారణ జరుపనుంది.

గోవులు కాసేవారని హిందువుల విశ్వాసం. అయితే ఈ మూడు ప్రదేశాలు ఈ ప్రాంతంలో పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తుల కబ్జాల్లోకి వెళ్లే ప్రమాద మున్నదని విశ్వహిందూ పరిషత్ ఆరోపణ. బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్‌లు నిర్వహించే ఈ ఊరేగింపులో స్థానిక, హరియాణా ప్రాంతానికి చెందిన హిందువులు పెద్దఎత్తున పాల్గొంటారు. నల్హర్ మహాదేవ్ ఆలయంలో శివుడికి జలాభిషేకం చేసిన తర్వాత సోన్హాలో ఈ యాత్ర ప్రారంభమవుతుంది. ఇది నూహ్ పట్టణానికి సమీపంలో ఉన్న పురాతన దేవాలయం. ఇక్కడి నుంచి ప్రారంభమైన యాత్ర జై రాకేశ్వర్ మహాదేవ్ ఆలయం మీదుగా ష్రంగార్ గ్రామంలోని రాధాకృష్ణ ఆలయం, శృంగేశ్వర్ మహాదేవ్ ఆలయాలకు వెళుతుంది. నిజానికి పూర్వం ఈ నూహ్ జిల్లాలో 'మియో తెగ' ప్రజలు నివసించే వారు. ముస్లిం రాజుల పాలనాకాలంలో వీరంతా ఇస్లాంలోకి మారిపోయారు. అయితే 1920 వరకు వారు తమ పూర్వ సంప్రదాయాలనే పాటిస్తూ వచ్చారు. తర్వాతి కాలంలో తబ్లీకీ జమాత్ అనే ముస్లిం మతసంస్థ ప్రభావంతో వీరు ఛాందసులుగా మారిపోయారు. దేశవిభజన సమయంలో మహాత్మా గాంధీ కోర్కె మేరకు వీరు పాకిస్తాన్‌కు వెళ్లకుండా ఇక్కడే ఉండిపోవడంతో దేశంలో ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మేవాట్ కూడా ఒకటిగా కొనసాగుతూ వస్తోంది.

**సైబర్ పోలీస్ స్టేషన్‌పై దాడి అందుకేనా?**

తాజా అల్లర్లతో హరియాణాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారులు చేతిలో నూహ్ సైబర్ పోలీస్ స్టేషన్ ధ్వంసమైంది. ఈ దాడిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం పరిగణిస్తోంది. దేశ రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న నూహ్‌లో జరిగిన ఈ దాడిని రాష్ట్ర ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించడమే కాదు, ఆ దిశగా విచారణ జరుపనుంది. నూహ్ చౌక్‌లో జూలై 31న అల్లర్లు చెలరేగిన సమయంలో 500–600 మంది సైబర్ పోలీస్ స్టేషన్‌ను ముట్టడిం చారు. అప్పుడు స్టేషన్‌లో 20 మంది పోలీసులు ఉన్నారు. దాదాపు గంట తర్వాత అదనపు పోలీసు బలగాలు వచ్చిన తర్వాత మాత్రమే వారికి విముక్తి కలిగింది. ఈ మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు కూడా. హరియాణా–రాజస్తాన్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో చోటుచేసుకుంటున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు నూహ్ సైబర్ పోలీస్ స్టేషన్‌ను రెండేళ్ల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యంగా నూహ్, భరత్‌పూర్, అల్వార్ ప్రాంతాలు సైబర్ నేరాలకు అడ్డాగా మారడంతో వీటిని 'న్యూ జమత్రా'గా (జార్ఖండ్‌లోని జమత్రా సైబర్ నేరాలకు ప్రసిద్ధి) పిలుస్తున్నారు. సైబర్ నేరాలపై కేసులు నమోదు చేసి పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసుల వివరాలు లేకుండా చేయడానికే నిరసనకారులు ఈ దాడికి పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇక ఈ ఘర్షణలకు సంబంధించి 93 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదయ్యాయి. 176 మందిని అరెస్ట్ చేసి, వారిలో 78 మందిపై పీడీ యాక్ట్ ప్రయో గించారు. రాష్ట్రంలో పరిస్థితులు క్రమంగా చక్కబడుతున్నప్పటికీ, ఆగస్ట్ 5వ తేదీ వరకు ముందు జాగ్రత్త చర్యగా ఇంటర్‌నెట్‌ను నిలిపివేశారు.

ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థ స్థాయికి దూసుకెళుతున్న మన దేశానికి ఇటువంటి అల్లర్లు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. మతం కంటే అభివృద్ధి ముఖ్యమన్న సందేశం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే యత్నం మరింతగా జరగాలి. దీన్ని పాటించే ప్రాంతాలు దేశంలో వేగంగా అభివృద్ధి చెందు తుండగా, మతమౌఢ్యాలతో నిండిన ప్రాంతాలు ఇంకా వెనుకబాటుతో కునారిల్లుతుండటం వర్తమాన సత్యం. దేశహితానికి అభివృద్ధి అత్యవసరమన్న సత్యాన్ని అన్ని వర్గాలు గుర్తించాలి. ★



కథ

(చారిత్రక కథ)

శౌర్యానికి ప్రతీకలా ఉన్న సేనాధి పతి.. రాజు ఆంతరంగిక మందిరం లోకి అడుగుపెట్టి వినమ్రపూర్వకంగా నమస్క రించాడు.

"ప్రభువులకు జయమగుగాక..!"

అతని రాకకోసమే వేచిచూస్తున్నట్లుగా సముచిత ఆహ్వానం పలికి ఎదురుగా ఉన్న ఆసనాన్ని చూపించాడు ఛత్రపతి. విశాలమైన హాలు మధ్యలో వృత్తాకారంలో అమర్చిన బల్లపైన పచ్చని ముఖ్మల్ వస్త్రం మెరుస్తోంది. కాస్త ఎత్తుపై నున్న ఆసనంపై కత్తికి రాజవస్త్రాలు ధరించినట్లున్న వీరకిశోరం శివాజీ మహరాజు కూర్చొని ఉన్నాడు.

అప్పటికే శివాజీ కుడిభుజమైన బాజీప్రభు దేశపాండే ఆసీనుడై ఉన్నాడు. కీలక సమయాల్లో శివాజీ ప్రాణాలకే వెన్నుదన్నుగా నిలిచిన ధీరుడతడు. వాళ్ల మంతనాల మధ్యనే సేనాధిపతికి ఆహ్వానం అందింది. బాజీప్రభుకూ నమస్కరించిన సేనాధిపతి బల్లకు ఒకవైపు, ప్రభువుకు అభిముఖంగా కూర్చు న్నాడు. ఆ సమావేశం పూర్తిగా ఆంతరంగికమైంది కావడంతో అక్కడ ఆ ముగ్గురు తప్ప మరెవరూ లేరు. విషయాన్ని ముందే చూచాయగా గ్రహించిన సేనాధిపతిలో ఉత్సాహం ఉరక లెత్తుతుంది.

మరో కుంభస్థలాన్ని ఢీకొట్టడానికి జరుగుతున్న మంతనాలవి.

అప్పటికే సుల్తానుల పరిధిలోని అనేక కోటల్ని వశం చేసుకొన్న వీరశివాజీ హిందూధర్మానికి విఘాతం కలిగిస్తున్న ఎవరినైనా ఎదిరించేదుకు కంకణబద్ధుడై ఉన్నాడు. మొఘలాయిల కోటలపైన కూడా దాడులకు తెగించాలనే దృఢ చిత్తం ఆయనది.

"జయోస్తు సోన్దేవా! ఈ సమావేశం దేనికో గ్రహించే ఉంటావు. నువ్వు సాధించిన విజయ చిహ్నాల్లోకి మరో కలికితురాయిని చేర్చాలను కుంటున్నాం. సిద్ధంగా ఉన్నావా?" అన్నాడు ప్రభువు విలాసంగా.

"అవశ్యం ప్రభూ! మీ ఆకాంక్షలు నెరవేర్చడంలో



# శీలసంపద

కటుకోజ్వల మనోహరాచారి

ఈ సోన్దేవుడు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాడు.. మొఘలుల కోటగోడలు బద్ధలు కొట్టేందుకు దండు సిద్ధం చేయమన్నారా..?" అన్నాడు రాజు ఆంతర్యం తెల్సినవాడిలా.

"శభాష్.. సోన్దేవా! మీ ఆత్మస్థైర్యానికి అభినందనలు. కానీ మనమిప్పుడు ఆ బీజాపూర్ సర్దారుని అణచాల్సిన పరిస్థితులు సమీపించాయి. కళ్యాణి దుర్గాన్ని కైవసం చేసుకోవాలనుకుంటున్నాం. మీరేమంటారు?" అడిగాడు శివాజీ.

"అవశ్యం ప్రభూ! ఇప్పటికే ఆలస్యం చేశాం. ఆ సర్దారుల ముప్పేట దాడులు ఎదుర్కొనడానికి ముందే, మనమే కళ్యాణిని కైవసం చేసుకోవడం ఉత్తమం. ఈ దాడితో బీజాపూర్ ప్రజల్ని మహ్మదీయ పాలనాపీడ నుండి విముక్తుల్ని చేసినట్లవుతుంది".

"శభాష్ ! మీ రాజభక్తికి, ప్రజాభక్తికీ మరొక్క మారు అభినందనలు. ఇపుడు ఆ బృహత్కార్యాన్ని మీ భుజస్కంధాలమీదే ఉంచదలచాం"

"జయము మహారాజా! మీ ఆశయాన్ని తక్షణం నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నాం. సేనలు కూడా సర్వసన్నద్ధంగా ఉన్నాయి. మీ ఆనతే తరువాయి" అన్నాడు కృతనిశ్చయంతో సోన్దేవుడు.

మహారాజు సంతోషించాడు. హిందూధర్మ పరిరక్షణకు, హైందవ సామ్రాజ్య స్థాపనకు కంకణం కట్టుకున్న శివాజీ ఇప్పుడు మలిదశ పోరాటంలో ఉన్నాడు. ఉత్తర భారతదేశంలో మొఘలులు, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో బీజాపూర్, గోలకొండ సుల్తానుల పాలనలో హిందూ ధర్మం మంటగలిసిపోతోంది. హైందవ గడ్డమీద ముసల్మానుల పాలనతో స్వదేశీయుల ధన, మాన, ప్రాణాలు హరించుకు పోతుంటే ఆత్మాభిమానంతో తిరగబడక తప్పని పరిస్థితి. ప్రజల మాన ప్రాణాలకు రక్షణలేని ఆటవిక పాలనను అరికట్టేందుకు ఒంటరిగా బరిలోకి దిగిన హైందవ సింహం శివాజీ.



పదిహేడో ఏటనే దుర్గాలపై దాడికి తెగబడిన సాహసిగా చరిత్ర సృష్టించిన శివాజీ.. బీజాపూర్ సుల్తానులను అణిచివేయడంలో భాగంగా ఒక్కో కోటనూ కైవసం చేసుకొంటూ వస్తున్నాడు. బాజీ ప్రభుతో పాటు తానాజీ, అబ్బాజీ సోన్దేవుని వంటి సేనాధిపతులు, నమ్మకస్తులైన ముస్లిం సైన్యాధికారులూ శివాజీ విజయ పరంపరలో భాగం పంచుకొంటున్న తరుణం.

ఈ నేపథ్యంలోనే తోరణ, కొండన, రాజ్‌ఘడ్, విశాల్‌ఘడ్ వంటి చాలా కోటల్ని హస్తగతం చేసుకొన్నాడు. విశాలమైన మరాఠా సామ్రాజ్య స్థాపన లక్ష్యంలో భాగంగా బీజాపూర్‌తో పాటు, గోల్కొండ సుల్తానులనూ జయించాలని కృత నిశ్చయంతో ఉన్నాడు. అందులో భాగమే ఈ కళ్యాణిదుర్గ ముట్టడి సన్నాహాలు. హిందూధర్మ రక్షణే ధ్యేయంగా సామ్రాజ్య విస్తరణకు పూనుకున్న వీరశివాజీ ఇప్పుడు ఈ బీజాపూర్ సుల్తాను మెడలు వంచడమూ ఒక చారిత్రక అవసరం. ఎలాగైనా కళ్యాణి దుర్గ పాలకుడు మౌలానా అహ్మద్‌ను జయించడం, కోటను వశపరచుకోవడం తప్పనిసరిగా భావిస్తున్నాడు.

బాజీప్రభు దేశపాండే కళ్యాణి దుర్గానికి చెందిన నమూనా చిత్రపటాన్ని వారి ముందుంచాడు. దుర్గం నిర్మాణ రూపురేఖలు, ప్రధాన ద్వారం, రక్షణ వ్యవస్థ, ఆక్రమణకు గల అనుకూలతలు, ఎదుర్కోవాల్సిన ప్రతికూలతలూ సర్వమూ రాజుతో చర్చించారు.

అప్పటికే దుర్గంపై ఒక అవగాహనకు వచ్చిన సోన్దేవుడు పూర్తి సన్నద్ధతను ప్రకటించాడు. దాడికి దిగిన నాలుగు గంటల్లో కోటను వశం చేసుకోగలమనే విశ్వాసాన్ని ప్రకటించాడు. మూడు రోజుల్లో సైన్యాన్ని సమాయత్తం చేయగల మన్నాడు.

సమీక్షానంతరం కోటను వశం చేసుకోగలమనే దృఢనమ్మకానికి వచ్చిన శివాజీ ఆసనంపై నుండి లేచాడు. సోన్దేవుని రెండు భుజాల్ని తట్టి అభినందిస్తూ "శభాష్ సోన్దేవా! నీ ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలే మరాఠా సామ్రాజ్య విస్తరణకు ఆలంబన కావాలి. వలసిన సేనాధిపతుల్ని వెంటతీసుకోండి. నీకు సర్వసైన్యాధిపతి బాధ్యతలు కట్టబెడుతున్నాను. దాడికి సమాయత్తం కండి. ముహూర్తం తెలియజేస్తాం" అన్నాడు శివాజీ మహారాజు.

సర్వసైన్యాధిపతి బాధ్యతలందుకొని ఇరువురికీ నమస్కరించి తన మంది రానికి బయలుదేరాడు అబ్బాజీ సోన్దేవుడు.

వారం రోజుల్లో దుర్గంపై దాడికి రంగం సిద్ధమైంది. ముహూర్తమూ నిర్ణయమైంది.

* * *

నిశ్చయించిన ముహూర్తానికి రెండ్రోజులు ముందుగానే కళ్యాణి దుర్గంపై మెరుపుదాడి జరిగింది. అనుకున్న సమయానికి ముందే దాడికిదిగడం కూడా శివాజీ యుద్ధతంత్రంలో భాగమే!

నలుగురు మెరికల్లాంటి యుద్ధవీరుల్ని సహాయంగా తీసుకొని కేవలం మూడువేల సైన్యంతో విరుచుకుపడ్డాడు అబ్బాజీ సోన్దేవుడు. ముందే అంచనా వేసిన కళ్యాణి దుర్గపు రక్షణ కవచాన్ని చీల్చుకొని ప్రధాన ద్వారాన్ని దాటి లోనికి చొచ్చుకుపోయింది శివాజీ సేన.

దుర్గాధిపతులు ఊహించలేనంత మెరుపు వేగంతో దాడులు చేయడం శివాజీ గెరిల్లా యుద్ధ తంత్రం అని తెల్సికూడా కళ్యాణిదుర్గ పాలకుడు మౌలానా అహ్మద్ జాగ్రత్త వహించలేకపోయాడు. శివాజీ మహారాజ్ కళ్యాణిపై కన్నేశాడన్న చారుల సందేశం కూడా ఆతన్ని అప్రమత్తుడిని చేయలేక పోయింది.

అయితే..అప్పటికే అనేక కోటలు కైవసం చేసుకున్న ఛత్రపతికి కళ్యాణి దుర్గాన్ని మాత్రం దక్కనీయకూడదన్న పట్టుదలతో బలంగా ఎదుర్కొంటున్నాయి అహ్మద్ సేనలు. అక్కడ సేనానాయకుడు సమాయత్తమైనా పాలకుడు అప్రమత్తంగా లేక నిర్ణయాలు తీసుకోవడంలో జరిగిన జాప్యం సోన్దేవునికి అనుకూలిం చింది. శివాజీ సేనల గెరిల్లా దాడుల వేగాన్ని కోటబయట నిలువరించలేకపోవడంతో, నేరుగా కోటలోకి చొచ్చుకొచ్చాక నిలువరించడం అహ్మద్ సేనలకు కష్టంగా మారింది.

శివాజీ ఎంచుకొన్న రోజు, సమయం, శత్రురాజు చారులను ఏమరిచిన విధానం, సోన్దేవుని యుద్ధ నైపుణ్యం, సైనికుల ధైర్యసాహసాలు.. ఏకంగా పదివేల సైన్యం కలిగిన కళ్యాణి దుర్గంపైకి తెగపడేలా చేశాయి. కోటలో సేన పూర్తిగా సమాయత్తం అయ్యేలోపే దుర్గాధిపతి ఆంతరంగిక మందిరాన్ని ముట్టడించగలిగిన సోన్దేవుడు.. సర్దారు పిరికితనంతో అంతఃపురంలో దాక్కున్న విషయం తెల్సి రాణివాసాన్ని ముట్టడించాడు సైనికులతో. అత్యంత సాహసోపేతంగా రక్షణ వలయాన్ని ఛీల్చి, వెన్నంటి ఉన్న యుద్ధవీరుల సాయంతో కొద్ది నిమిషాల్లోనే రాజు మౌలానా అహ్మద్‌ను బంధించాడు సోన్దేవుడు.

అంతే! రాజు బంధితుడైన మరుక్షణం కోటలో సైన్యం మోకరిల్లింది. కేవలం అతికొద్ది సైనికులని మాత్రమే కోల్పోయిన సోన్దేవుడి ఆక్రమణ పూర్తయింది. అతని మోహంపై విజయగర్వం తొణికిసలాడింది.

బంధితుడైన రాజుతో రాణివాసం నుండి బయల్వెడలుతుండగా.. అనుకోకుండా అక్కడో మెరుపు మెరిసింది. కదులుతున్నవాడు క్షణకాలం నిలిచి తిరిగి చూచాడు సోన్దేవుడు.

అది మెరుపా..? కాదేమో!

మెరుపు తీగవంటి రాణీవాసపు పడతి. మేలిముసుగులో ఉన్న ఆ జవ్వని మేనికాంతి.. దట్టమైన కారుమేఘాలను చీల్చుకొని వస్తున్న చంద్రుని వెన్నెలను తలపిస్తుంది. మందిరంలో నుండి బయటపడలేక చిక్కుకుపోయిన ఆమె సిగ్గుని భయం అధిగమించగా ఎటూ పాలుపోక శిలాప్రతిమలా నిల్చొని ఉంది. సోన్దేవుడే కాదు. రాణివాసంలోకి అడుగుపెట్టిన యుద్ధవీరులతోపాటు, సైనికులు కూడా క్షణకాలం తమను తాము మరిచారు. మరుక్షణం కర్తవ్యం గుర్తుకొచ్చి బంధితుడైన సర్దారునితో ముందుకు కదిలారు.

ఆ యువతిని చూడగానే సోన్దేవుని మదిలో అనేక భావాలు కదిలాయి. పరాజితులైన హిందూ రాజపుత్రరాజుల అంతఃపుర కాంతలను మహ్మదీయ పాలకులు, వారి సైనికులు చెరపడుతుంటే, తట్టుకోలేక అగ్నిగుండాల్లో దూకిన భారతీయ



ఛత్రపతి సింహాసనంపై నుండి లేచి నిల బడడంతో సభికులందరూ ఆయన వంక చూచారు. ఆయన కళ్లలో కదలాడుతున్న భావాలను చదవడం కష్టంగా మారింది. మెల్లిగా మెట్లుదిగి కిందకు వస్తుంటే అందరూ ఊపిరి బిగబట్టి చూస్తున్నారు. ఆమెను సమీపించిన శివాజీ బేలగా నిలబడియున్న ఆమెను పరీక్షగా తిలకించాడు. "ఏం పేరు??" ఆమె బెరుకు, భయంతో తడబడుతూనే చెప్పింది. శివాజీ క్షణమాగి "నా తల్లి కూడా నీ అంత సౌందర్యవతి. నువ్వు మా అమ్మకు ప్రతిరూపంలా కనిపిస్తున్నావ్.." అన్నాడు.

మహిళల దీనత్వం కనిపించింది. మతోన్మాదంతో రెచ్చిపోయిన మహ్మదీయ దురాక్రమణదారులు అమాయక హిందూ స్త్రీలపై జరిపిన మానభంగాల పర్వం గుర్తుకొచ్చింది. దుర్మార్గుల పాలనలో సమిధలైన ఎందరో హిందూ స్త్రీలు మదిలో మెదిలారు.

తనలో కలిగిన ఆలోచనలను తనలోనే దాచుకొని తన సంకల్పాన్ని నలుగురు యుద్ధవీరుల చెవిలో వేశాడు. వాళ్లు అతని నిర్ణయాన్ని శ్లాఘించడంతో సేనాధిపతి తక్షణం తన ఆలోచనల్ని అమల్లో పెట్టాడు. అనంతరం కోటపై జయపతాకాన్ని ఎగరేసిన సోన్దేవుని సేన విజయగర్వంతో ముందుకు సాగింది.

* * *

ఛత్రపతి శివాజీ రాజదర్బార్ విజయోత్సాహంతో పొంగిపోతున్నవేళ..

శివాజీ కూర్చిన రణతంత్రానికి తన వీర విక్రమాన్ని జోడించి కళ్యాణి దుర్గాన్ని గెలవడంతో పాటు, దుర్గాధిపతి మౌలానా అహ్మద్‌ను బందీగా తెచ్చిన సేనాధిపతి సోన్దేవుడికి సభాసదులు బ్రహ్మరథం పట్టారు. నేరుగా మహారాజే సింహాసనం దిగివచ్చి అఖండ స్వాగతం పలికి ఆలింగనం చేసుకొన్నాడు.

ఘన సన్మానం, ప్రశంసలూ అందుకొన్న సోన్దేవుడు 'ఈ విజయానికి గుర్తుగా ఒక అమూల్యమైన కానుకను మహారాజుకు సమర్పించబోతున్నాను' అని ప్రకటించాడు.

సభలో ఉత్కంఠతతో పాటు కలకలం బయలుదేరింది. ఛత్రపతి కూడా ఉత్సుకతగా చూశాడు.

మరుక్షణం మెరుపు మెరిసినట్లుగా అక్కడ ప్రత్యక్షమైంది...ఓ జవ్వని. మేలి ముసుగు తెరలో కూడా మెరుపులా మెరుస్తున్న ఆ నితంబిని పైన దృష్టి పడిన ఛత్రపతి శివాజీ కళ్లు విప్పారితం అయ్యాయి. భృకుటి విశాలం అయింది. కళ్లల్లో వినూత్న భావాలు కదలాడాయి.ఆయన పక్కనే ఉన్న బాజీప్రభు దేశపాండే వైపు చూశాడు. శివాజీ ఆంతర్యం గ్రహించినట్లుగా బాజీప్రభు లేచి అక్కడి నుండి లోనికేగాడు.

కోహినూరు వజ్రం వంటి ఆ కోమలిని చూస్తున్న ప్రతివారూ వివశులై పోతున్నారు. శివాజీ మహారాజుకు అపూర్వ సౌందర్యరాశిని బహుమతిగా సమర్పించినందుకు సభ్యులలో చాలామంది సోన్దేవుని కళ్లతోనే అభినందించారు. శివాజీ పొద గిట్టని కొందరు, రాజు పొందబోయే సౌఖ్యానికి కుళ్లుకుంటున్నారు.

ఛత్రపతి సింహాసనంపై నుండి లేచి నిల బడడంతో సభికులందరూ ఆయన వంక చూచారు. ఆయన కళ్లలో కదలాడుతున్న భావాలను చదవడం కష్టంగా మారింది. మెల్లిగా మెట్లుదిగి కిందకు వస్తుంటే అందరూ ఊపిరి బిగబట్టి చూస్తున్నారు.

ఆమెను సమీపించిన శివాజీ బేలగా నిలబడియున్న ఆమెను పరీక్షగా తిలకించాడు.

"ఏం పేరు??"

ఆమె బెరుకు, భయంతో తడబడుతూనే చెప్పింది.

శివాజీ క్షణమాగి "నా తల్లి కూడా నీ అంత సౌందర్యవతి. నువ్వు మా అమ్మకు ప్రతిరూపంలా కనిపిస్తున్నావ్.." అన్నాడు.

ముందామె విస్తుబోయింది. తర్వాత అప్రతిభురాలవుతూ.. స్థాణువైంది.

చూస్తున్న సభికులూ విచలితులయ్యారు. అలాగే చూస్తుండి పోయారు.

క్రమంగా ఆయన కళ్లు రక్తవర్ణం దాల్చాయి.

" సేనాపతీ..." సింహగర్జనలా వినిపించిన ఆ అరుపుకు సభాస్థలంతా క్షణకాలం వణికింది.

విలాసంగా నవ్వుతున్న సోన్దేవునికి ముచ్చెమటలు పట్టాయి. ఒక్క ఉదుటున రాజును చేరాడు.

"ఎవరీ స్త్రీ రత్నం..??"

సన్నగా వణుకు మొదలైన సోన్దేవుడు "ప్ర.. ప్రభూ..! క.. కళ్యాణి దుర్గం... మౌలానా.. కో..డ..లు.."

"మూర్ఖుడా? హైందవ ధర్మాన్ని అతిక్రమించి మహాపరాధం చేశావు. పరస్త్రీని తల్లిలా భావించే సంస్కృతి మనది. నా అభిమతాన్ని, దీక్షను గ్రహించక పూజనీయులైన స్త్రీలను బంధించే సాహసం చేసిన నీకు శిక్షా...." మహారాజు మాట పూర్తి చేయకుండానే సోన్దేవుడు ఛత్రపతి కాళ్లపై పడ్డాడు.

''నా అవివేకాన్ని మన్నించండి ప్రభూ! ఇకముందు మహిళామణులకు అవమానం కలిగించే ఎలాంటి చర్యలు జరగవని మాటిస్తున్నాను ప్రభూ!" పశ్చాత్తాపంతో ప్రాధేయపడుతున్నాడు.

అతడు చేసిన సేవల్ని దృష్టిలో ఉంచుకున్న శివాజీ వెంటనే ప్రసన్నుడయ్యాడు. "క్షమాపణలు నాక్కాదు సోన్దేవా! ఆ అమాయకురాలికి చెందాలి. తిరిగి అంతే పవిత్రంగా ఆమె యథాస్థానానికి చేరాలి.." అన్నాడు.

"తమ ఆజ్ఞ ప్రభూ!" అంటూ లేచి ఆ మహ్మదీయ వనిత వైపు చేతులు జోడించాడు. అప్పటికే బాజీప్రభు నేతృత్వంలో చారికలు 'చీర, సారెల'తో ముందుకొచ్చారు. క్షణంలో పల్లకీ వచ్చింది.

శివాజీ మహారాజు ఆ కాంతకు పసుపు కుంకుమ, చీర సారెలు సమర్పించి మొక్కాడు. "తల్లీ! నన్ను మన్నించు. మా హిందూ ధర్మంలో పరస్త్రీలను తల్లిలా, తోబుట్టువులా భావిస్తాం. మా సేనాపతి చేసిన తప్పుకుగాను నిన్ను సగౌరవంగా, ససైన్యంగా మీ రాణీవాసానికి చేరుస్తాడు.." అంటూ ఆమెను పల్లకీలోకి ఎక్కించాడు.

సభాసదులంతా లేచి హర్షధ్వానాలు చేస్తుంటే, వెంట సాయుధ సైనికులు తోడురాగా పల్లకీలో ఆ యవనకాంత తరలిపోతుంది.

పల్లకీ రాజమందిరం దాటుతుంటే మేలి పరదాలు పక్కకు జరిపి ఛత్రపతి వైపు ఆమె చూసిన చూపులు ఆ సభాసదులు జీవితంలో మరచిపోలేరు.

అలాంటి చూపులే నేటికీ హైందవ ధర్మాన్ని రక్షిస్తున్నాయేమో!!. ★


VJDC
Estd 2001
ఉత్తమ విద్య!
క్రమశిక్షణ!!
సంస్కృతి!!
వివేకానంద జూనియర్ & డిగ్రీ కళాశాల
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడినది)
Rc.No.189/E2-1/188-89
(Affillated to O.U.)
నేటి మన ఈ స్వాతంత్ర్యం సంభరం - ఎందరో త్యాగవీరుల త్యాగఫలం !
77వ స్వాతంత్ర్య
దినోత్సవ
శుభాకాంక్షలు...
22 YEARS
అధునాతనమైన కళాశాల స్వంత భవనము
Opp. HP Petrol Pump, Chevella, R.R. Dist. Cell : 9701508727, 9912297521


77వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
సమరయోధుల పోరాట బలం... అమరవీరుల త్యాగఫలం...
బ్రిటిష్‌పాలకులపై తిరుగులేని విజయం... మన స్వాతంత్ర్య దినోత్సవం..
సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భరతజాతి
విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు
BRAHMADANDI RAMESH
Senior Advocate
BRAHMADANDI SWARNALATHA
Advocate
Off: # 3-4-472, Lane to RBVR Reddy Women's Degree College,
Narayanaguda, Hyderabad-500 027. Telangana State
Cell: 9396530946 / 9030030946, Off: 040-48555946, Email: rameshbrahmadandi.0946@gmail.com


హిందూ బంధువులకు......
స్వాతంత్ర్య దినోత్సవ (ఆగస్ట్ 15)
శుభాకాంక్షలు
కడారి జంగయ్య యాదవ్ భాజపా సీనియర్ నాయకులు, తెలంగాణ.

సినిమా

అరుణ

# ఫిల్మ్ ఛాంబర్ ఫలితాలు : పర్యవసానాలు

**తెలుగు సినిమా రంగంలో అన్ని వ్యవస్థలను సమన్వయం చేసే ఏకైక సంస్థ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇటు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, అటు తెలుగు దర్శక, నిర్మాతల మండలి, మరోవైపు సినీ కార్మికులకు చెందిన ఫెడరేషన్.. వీటి మధ్య ఏ తగవు వచ్చినా పెద్దన్నయ్య పాత్ర పోషించి పరిష్కరించేది ఫిల్మ్ ఛాంబరే. అలానే ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపవలసి వచ్చినా ముందు ఉండేది ఇదే. అలాంటి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఇటీవల ఎన్నికలు జరిగాయి.**


'దిల్' రాజు


కె.ఎల్. దామోదర ప్రసాద్

ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం నాలుగు విభాగాలు ఉంటాయి. ప్రొడ్యూసర్స్ సెక్టార్, డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్, ఎగ్జిబిటర్స్ సెక్టార్, స్టూడియో సెక్టార్. ఇందులో సినిమా పంపిణీదారుల విభాగం మాత్రం ఎన్నికల గొడవ లేకుండా తమ కార్యవర్గాన్ని, సెక్టార్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మిగిలిన మూడు విభాగాలకు జరిగిన ఎన్నికల్లో ప్రముఖ నిర్మాత, పంపిణీదారుడు 'దిల్' రాజు; సీనియర్ ప్రొడ్యూసర్ సి.కళ్యాణ్ రెండు ప్యానెల్స్‌గా బరిలో దిగారు. ఇందులో పెద్ద నిర్మాతలు 'దిల్' రాజు పక్షాన నిలబడితే, చిన్న చిత్రాల నిర్మాతలు సి. కళ్యాణ్‌ను బలపరిచారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో కొద్దిపాటి మెజారిటీతో 'దిల్' రాజు వర్గానిదే పైచేయి అయ్యింది. ఛాంబర్ నూతన కార్యవర్గంలో ప్రధానమైన అధ్యక్ష, కార్యదర్శి పదవులకు 'దిల్' రాజు, కె.ఎల్. దామోదర ప్రసాద్ ఎంపిక కాగా, కోశాధికారి సహా మరికొన్ని పదవులతో సి. కళ్యాణ్ వర్గం తృప్తిపడాల్సి వచ్చింది.

ఎన్నికల ఫలితాల అనంతరం సినిమా వర్గాలలో ఆసక్తికరమైన చర్చే జరిగింది. సభ్యులలో చిన్న నిర్మాతలు ఎక్కువమంది ఉన్నా, సి. కళ్యాణ్ ఎందుకు ఓడిపోయారు? 'దిల్' రాజు ఒంటెత్తు పోకడతో వ్యవహరిస్తారనే అపవాదు ఉన్నా, ఆయన వర్గం ఎలా గెలిచింది? అనేదే ప్రధాన చర్చ. అయితే... కొన్నేళ్లుగా సినిమాలు నిర్మించని కొందరు చిన్న నిర్మాతల దన్నుతో ఇటు నిర్మాతల మండలి, అటు ఫిల్మ్ ఛాంబర్‌లో అధికారాన్ని చేపట్టి కాలం గడిపేస్తున్నారనే విమర్శలు గట్టిగా వచ్చాయి. వారు రెగ్యులర్‌గా సినిమాలు తీసే నిర్మాతలకు పెద్దంత ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోజువారీ ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపడంలో వీరు విఫలమయ్యారనీ చెబుతుంటారు. ఆ కారణంగానే గతంలో కొందరు పెద్ద నిర్మాతలు గిల్డ్‌గా వేరే కుంపటి పెట్టుకుని నిర్మాతల మండలికి దూరం జరిగారు. అయితే సి.కళ్యాణ్ చొరవ చూపించి, తిరిగి ఆ పెద్ద నిర్మాతలను ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌లో భాగస్వాములు అయ్యేలా చేశారు. అయినప్పటికీ అక్కడ వారి మాట చెల్లడం లేదనే భావన వారికి కలిగింది. అలానే చిన్న నిర్మాతల పట్ల పెద్ద చిత్రాల నిర్మాతలు ఇప్పటికీ చిన్నచూపుతోనే ఉన్నారనే విషయం కూడా కళ్యాణ్ వర్గానికి బోధపడింది. అందుకే ఆ పెద్ద నిర్మాతలతోనే ఈసారి ఛాంబర్ ఎన్నికల్లో పోటీకి దిగారు. కానీ నిర్మాతల మండలి ఎన్నికల్లో చూపించినట్టు ఈసారి ఛాంబర్ ఎన్నికల్లో కళ్యాణ్ వర్గం తమ సత్తాను చాటలేక, 'దిల్' రాజు ప్యానల్ చేతిలో ఓడిపోయింది. మెజారిటీ నిర్మాతలు తమవైపు ఉన్నారనే ధీమా కళ్యాణ్ వర్గానికి ఉండగా, 'దిల్' రాజు తెలివిగా కొందరు చిన్న నిర్మాతలను, వాళ్ళందరికి దన్నుగా ఉన్న చదలవాడ శ్రీనివాసరావు వంటి వారిని తనవైపు తిప్పుకోవడంలో సఫలీకృతు దయ్యారు. దాంతో కొద్దిపాటి మెజారిటీతో అయినా 'దిల్' రాజు అధ్యక్ష పీఠాన్ని అందుకోగలిగారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఛాంబర్ నడక ఎలా సాగుతుందో అనే సందేహానికి తావిచ్చేలా ఉన్నాయి.

'దిల్' రాజు ఛాంబర్ అధ్యక్ష పదవిని స్వీకరించగానే జూలై 31న లోక్‌సభలో సినిమాటోగ్రఫీ యాక్ట్ 1954 సవరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సవరణ బిల్లు వల్ల నిర్మాతలకు ఎంతో మేలు జరుగుతుందని, పైరసీదారులను ఉక్కు పాదంతో అణచివేయడానికి ఉపకరిస్తుందని చెబుతూ, ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్ర సమాచారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీనితో పాటే మరో ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో త్వరలో దుబాయ్‌లో జరుగబోతున్న టీఎఫ్‌సీసీ నంది అవార్డులకు తమకు ఎలాంటి సంబంధం లేదని, అసలు ఆ సంస్థకు ప్రభుత్వ గుర్తింపు లేదని, టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ వ్యక్తిగతంగా ఆ అవార్డులను ఇస్తున్నారని, ఏపీ ప్రభుత్వం కూడా ఈ విషయంలో విముఖంగా ఉందని తెలిపారు. అలానే, ది తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా ఈ అవార్డు ప్రదానోత్సవం పట్ల సముఖంగా లేదని పేర్కొన్నారు. దీంతో ఓ రకంగా 'దిల్' రాజు తేనెతుట్టెను కదిలించినట్టు అయ్యింది. గతంలో నంది అవార్డులను ప్రభుత్వమే ఇచ్చినా రెండుగా తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఎవరూ నంది పేరుతో అవార్డులు ఇవ్వడం లేదు.

గత కొన్నేళ్లు పలు సాంస్కృతిక సంస్థలు 'నంది' పేరుతో అవార్డులను ఇస్తున్నాయి. అప్పుడు రాని అభ్యంతరం తమ గురించే ఎందుకని ప్రతాని రామకృష్ణ గౌడ్ ప్రశ్నిస్తున్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి తెలంగాణ సాంస్కృతిక శాఖ తమకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. మొన్న జరిగిన ఛాంబర్ ఎన్నికల్లో నిర్మాతల సెక్టార్ నుండి తాను సి. కళ్యాణ్ ప్యానల్ నుండి పోటీ చేసి గెలవడం వల్లే ఈ కక్ష సాధింపు చర్యలు మొదలు పెట్టారని ఆరోపిస్తున్నారు. నిర్మాతగా, పంపిణీదారుడిగా క్షణం తీరిక లేకుండా ఉండే 'దిల్' రాజు ఈ విమర్శలకు ఎలా చెక్ పెడతారు? ఛాంబర్ కార్యకలాపాలను సజావుగా ఎలా నిర్వహిస్తారు? అనేది వేచి చూడాలి.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ విస్తరణలో భారత్ తనవంతు పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ మండలికి సమకూరే ఆదాయంలో 80 శాతం భారత క్రికెట్ మార్కెట్ నుంచే అందుతోంది. కేవలం భారత్ కారణంగానే పెద్దమనుషుల క్రీడ క్రికెట్ మనుగడ సాగించగలుగుతోంది. క్రికెట్‌కు పుట్టినిల్లు ఇంగ్లండే అయినా ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌కు ఊపిరిపోస్తున్నది భారత్ మాత్రమే. శతకోటి అభిమానుల భారత క్రికెట్ మార్కెట్ లేకుంటే పెద్దమనుషుల క్రీడ క్రికెట్ అంతరించిపోయే దశకు చేరి ఉండేదే. వివిధ దేశాలకు ఈ క్రీడ విస్తరించడానికి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చేస్తున్న కృషి వెనుక భారత్ నుంచి అందుతున్న నిధులు ఎనలేని బలాన్ని చేకూర్చుతున్నాయి.

# ప్రపంచ క్రికెట్ ఖజానా భారత్!

అలనాటి బ్రిటీష్ పాలిత దేశాలకే పరిమితమైన క్రికెట్‌కు ఇంగ్లండ్ పుట్టినిల్లుకాగా, భారత్ ధనాగారంగా ఉంటోంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి కోసం ఏర్పాటైన ఐసీసీకి అందే నిధులు, రాబడిలో 80 శాతం భారత క్రికెట్ మార్కెట్ నుంచే అందుతున్నాయి. మిగిలిన 20 శాతం ఆదాయం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, పాకిస్తాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వే దేశాల నుంచి సమకూరుతోంది. ఐసీసీ ప్రపంచ కప్ పోటీలు నిర్వహించడం ద్వారా 612 మిలియన్ డాలర్లకు పైగా ఆర్జిస్తుండగా, అందులో భారత్ వాటా 80 శాతం అనడంలో ఆశ్చర్యం లేదు. పురుషుల, మహిళల, జూనియర్ విభాగాలలో పలు రకాల ప్రపంచ పోటీలు నిర్వహించడం, ఆ పోటీలకు స్పాన్సర్లు, ప్రసారహక్కుల విక్రయం ద్వారా ఐసీసీ వేలకోట్ల రూపాయలు సమకూర్చుకొంటూ వస్తోంది.

దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా ఇటీవలే ముగిసిన ఐసీసీ సర్వసభ్య సమావేశంలో భారత వాటాను పెంచుతూ ప్రతిపాదించిన కొత్త రెవెన్యూ విధానానికి ఆమోదం లభించింది. దీంతో ఇప్పటి వరకూ ఐసీసీ ఆదాయంలో 22.4శాతం వాటా మాత్రమే దక్కించుకొంటూ వచ్చిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పోరాటం ఫలించి, తన వాటా శాతాన్ని 38.5కి పెంచుకో గలిగింది. తమ దేశం నుంచి 80శాతం ఆదాయం వస్తున్నం దున తమకు సింహభాగం అంది తీరాలని గతంలోనే బీసీసీఐ పట్టుబట్టి 40 శాతానికి పైగా పెంచుకో గలిగింది.అలా ఐసీసీ నుంచి అందుతున్న రూ. వందల కోట్లతో దేశంలోని వివిధ వేదికల్లో మౌలిక



సదుపాయాలను మెరుగుపరచడం, ప్రపంచ ప్రమాణాలతో తీర్చిదిద్దటం, పాతకొత్త తరాల క్రికెటర్ల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు వంటివి చేపడుతోంది.

**ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు..**

ఐసీసీ మొత్తం రాబడిలో 6.89 శాతాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు, 6.25 శాతాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా, 5.75 శాతాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అందుకొంటున్నాయి. ఐసీసీకి 80 శాతం ఆదాయాన్ని అందిస్తూ తన వాటాగా 22.5 శాతం మాత్రమే పంచుకొంటున్న బీసీసీఐ ఇక మీదట 38.5 శాతం మొత్తాన్ని అందుకోనుంది. దీంతో రానున్న మూడేళ్ల కాలంలో ఏడాదికి సుమారు రూ. 2 వేల కోట్లు (231 మిలియన్ డాలర్లు) రాబట్టగలుగు తుంది. గత 16 సీజన్లుగా నిర్వహిస్తూ వస్తున్న ఐపీఎల్‌తో పాటు ఐసీసీ నుంచి అందుతున్న వేలకోట్ల రూపాయల వాటాతో బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ బోర్డుగా అవత రించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీల విక్రయం, ప్రసార హక్కులు, టైటిల్ స్పాన్సర్లు, కిట్ స్పాన్సర్లు, ఇన్ స్టేడియాల హక్కులు, డిజిటల్ హక్కులు..ఇలా రకరకాల మార్గాల ద్వారా బీసీసీఐ కాసుల పంట పండించుకుంటోంది.

భారతజట్టులోని అంతర్జాతీయ క్రికెటర్లు ఐపీఎల్, బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు, మ్యాచ్ ఫీజుల రూపంలో ఏడాదికి కనీసం రూ. 20 నుంచి 30 కోట్లు, దేశవాళీ క్రికెటర్లు రూ.20 నుంచి 30 లక్షలు ఆర్జించే స్థాయికి చేరుకోగలిగారు. మహిళా క్రికెటర్లు పురుషులతో సమానంగా లక్షల రూపాయల మ్యాచ్ ఫీజులు అందుకుంటున్నారు. గత తరం క్రికెటర్లు ఆడిన టెస్టులు, వన్డేలు ప్రాతిపదికన వారికి నెలవారీ పించన్లు అందచేస్తున్నారు. అంపైర్లు, స్కోరర్లు, మ్యాచ్ రిఫరీలు, క్యూరేటర్లు, గ్రౌండ్ సిబ్బందికి గౌరవ ప్రదమైన వేతనాలను అందించగలుగుతోంది.

**ఐపీఎల్‌తో డబ్బే డబ్బు...**

బీసీసీఐని ఓ వైపు నుంచి ఐసీసీ నిధుల వరద ముంచెత్తుతుంటే.. మరోవైపు ఐపీఎల్ నిధుల సునామీని సృష్టిస్తోంది. వచ్చే ఐదేళ్ల కాలానికి ఐపీఎల్ మీడియా హక్కుల విక్రయం ద్వారా బీసీసీఐకి రూ. 48 వేల 390 కోట్లు దక్కనున్నాయి. మీడియా హక్కుల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బులో సగం ఎనిమిది ప్రధాన ఫ్రాంచైజీలకు పంచనున్నారు. బీసీసీఐ లెక్కల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ రూ. 3 వేల కోట్లు అందుకోనుంది. కొత్తగా చేరిన గుజరాత్, లక్నో ఫ్రాంచైజీలకు ప్రస్తుతానికి ఏమీ దక్కదు. మిగతా సగం 24వేల 195 కోట్లలో 26 శాతం మొత్తాన్ని దేశవాళీ, అంతర్జాతీయ క్రికెటర్లతో పాటు బోర్డుకు అనుబంధంగా ఉన్న క్రికెట్ సంఘాలకు పంచనున్నారు.

మిగతా 74 శాతంలో 4శాతాన్ని బీసీసీఐ సిబ్బంది జీతాలకు వెచ్చిస్తారు. మిగతాది వివిధ రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లకు అందిస్తామని బీసీసీఐ చెబుతోంది. ఈ లెక్కన మొత్తం రూ.6,290 కోట్లను దేశవాళీ, అంతర్జాతీయ ఆటగాళ్లకు చెల్లించి, రూ.16,936 కోట్లను బీసీసీఐ అనుబంధ రాష్ట్ర సంఘాలకు పంచనున్నారు. భారత ప్రభుత్వానికి వివిధ రకాల పన్నుల రూపంలో రూ. 500 కోట్ల ఆదాయం కేవలం 52 రోజుల ఐపీఎల్ నుంచే సమకూరుతోంది.

వినోద్ రాయ్ నేతృత్వంలోని పాలకమండలి హయాంలో రూ.3వేల కోట్లుగా ఉన్న బీసీసీఐ ఆదాయం, సౌరవ్ గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన తరువాత రూ.9 వేల కోట్లకు చేరింది. ఆ మొత్తాన్ని రోజర్ బిన్నీ-జే షాల నేతృత్వం లోని బీసీసీఐ మరింతగా పెంచింది. నిధుల పరంగా ప్రస్తుతం భారత క్రికెట్‌కు స్వర్ణయుగం వచ్చింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్




తెలుసుకుందాం

# క్షణముక్తీశ్వర ఆలయం - ముక్తేశ్వరం



ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ముక్తేశ్వరం, గౌతమీ నదీ తీరాన కొలువుదీరిన అత్యంత పురాతన ఆలయమిది. శ్రీరాముని కోర్కెపై శివుడు ఇక్కడ జ్యోతిర్లింగంగా వెలిశాడని ప్రతీతి. ఒక్క క్షణం దర్శనభాగ్యం వలన శ్రమణికి మోక్షమిచ్చిన జ్యోతిర్లింగం కనుక ఇది క్షణ ముక్తేశ్వర క్షేత్రమైంది. ఈ ఆలయం కాకినాడకు 60 కిలోమీటర్ల దూరంలో ఉంది.

కథ

# పండితుడి సలహా



పూర్వం కన్యాకుబ్జంలో, పుష్యమిత్రుడనే మహాకవి ఉండేవాడు. ఆయన నిరుపేద. ఆయన కవిత్వం చదివిన శ్రీభట్టు అనే పండితుడు, 'పుష్యమిత్రా! ఇంతమంచి కవిత్వం రాజుగారు వింటే, నీకు పేదరికం లేకుండా చేస్తాడు. వెంటనే వెళ్లి రాజుగారి దర్శనం చేసుకో' అని సలహా ఇచ్చాడు.

పుష్యమిత్రుడు, రాజదర్శనం చేసుకుని తను రాసిన కవిత్వం వినిపించాడు. రాజు చాలా సంతోషించి, పుష్యమిత్రుడికి మంచి బహుమానం ఇవ్వడమే కాకుండా ఆయనను తన ఆస్థానంలో చేర్చుకున్నాడు.

కొంతకాలం తర్వాత పుష్యమిత్రుడు, శ్రీభట్టును కలుసుకుని, 'నేనిప్పుడు రాస్తున్న కవిత్వం, రాజాస్థానంలో నేను చేరకముందు రాసిన కవిత్వపు స్థాయిలో లేదని, చాలామంది అంటున్నారు. నాకు కూడా అది నిజమేననిపిస్తున్నది. కారణం ఏమై ఉంటుందంటారు?' అని అడిగాడు.

అందుకు శ్రీభట్టు, 'ఆ రోజున నీ కవిత్వాన్ని దృష్టిలో పెట్టుకుని రాజుగారు బహుమానం ఇస్తే, ఇప్పుడు నువ్వు రాజుగారు ఇవ్వబోయే బహుమానాన్ని దృష్టిలో పెట్టుకుని కవిత్వం రాస్తున్నావు. ఈ ధోరణి మార్చుకుంటే, నువ్వు ఈనాడూ మంచి కవిత్వం రాయగలవు' అని చెప్పాడు.

పండితుడన్న మాటల్లోని అంతరార్థం గ్రహించిన పుష్యమిత్రుడు, రాజుగారు ఎలాంటి బహుమానం ఇవ్వబోతారన్న ఆలోచన మాని, తన పూర్వపద్ధతిలో కవిత్వం రాస్తూ, మంచి కవిగా ప్రసిద్ధుడయ్యాడు. ★



## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### కోవై సుబ్రి
### (1898-1993)



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. భారత స్వాతంత్ర్యోద్యమంలో కీలకంగా పనిచేశారు. కోవై సుబ్రి **1898**లో కోయంబత్తూరులో జన్మించారు. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. ఉప్పు సత్యాగ్రహంలోనూ పాల్గొని ఐదేళ్లు జైల్లో గడిపారు. పాడియూర్‌లో ఖాదీ కేంద్రాన్ని ప్రారంభించి, ఖాదీ వస్త్రధారణను ప్రోత్సహించారు.

## సూక్తికర్ణం

'నాస్తి జాగరతో భయం'

**పఠతో నాస్తి మూర్ఖత్వం జపతో నాస్తి పాతకమ్**
**మౌనేన కలహోనాస్తి నాస్తి జాగరతో భయమ్!!**

**భావం :** చదవడం వల్ల మూర్ఖత్వం ఉండదు (విజ్ఞానం పెరుగుతుంది). జపం వల్ల పాపం ఉండదు. మౌనంగా ఉంటే కలహాలు రావు. జాగరూకతతో (అప్రమత్తంగా) వ్యవహరిస్తే భయం ఉండదు.

## జనరల్ నాలెడ్జ్

1. మణిపూర్ రాష్ట్ర రాజధాని ఏది?
2. డా. బీ.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?
3. అమెరికా అధ్యక్ష భవనాన్ని ఏమని పిలుస్తారు?

**జవాబులు :** 1. ఇంఫాల్; 2. నాగపూర్ (సోనేగావ్); 3. వైట్‌హౌస్.

## మంచిమాట

**నిన్ను నువ్వు పొగుడుకోవలసిన అవసరం లేదు. తిట్టుకోవలసిన అవసరం లేదు.. నువ్వేంటో నీ పనులే చెబుతాయి!**



# వారఫలాలు

14-20 ఆగస్టు 2023




సింహంభట్ల సుబ్బారావు

6300674054




**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కష్టానికి తగిన ఫలితం కనిపిస్తుంది. సోదరులు, స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. భూములు, భవనాలు కొంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. వ్యాపారులు లాభాల బాటలో పయనిస్తారు. రాజకీయవేత్తలు, రచయితలు, కళాకారులకు మరింత అనుకూల సమయం. 15,16 తేదీలలో దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆదిత్యహృదయం పఠించండి.



**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ముఖ్య కార్యక్రమాలు నెమ్మదిగా సాగుతాయి. కష్టపడ్డా ఫలితం దక్కనిస్థితి. విద్యార్థుల యత్నాలు నిరుత్సాహ పరుస్తాయి. అవసరాలు పెరిగి కొత్తగా రుణాలు చేయాల్సివస్తుంది. శారీరక రుగ్మతలు కొంత బాధిస్తాయి. ఉద్యోగులు మరింత శ్రమపడాల్సిన సమయం. పారిశ్రామికవేత్తలకు అనుకోని విదేశీయానం. కళాకారులు, రచయితలకు కొంత నిరాశాజనకమే. 16,17 తేదీలలో శుభకార్యాలకు హాజరు. ఆస్తి లాభం. నృసింహస్తోత్రాలు పఠించండి.



**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. విద్యార్థులు మరిన్ని అవకాశాలు సాధిస్తారు. సన్నిహితుల నుంచి శుభవార్తలు అందుతాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు దక్కి కొత్త ఆశలు చిగురిస్తాయి. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు. రచయితలు, కళాకారులు విశేష పేరు ప్రతిష్ఠలు పొందుతారు. 19,20 తేదీల్లో అనుకోని ఖర్చులు, శివపంచాక్షరి పఠించండి.



**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఇంతకాలం పడిన కష్టం ఫలించే సమయం. ఆస్తి వివాదాలు నుంచి కొంత గట్టెక్కుతారు. దేవాలయ దర్శనాలు. ఖర్చులు పెరిగినా తట్టుకుని ముందుకు సాగుతారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు అందుతాయి. ఉద్యోగులకు కొత్త విధులు సంతృప్తికరంగా ఉంటాయి. రచయితలు, క్రీడాకారులు సత్తా చాటుకుని పేరుప్రతిష్ఠలు పొందుతారు. 14,15 తేదీల్లో దూరప్రయాణాలు. మానసిక అశాంతి. శ్రీరామస్తోత్రాలు పఠించండి.



**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కాగలవు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. మీ సత్తా గ్రహించి ప్రత్యర్థులు సైతం స్నేహహస్తం అందిస్తారు. నిరుద్యోగుల యత్నాలు సఫలం. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు పురస్కారాలు అందుతాయి. రచయితలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 18,19 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. శారీరక రుగ్మతలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.



**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఊహించని వ్యక్తులతో పరిచయాలు. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు సఫలం. వ్యాపారులకు అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి. పరిశోధకులు, క్రీడాకారులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 17,18 తేదీల్లో మానసిక ఆందోళన. కుటుంబసభ్యులతో తగాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.



**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కార్యక్రమాలు సాఫీగా పూర్తి కాగలవు. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. రావలసిన సొమ్ము అందుతుంది. వ్యాపారుల విస్తరణ యత్నాలు కలిసివస్తాయి. రాజకీయ, పారిశ్రామిక వేత్తలు సన్మానాలు, సత్కారా లతో బిజీగా గడుపుతారు. రచయితలు, పరిశోధకులకు మరింత అనుకూల సమయం. 14,15 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువిరోధాలు. గణేశాష్టకం పఠించండి.



**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కార్యక్రమాలలో అవరోధాలు తొలగుతాయి. సన్నిహితులు, స్నేహితులతో వివాదాల పరిష్కారమవుతాయి. శుభకార్యాలలో చురుగ్గా పాల్గొంటారు. విద్యార్థులు సత్తా చాటుకుని ముందుకు సాగుతారు. రాజకీయ, పారిశ్రామిక వేత్తలకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. 15,16 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. అనారోగ్యం. శివాష్టకం పఠించండి.



**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

విద్యార్థులు, నిరుద్యోగులు మరిన్ని అవకాశాలు సాధిస్తారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. వ్యాపారులకు పెట్టుబడులు అందడమే కాకుండా తగినంత లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి. పరిశోధకులు, వైద్యులకు పట్టింది బంగారమే. 17,18 తేదీల్లో దూర ప్రయాణాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.



**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. వాహనాలు, భూములు కొంటారు. ఆకస్మిక ధనలాభాలు కలిగే సూచనలు. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయవర్గాలకు కొత్త పదవులు రావచ్చు. రచయితలు, పరిశోధకులకు అవకాశాలు దగ్గరకు వస్తాయి. 19,20 తేదీల్లో వృథా ఖర్చులు. లక్ష్మీగణపతి స్తోత్రాలు పఠించండి.



**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

యత్నకార్యసిద్ధి. బంధువుల నుంచి శుభవార్తలు అందుతాయి. విద్యార్థులకు విజయాలు వరిస్తాయి. రావలసిన సొమ్ము అంది అవసరాలు తీరతాయి. వ్యాపారాల విస్తరణలో ముందుకు సాగుతారు. రాజకీయవేత్తలు, కళాకారులకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. రచయితలు, పరిశోధకులకు మరింత గుర్తింపు లభిస్తుంది. 15,16 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు.



**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ముఖ్య కార్యక్రమాలలో విజయం. సన్నిహితులతో ఆనందంగా గడుపుతారు. శ్రేయోభిలాషులు సలహాలను స్వీకరిస్తారు. సమాజంలో గౌరవమర్యాలు పెరుగుతాయి. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. వ్యాపారాలలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన సమయం. ఉద్యోగులకు ఊహించని రీతిలో పదోన్నతులు లభిస్తాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 14,15 తేదీల్లో అనారోగ్యం. శ్రీకృష్ణస్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-428



పదరసం – 428

పేరు : ..........................................................................................

చిరునామా:......................................................................................

.........................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ......................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 ఆగష్టు 28 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## ఆధారాలు

**అడ్డం**

1. ముల్లు (3)
3. ఒక కొలమానం..రెండు తప్పులు ('3)
5. ఎలుక శత్రువు (2)
6. స్వర్గం (2)
8. నాణ్యత లేని (2)
10.అయిదు నిలువులో స్త్రీ (2)
11.రంగులు మార్చే జీవి... మొదటి సగం (3)
15.మొండితనం, మూర్ఖత్వం (2)
18.సామగ్రి, సంభారాలు (4)
21.నావను నడిపేవాడు (4)
23. ఈ పాలెం కోనసీమకు ముఖద్వారం (3)
26. పురాతనం... (2)
27. ఇది సముద్రంలో కలవాల్సిందే (2)
30. చెరసాల (2)
31. అంతం లేనిది (3)
32. గాంధారి సోదరుడు (3)

**నిలువు**

1.నాటి సువాసన..నేటి దుర్వాసన (2)
2. ఒక తృణ ధాన్యం (2)
4. ఇది ప్రధానమట (3)
5. లోభి....(4)
7. విరివిలో పువ్వు (2)
9. విడిది చేయడం (2)
11. లక్ష్మణ సతి (3)
12. గొడవ, అల్లరి (3)
13. చందమామే...కింది నుంచి (3)
14. బంగారమే (2)
16. సుకవి కాదు... (3)
17.పెండ్లి కుమారుడు (3)
19. ఎద్దు చేసే ధ్వని (2)
20. గో క్షీరమే (4)
21, తండ్రిని ఇలానూ పిలుస్తారు (3)
22. దక్షిణ భాగం (2)
24. తీగ, అలనాటి రచయిత్రి (2)
25. కాటుక (3)
28. దిక్కు (2)
29. ముప్పయ్ రెండు అడ్డంలో ఓ గ్రహం (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

## పదరసం - 424 సమాధానాలు



**విజేతలు:** మంజుల, కౌముగి, శంకరరావు, సత్య నారాయణ, అల్లీరాణి, మహేశ్వరశర్మ, గండ్లూరి ప్రసన్న, పద్మారంగనాథ్, సుజనకుమారి,లావణ్య, ప్రభాకరరావు, శాంతిప్రభాకర్, అప్పారావు, కె.సత్యనారాయణ, విజయలక్ష్మి, రాజారాం, రామచంద్రమూర్తి, శార్వాణి, ఇందిర, సూర్యప్రభ, రఘురామ్, రామలింగయ్య, వెంకాయమ్మ, వెంకటేశ్‌బాబు, శేషశాస్త్రి, రాములు, రాధాకిషన్, శేష, అంజనీదేవి, మంజుల, శాంత కుమారి, ప్రదీపుకుమార్, ధన్వంతరి, కృష్ణప్రసాద్, రసప్రియ,వనమాల, రామలింగాచారి, షబ్బీర్, హనుమంత రావు, మమత, భాస్కరయ్య, సీతా, శంకరయ్య, కులకర్ణి

**ఈ వారం విజేత : తల్లావజ్జల గిరీశ్, నిజామాబాద్**


సుసంపన్నమైన బహువిధమైన నా దేశ వారసత్వ సంపదను
కాపాడడానికి నా చివరి క్షణం వరకు పోరాడతాను.
తెలుగు రాష్ట్ర ప్రజలకు
77వ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు...
ఎ.పి.జితేందర్‌రెడ్డి
పార్లమెంట్ మాజీ సభ్యులు,
జాతీయ కార్యవర్గ సభ్యులు, భాజపా, తెలంగాణ.



77వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు...
VISHRA
JEE NEET ACADEMY
N. JYOSTNA
H.T.No. 230410348223
401
NEET (T.S)
STATE RANK
NEET-2023
CONGRATULATIONS TO
ALL OUR TOPPERS
N. VASAVI
H.T.No. 230410201523
1198
NEET (T.S)
STATE RANK
మీ కలల సాకారానికి
వెన్నుతట్టే ధైర్యం
"విశ్ర"
(8/32)×100=25%Would be Doctors from Single Branch.
Professional Coaching for JEE & NEET
Long Term Classes Just Started. HURRY UP TO ENROLL
Plot No.9, Above SBI, Balapur Cross, MEERPET.
: 9032388881, 7799492249, 9440616667, 9154280170

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 43

